


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 8 మే 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 193

పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





## మన కలల రాజధాని అమరావతిని కాపాడుకోవడానికి



భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు పాల్గొంటున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు లక్షలాదిగా తరలిరండి!

ఎన్డీఏతోనే ఆంధ్రప్రదేశ్ అని మోదీకి చెప్పండి!!



**భారీ బహిరంగ సభ**

తేదీ: మే 8, 2024 (బుధవారం)

మధ్యాహ్నం 2:00 గంటలకు

స్థలం: కలికిరి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం

భారత ప్రధాని

**శ్రీ నరేంద్ర మోదీ గారు**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి

**శ్రీ నారా లోకేష్ గారు**

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి

**శ్రీ నాగేంద్రబాబు గారు**

**రోడ్ షో**

తేదీ: మే 8, 2024 (బుధవారం)

సాయంత్రం 5:00 గంటల నుండి

విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు

భారత ప్రధాని

**శ్రీ నరేంద్ర మోదీ గారు**

తెలుగుదేశం అధినేత

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**

జనసేన అధినేత

**శ్రీ పవన్ కళ్యాణ్ గారు**

**ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం**

# వైసీపీ అసమర్ధ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు



రేపల్లె నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి: వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాల నాశనమైందని సినీ నటుడు నారా రోహిత్ అన్నారు. మంగళవారం నాడు బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం బలుసుల పాలెం, మెట్ట గౌడ పాలెం, నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం జలదం కిలో ఎన్డీయే కూటమికి మద్దతుగా నారా రోహిత్ ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ.... జగన్ అసమర్ధ పాలనతో ఈ రాష్ట్రం చీకట్లోకి వెళ్లిపోయింది. 2019లో మనం తప్పు చేసి ఒక రాక్షసుడిని సీఎంగా ఎన్నుకున్నాం. ఆ రాక్షసుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు తెలుగుదేశం-జనసేన-బీజేపీ మూడు పార్టీలు ముందుకొచ్చాయి. నాడు రావణాసురుడిని చంపడానికి లక్ష్మణుడు, హనుమంతుడు, వానర సైన్యం కలిసినట్లు నేడు వైసీపీ రాక్షస పాలనను అంతం చేయడానికి మూడు పార్టీలు కలిశాయి. మే 13వ తేదిన ఓటు ద్వారా ఆ రాక్షసుడిని అంతమొందిద్దాం. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పోలింగ్ రోజు ప్రతి ఒక్కరూ మీ ఓటు హక్కుని వినియోగించుకోవాలి. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. రేపల్లె ప్రజల కష్ట, నష్టాల్లో తోడు ఒడే నాయకుడు అనగాని సత్యప్రసాద్ ని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించండి. వైసీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు, అన్ని రంగాలు నాశనమయ్యాయి. అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టగల ఏకైనా నాయకుడు చంద్రబాబు నాయుడు. నాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సైబరాబాద్ నిర్మించి లక్షలాదిమందికి ఉపాధి, ఉద్యోగా వకాశాలు కల్పించారు. విభజనతో నష్టపోయిన నవ్యాం ధ్రప్రదేశ్ ను సైతం తన అనుభవం, సమర్ధతో పరిశ్రమలు పెట్టుబడులు తెచ్చి 5.13 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించారు.

# విజయవాడలో ప్రధాని మోడీ రోడ్ షో

- నేడు మరోమారు ప్రధాని ఏపీకి రాక
- లోక్ సభ సీట్లు ఎక్కువ గెలవాలని టార్గెట్
- అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి అధికారం వైపు అడుగులేయాలని నిర్ణయం
- ఎన్డీఏ కూటమి విజయవాడలో బుధవారం రోడ్ షో



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి అధికారం చేపట్టాలని కూటమి భావిస్తోంది. లోక్ సభ సీట్లు కూడా ఎక్కువ గెలవాలని టార్గెట్ విధించుకుంది. ఇప్పటికే ప్రధాని మోదీ ఏపీలో పర్యటించారు. రేపు మరోసారి ఆంధ్రప్రదేశ్ రానున్నారు. ఎన్డీఏ కూటమి విజయవాడలో బుధవారం రోడ్ షో నిర్వహించనుంది. రోడ్ షోకు ప్రధాని మోదీ, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ హాజరవుతారు.

సాయంత్రం 6 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు రోడ్డు షో జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో స్పెషల్ ప్రొటెక్షన్ గార్డ్స్ రంగంలోకి దిగారు. 5 వేల మంది పోలీసులతో భారీ బందోబస్త్ నిర్వహిస్తున్నారు. స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ప్రధాని మోదీ వెళ్లే మార్గం ఇరువైపుల బ్యారికేడ్స్ ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ రోడ్ షో నేపథ్యంలో భారీ వాహనాలను ఇప్పటికే పోలీసులు దారి మళ్లించారు.

## 3.03 లక్షల మంది

# పోస్టల్ బ్యాలెట్ వినియోగం

- మొత్తం 4.30 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు
- పోస్టల్ బ్యాలెట్ విషయంలో ప్రలోభాలకు గురయ్యే ఉద్యోగులపై కఠిన చర్యలు
- వివిఐపిల బందోబస్తుకు హాజరయ్యే పోలీసులకు 9న పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 4.30 లక్షల మందిలో ఇప్పటి వరకూ 3.03 లక్షల (70%) మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. మంగవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో తమను కలిసి ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కు సంబందించిన పలు విషయాలను వివరించారు. కొన్ని జిల్లాల్లో 3 వ తేదీన మరికొన్ని జిల్లాల్లో 4 వ తేదీన హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం అయిందన్నారు. కొన్ని చోట్ల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాట్లకు సంబందించి కొన్ని సమస్యలు తతెత్తిన వెంటనే వాటిని పరిష్కరించడ జరిగిందన్నారు. తాను స్వయంలో ఈ నెల 5 వ తేదీన విజయనగరం జిల్లాల్లో పర్యటించి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ను పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ పోస్టల్ బ్యాలెట్కు ధరఖాస్తు చేసుకున్న4.30 లక్షల మందిలో 3.20 లక్షల మంది ఉద్యోగులు, 40 వేల మంది పోలీసులు, హోమ్ ఓటింగ్ కేటగిరీ క్రింద 28 వేల మంది, ఎసెన్షియల్ సర్వీసెస్ కేటగిరీ క్రింద 31 వేల మంది మరియు మిగిలిన వారిలో సెక్టార్ ఆఫీసర్లు, ఇతరులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిలో ఇప్పటి వరకూ 2.76 లక్షల మంది ఉద్యోగులు ఫెసిలిటేషన్ సెంటర్లలోను మరియు హోమ్ ఓటింగ్, ఎసన్షియల్ సర్వీసెస్ కేటగిరీ క్రింద 28 వేల మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. అయితే కొంత మంది ఉద్యోగులు పలు రకాల కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకోనందున సంబందిత ఉద్యోగి ఏ ఆర్వో పరిధిలోనైతే ఓటు కలిగిఉన్నాడో ఆ ఫెసిలిటేషన్ కేంద్రంలో స్పాట్ లోనే ఈ సౌకర్యాన్ని వినియోగించుకునేలా నేడు, రేపు కూడా అవకాశాన్ని కల్పించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు రెండు రోజుల క్రితమే ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. అయితే ఈ విషయంలో నేడు కూడా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి అని తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోని ఉద్యోగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఉద్యోగి ఏ ఆర్వో పరిధిలో ఓటు హక్కును కలిగి ఉన్నాడో ఆ ఆర్వోను నేనుగా కలసి సంబందిత ఫెసిలిటేషన్ సెంటర్లో స్పాట్ లోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును నేడు గాని, రేపు గాని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ప్రలోభాలకు గురయ్యే ఉద్యోగులపై కఠిన చర్యలు**

పోస్టల్ బ్యాలెట్ వినియోగం విషయంలో ప్రలోభాలకు గురయ్యే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారిని సస్పెండ్ చేయడం కూడా జరుగుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా హెచ్చరించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో లంచాలు ఇచ్చేవారిపైనే కాకుండా లంచాలు పుచ్చుకునే వారిపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఉద్యోగులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునే ఉద్యోగుల విషయంలో గత రెండు రోజుల నుండి పలు విమర్శలు వస్తున్నాయన్నారు. కొంత మంది ఉద్యోగులు పలు ప్రలోభాలకు లోబడుతూ నగదు కూడా తీసుకుంటూ ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుందనే విషయం ప్రచారంలో ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇటు వంటి ప్రలోభాలకు లోబడటం అనేది చెడు సంకేతం అన్నారు. ఈ విషయంలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో డబ్బులు పంచుతున్న నలుగురిని అరెస్టు చేసి ఎఫ్.ఐ.ఆర్. ను ఫైల్ చేయడం జరిగిందన్నారు. అనంతవురంలో ఒక కానిస్టేబుల్ ఉద్యోగుల జాబితాను పట్టుకుని నగదు పంపిణీ చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని, అతనిని వెంటనే సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం పరిధిలోని ఫెసిలిటేషన్ సెంటర్ దగ్గర ఇద్దరు నగదుతో తిరగడాన్ని గుర్తించి నగదను సీజ్ చేసి వారిని అరెస్టు చేసి, ఎఫ్.ఐ.ఆర్. ను ఫైల్ చేయడం జరిగిందన్నారు. ఒంగోలులో కొంత మంది యుపిఐ విదానం ద్వారా కొంత మంది ఉద్యోగులకు నగదు పంపించడం గుర్తించడమైందన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించి, సంబందిత జిల్లా ఎస్పీని సమగ్ర విచారణ చేయాలన ఆదేశించడం జరిగిందన్నారు. ప్రాథమిక విచారణ పూర్తయిందని, కొంత మంది వ్యక్తులను కూడా గుర్తించడం జరిగిందని, కాల్ డేటా, బ్యాంక్ ట్రాంగ్జాషన్ ద్వారా దాదావు ఎనిమిది నుండి పది మంది ఉద్యోగులను కూడా గుర్తించండ జరిగిందన్నారు. అదే విధంగా నేడు, రేపు రాష్ట్రంలో పలువురు వి.వి.ఐ.పి.లు పర్యటిస్తున్న నేపథ్యంలో పోలీస్ శాఖ ఉద్యోగులు వి.వి.ఐ.పి.ల బందోబస్తు కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో నేడు, రేపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవడంలో సమస్యలు తతెత్తుతున్నాయని పోలీస్ శాఖతో పాటు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. వి.వి.ఐ.పి.ల బందోబస్తు కార్యక్రమంలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది నేడు, రేపు వారి ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలని సంబందిత జిల్లా ఎన్నికల అధికారులకు, ఎస్పీలకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. అయితే ఎవరన్నా తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోతే, ఈ నెల 9 వ తారీఖున వారు ఓటు హక్కును వినియోగించుకునేలా అవకాశాన్ని కల్పించాలని ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు.

# ఫెసిలిటేషన్ కేంద్రాల్లో గందరగోళాన్ని నివారించాలి

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో 2024 సంవత్సరం లోక్ సభ, శాసనసభలకు జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చూస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటనలు చేస్తున్నప్పటికీ రోజురోజుకు పోస్టల్ బ్యాలెట్ సెంటర్లలో జరుగుతున్న గందరగోళాలు మాత్రం తగ్గలేదని, గందరగోళాన్ని నివారించాలని ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ రావు , రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె రమేష్ కుమార్ ఎన్నికల సంఘాన్ని కోరింది. ఫెసిలిటిషన్ సెంటర్లలో గందరగోళాలను నివారించాలని ఎన్నికల సంఘానికి మంగళవారం ఏపీజేఏసీ అమరావతి లేఖ అందజేసింది. అనంతరం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సాదరణంగా జరిగే ఎన్నికలలో ఇవియంలు ఉపయోగిస్తున్న పోలింగు సెంటర్లో 1000 నుండి 1500 మంది ఉంటేనే ఒక సెంటర్ పెడుతున్నప్పుడు, పోస్టల్ బ్యాలెట్స్ వేసేందుకు మాత్రం కనీసం పదివేలమంది ఉద్యోగులు ఒకే సెంటర్ కు వెళ్లి మండుటెండల్లో పలు ఇబ్బందులు పడుతూ ఓట్లు వేయాల్సి పరిస్దితి ఏర్పడిందని పేర్కొన్నారు. మొట్టమొదట ఎన్నికల విధులకు కేటాయించిన దాదావు మూడు లక్షల పై సిబ్బందితో పాటు, ఇటీవల అనగా తేదీ 29, 30 ఏప్రిల్-2024, 1.5.2024 తేదీల్లో ప్రధానంగా అంగన్వాడీ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కూడా ఎన్నికల విధులకు డ్రాఫ్ట్ చేసిన ఉద్యోగులు ఎన్నికల కమిషన్ ఇచ్చిన గడువు లోగా అనగా తేది:08.05.2024న లేదా అంతకు ముందు ఓటు వేయలేకపోతున్నారని తెలియజేశారు. ఈ ఇబ్బంది తొలగి పోవాలంటే పోస్టల్ బ్యాలెట్సు వేసుకొనేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లలో కౌంటర్లు పెంచి అందరు ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించు కొనేలా చూడాలి, అందు కోసం అవసరమైతే పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు గడువును 8.5.24 తర్వాత కూడా పొడిగించాలని మంగళవారం ఏపిజేఏసి అమరావతి రాష్ట్రనాయకత్వం అడిషనల్ సీఈఓ గారికి లేఖ ఇచ్చి విజ్ఞప్తి చేసారు. గత సాధారణ ఎన్నికలతో పోలిస్తే, ఈసారి అధిక సంఖ్యలో ఓటుహక్కు వృధా కాకుండా ఎన్నికలరోజు విధులు ఉన్న ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కోవాలన్న ఉద్దేశంతో ఉద్యోగులు ఉన్నందున, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకొనేందుకు వస్తున్న ఉద్యోగులకు ఎదురౌతున్న ఇబ్బందులపై ప్రధాన ఎన్నికల కమీషనర్ గారు ప్రత్యేకదృష్టి పెట్టి, పోస్టల్ బ్యాలెట్ వేసుకేనేందుకు వచ్చే ఉద్యోగులకు ఎటువంటీ ఇబ్బందులు కలకగకుండా, ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఒక్క ఉద్యోగి పి.ఓ/ఏ.పి.ఓ/ఓ.పి.ఓ/బి.యెల్.ఓ/ఆర్టీసి సిబ్బంది తదితరులతో పాటు అంగన్వాడీ, కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా ఆర్.ఓ లు చర్యలు తీసుకొనేలా ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారిచేయాలని కోరారు. అలాగే నిన్నటివరకు పోస్టల్ బ్యాలెట్ తక్కువ నమోదు అవుతున్న జిల్లాలలో ఓటింగు శాతం పెంచేబాద్యతలకూడా ఆర్.ఓ లు తీసుకొనేలా చూడాలని ఏపిజేఏసి అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, స్టేట్ అసోషియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, స్టేట్ కోశాధాకారి వి.వి.మురళి కృష్ణనాయుడు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రమేష్ కుమార్ లు మంగళవారం స్టేట్ అడిషనల్ సిఇఓ .యం.యన్. హరేంద్ర ప్రసాధ్కి పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు వెళ్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు ఇబ్బందులను తెలియజేస్తూ లేఖ ఇచ్చారు. అలాగే నిన్నటివరకు ఫెసిలిటేషన్ సెంటర్ పార్లమెంటరీ నియోజకవర్గం వారీగా పోల్ అయిన పోస్టల్ బ్యాలెట్‌ల డేటా ప్రకారం చూస్తే.... అనకాపల్లి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, నంద్యాల, కర్నూలు మరియు సత్యసాయి పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శాతం చాలా తక్కువ సంఖ్యలో నమోదు అయ్యింది. ఈ జిల్లాలలోని ఫెసిలిటేషన్ సెంటర్లోలో తేది: 06.5.2024 వరకు దాదావు 5000 - 6000 మంది ఓటర్లు మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కానీ మిగిలిన అన్ని జిల్లాల్లో పరిశీలిస్తే అక్కడ 10,000 నుండి 15000 కంటే ఎక్కువ ఓట్లను వేసారు. అందువల్ల సంబంధిత ఆరు జిల్లాల ఆర్ ఓ లు/ జిల్లా ఎన్నికల అధికారు లు ఓటింగు శాతం తక్కువ ఉన్న జిల్లాలలో ప్రత్యేక దృష్టిని పెట్టి డ్యూటీ వేసిన అందరూ ఉద్యోగులు వారి వారి పోస్టల్ బ్యాలెట్ లు ఎన్నికల కమిషన్ అనుమతించిన సమయం లోపు పోస్టల్ బ్యాలెట్ అందరు వేయించేలా చూడాలనిమ విజ్ఞప్తి చేసారు. అలాగే ఆయా జిల్లా ఎన్నికల అధికారులచే నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు తో ప్రతి రోజూ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పై రివ్యూ చేయించి, పోలింగ్ కు రాని వారి గురించి కారణాలతో సహా తెలియజేసే విధానం ఉండాలని కోరారు. సోమవారం అనకాపల్లి నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై జిల్లా ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల కోసం కేటాయించిన ఉద్యోగులు స్వస్తిక్ గుర్తుతో ఓటు వేసినట్లు మా దృష్టికి వచ్చింది. అలాగే చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎన్నికల విధుల కోసం కేటాయించిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయడానికి ఈవీఎం మోడల్ బ్యాలెట్ పత్రాలను ఉపయోగించారు.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ని రద్దు చేయించగలరా?

## మోడీకి, బాబుకి మాజీ మంత్రి వడ్డే సవాల్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని ప్రధానమంత్రి మోడీకి చెప్పి రద్దు చేయించగలరా? అని మాజీ మంత్రి, ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వర రావు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకి సవాల్ విసిరారు. బుధవారం ప్రధానమంత్రి మోడీ విజయవాడ రానున్న సందర్భంగా జరిగే బహిరంగ సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేయించే హామీ ఇవ్వగలరా? అని వడ్డే శోభనాద్రీశ్వరరావు ప్రశ్నించారు. ఈ యాక్ట్ ను అమలు చేయమని సిఫార్సేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలోని నీతి ఆయోగ్ రూపకల్పన కాదా అని విమర్శించారు. నేడు విమర్శిస్తున్న టిడిపి అసెంబ్లీలో వారి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఈ యాక్ట్ సరైనదని మద్దతు పలకలేదా అని గుర్తు చేశారు. లోపల మద్దతు పలుకుతూ, పైకి మాటల గాంభీర్యం ప్రకటిస్తున్నారని టిడిపిని విమర్శించారు. ఈటీవీ, అన్నదాతల్లో యాక్ట్ అనుకూల కథనాలు కూడా ప్రచారం అయ్యాయని గుర్తు చేశారు. ఎప్పటికైనా ఈ యాక్ట్ ను ప్రశ్నించాలని, నిలదీయాలని, రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని బాబు ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి టిడిపి పొత్తుగా మారిందని ఎద్దేవా చేశారు. టిడిపి హయాంలో వచ్చిన భూసేకరణ సవరణ చట్టం ప్రకారం వైసీపీ ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల పేరుతో అక్రమాలకు పాల్పడిందని, ఈ అవకాశం టిడిపి ఇచ్చిందని గుర్తించుకోవాలన్నారు. బుధవారం విజయవాడలో జరిగే ప్రధానమంత్రి రోడ్డు షో లో ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేయిస్తామని ప్రకటించగలరా అని టిడిపిని మరోసారి సవాల్ చేశారు. ప్రత్యేక హోదా కోసం హామీని, విభజన చట్టాల హామీలు నిలబెట్టగలుగుతారా అని ప్రశ్నించారు. 14వ కమిషన్ ఇవ్వద్దని చెప్పిందని ప్రధానమంత్రి అంటున్నారని వాస్తవానికి ఏపీకి బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వటానికి వ్యతిరేకమని నిలదీశారు. బిజెపి ఆంధ్ర రాష్ట్ర హామీలన్నిటికీ తిలోదకాలు ఇచ్చిందని, బిజెపి ప్రభుత్వం ఆంధ్రులకు చెవుల్లో తామర పువ్వులు పెట్టొద్దని ఏద్దేవా చేశారు. గత ఎన్నికల్లో సంవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందన్నారు. కొత్త ఉద్యోగాలు ఒక్కటి ఇవ్వలేదన్నారు. ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టారన్నారు. అయినా 30 లక్షల కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయగలరా అని నిలదీశారు. విదేశీనల్లధనం ఏమైందన్నారు. ఏడాది పాటు రైతు ఉద్యమం సాగితే రైతు సమస్యలపై సంఘీభావం ప్రకటించిన టిడిపి బిజెపీకి మద్దతు ప్రకటించడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. టిడిపి పార్టీ ఈ ఎన్నికల్లో పార్టీ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు నందమూరి తారకరామారావు ఆలోచనలకు భిన్నంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ వాగ్దానాలన్నీ అసత్యాలని మండిపడ్డారు. బిజెపి మేనిఫెస్టోలో ఒక్క అంశం కూడా రైతుల డిమాండ్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, విద్యుత్తు సవర్ణ చట్టాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజెపికి మద్దతు ఇచ్చే పార్టీలను ఓడించాలన్నారు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలువునిచ్చారు. ఈ విలేకరుల




సమావేశంలో ప్రముఖ ఇంజనీరు కె.విజయ రావు, రిటైర్డ్ ఐఏఎస్ బి. శ్రీనివాస్ రావు, ఏపి రైతు సంఘాల రాష్ట్ర నాయకులు వై. కేశవరావు, చుండూరు రంగారావు, ఎలమందరావు, తోట ఆంజనేయులు, వీరబాబు, మరీదు ప్రసాద్ బాబు పాల్గొన్నారు. తొలుత ఏపి రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం జరిగింది. ఇండియా కూటమి అభ్యర్థులను గెలపించాలని సమావేశం తీర్మానించింది.

## షర్మిలపై కేసు నమోదు



బద్వేలు.. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై బద్వేల్‌లో కేసు నమోదు అయింది. ఎన్నికల రూల్స్ అతిక్రమించారని ఆమెపై వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కడప జిల్లా ఎన్నికల ప్రచారంలో ఉన్న షర్మిల పలు అంశాలు ప్రస్తావించారు. అందులో భాగంగా వైఎస్ వివేక మర్డర్ కేసు అంశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదే కేసు నమోదుకు కారణమైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ వివేక హత్య కేసు అంశాన్ని ప్రస్తావించొద్దని ఈ మధ్య కాలంలోనే కడప కోర్టు తీర్పు వెల్లడించింది. వైఎస్ వివేక హత్య కేసును ముఖ్యాంశంగా చేసుకొని పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని వైసీపీ లీడర్ ఒకరు కోర్టును ఆశ్రయించింది. దీని వల్ల ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అందులో తెలిపారు. వాదనలు విన్న కడప కోర్టు ఎన్నికల ప్రచారంలో వైఎస్ వివేక హత్యకేసు అంశాన్ని ప్రస్తావించొద్దని తీర్పు వెల్లడించింది. ఈ కోర్టు కేసును ఉల్లంఘించి పదే పదే వైఎస్ వివేక హత్య కేసు అంశాన్ని ప్రస్తావించారని షర్మిలపై కేసు నమోదు అయింది. రూల్స్‌కు వ్యతిరేకంగా కేసు అంశాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రత్యర్థులను టార్గెట్ చేశారని ఫిర్యాదులో వైసీపీ లీడర్లు పేర్కొన్నారు. దీన్ని పరిగణలోకి తీసుకొన్న పోలీసులు కేసు నమోదు చేశారు.

## భారతీయ జనతా పార్టీకి విశ్వ హిందూ పరిషత్ సంపూర్ణ సహకారం



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : హిందీ, భారతీయ భాషల అభివృద్ధికి అండగా నిలుస్తామన్న ప్రధాని నరేంద్ర మోడీ భరోసా నేపథ్యంలో భారతీయ జనతా పార్టీకి ప్రస్తుత ఎన్నికలలో విశ్వ హిందీ పరిషత్తు సంపూర్ణ సహకారం అందించనుందని సంస్థ జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ ప్రకటించారు. ఈ మేరకు విశ్వ హిందీ పరిషత్తు జాతీయ కార్యవర్గం తీర్మానించి అచార్య యార్లగడ్డను ఆంధ్రపద్రేశ్ లో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన కూటమికి తగిన ప్రచారం చేయాలని ఆదేశించింది. అచార్య యార్లగడ్డ ఐక్యరాజ్య సమితిలో హిందీకి స్థానం కల్పించే క్రమంలో ఎనిమిది యూరేషియా దేశాలలో పర్యటిస్తుండగా, బుధవారం ఇండియా చేరుకోనున్నారు. తొలిదశలో గురువారం విజయవాడ పశ్చిమ, కైకలూరు, ఉండి శాసనసభ నియోజకవర్గాలలో, రాజమండ్ర పార్లమెంటు నియోజకవర్గంలో అచార్య యార్లగడ్డ పర్యటించి తమ సంఘీభావం తెలపనున్నారు. శుక్రవారం అనకాపల్లిలో ప్రచార కార్యక్రమానకి హాజరుకానున్నారు. అనంతరం ధర్మవరం, రాజంపేటలలో పర్యటించి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారు. విశ్వహిందీ పరిషత్తు జాతీయ కార్యదర్శి బిపిన్ కుమార్ ఈ మేరకు నిర్ణయించారు.

## ఆక్వా రైతులకు అండగా కలవపూడి శివ



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి :ఆక్వా రైతులకు తాను అండగా ఉంటానని ఉండి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం ఉండి నియోజకవర్గం నడి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేటుకూరి శివరామరాజు కలవపూడి శివ అన్నారు. మంగళవారం ఆక్వా రైతుల సమస్యలపై రొయ్యల చెరువులో దిగి అక్వా రైతుల కష్టాలను ఉండి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ స్వయంగా చూసి చెల్లించిపోయారు. జోరు వర్షంలో సైతం తడుస్తూ రొయ్యల చెరువులో దిగి స్వయంగా ఆయనే మేత వేశారు. అనంతరం కలవపూడి శివ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గ గ్రామాల్లో అక్వా రంగం కష్టాల నష్టాల సుడిగుడంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎటువంటి సమస్యలు లేకుండా చేసా.. అభివృద్ధి చేసానని, అప్పట్లో ఉండిలో 24 గంటలు కరెంటు సరఫరాకు ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చామన్నారు. బాగా అభివృద్ధి చెందడంతో అక్వా పరిశ్రమను ప్రొత్సహించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని, కరెంట్ చార్జీలను రూ. 3 యూనిట్ నుంచి రూ. 2 తగ్గించడం, ట్రాన్స్ ఫార్మర్లను సబ్సిడీ మీద తీసుకువచ్చామన్నారు. సీడ్ క్వాలిటీ పెంచడం కోసం ల్యాబ్ ను కూడా ఏర్పాటు చేయించామని,అక్వాలో నియోజకవర్గ యువతకి కూడా షేర్స్ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఉండిలో ఆక్వా రంగాన్ని స్వర్ణ యుగంగా మార్చానని, ఇప్పుడు తీవ్ర కష్టాల్లో అక్వా పరిశ్రమ మునిగిపోయిందని అన్నారు. తద్వారా రైతుల నష్టపోతున్నారని, అక్వా రైతులను లాభాల్లోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. రైతుకు సీడ్ క్వాలిటీ బాగుండేలా చూడాలి.., సీడ్ రేట్ కూడా బాగా పెరిగిపోయిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు భారీ ఆదాయం వస్తున్న నేపథ్యంలో ఈ అంశాలపై దృష్టి సారించాలన్నారు.

## ఉత్తరాంధ్రను కాపాడుకుందాం



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీని ఓడించి ఏ2 చెర నుంచి ఉత్తరాంధ్రను కాపాడుకుందామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పిలువు ఇచ్చారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఏ2 విజయసాయి రెడ్డి ఉత్తరాంధ్రను సర్వం దోచేశాడన్నారు. వైసీపీని ఓడించకపోతే ఈసారి ఉత్తరాంధ్రను వైవీ సుబ్బారెడ్డికి కట్టబెట్టి ఊడ్చేస్తారని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విడగొట్టి ఉత్తరాంధ్రలో భూకబ్జాలకు, భూదందాలకు పాల్పడ్డారని విమర్శించారు. విజయ సాయి రెడ్డి తన వక్ర బుద్ధితో దోచుకు తినడమేకాకుండా, అమాయకులైన గిరిజనుల భూములను కబ్జాలు చేయించి వారి పంట భూములను గంజాయి వనాలుగా మార్చాడన్నారు. నాలుగు లక్షల ఎకరాల భూముల పట్టాలు గిరిజన రైతులకు ఇచ్చామని గొప్పలు చెబుతున్న జగన్ రెడ్డి, ఆ నాలుగు లక్షల ఎకరాలు ఎవరిచ్చారో చర్చకు సిద్ధమా అని వరప్రసాద్ సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు సంఘటితమై ఉత్తరాంధ్రను ఏ2 చెర నుంచి విముక్తి కలిగించాలని కొండారెడ్డి మంగళవారం బహిరంగ ప్రకటన విడుదల చేశారు. వైకాపా ను రాబోయే ఎన్నికల్లో ఓడించకపోతే ఈసారి ఉత్తరాంధ్రను జగన్ రెడ్డి తన చిన్నాన వై.వీ సుబ్బారెడ్డికి ధారదత్తం చేయాలని చూస్తున్నాడు. తిరుమల పవిత్రతను అప్రతిష్ట పాలు చేసిన వైవి సుబ్బారెడ్డిని ఉత్తరాంధ్రలో అడుగుపెట్టనివ్వరాదు. ఉత్తరాంధ్ర గిరిజనులను జాగృతం కావలసిన సమయం ఆసన్నమైంది. వైసీపీ ఉన్మాదుల మోసాలకు గురి కాకుండా రాబోయే ఎన్నికల్లో గిరిజనుల ఓట్లన్నీ గుంప గుత్తగా తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి వేసి ఉత్తరాంధ్రను అరాచక శక్తుల నుండి విడిపించాలి. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అరకు లోయలో కాఫీ తోటల పెంపకాన్ని ప్రోత్సహించి ప్రపంచంలో ఓ బ్రాండ్ వ్యాల్యూ సృష్టిస్తే జగన్ రెడ్డి పాలనలో గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా తయారు చేశారు. ఓట్లు అడిగేందుకు వైకాపా నాయకులు వస్తే.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అరకు కాఫీ తోటలు ఎక్కడంటూ నిలదీయాలన్నారు. గంజాయి సాగుకు పోగా మిగిలిన ఆ కొద్దిపాటి అరకు కాఫీ తోటలు కొద్దిమంది వైకాపా అరాచక శక్తుల చేతుల్లో ఉండిపోయాయన్నారు. నాలుగు లక్షల ఎకరాల భూముల పట్టాలు గిరిజన రైతులకు ఇచ్చామని గొప్పలు చెబుతున్న జగన్ రెడ్డి ఆ నాలుగు లక్షల ఎకరాలు ఎవరిచ్చారో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 1/70 అటవీ హక్కుల చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు భూహక్కులు కల్పించి గిరిజనులకు తీరని ద్రోహం చేశారు.




visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం | 8 మే 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 193

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ చతుర్దశి ఉ.11.00, అశ్వని మ.3.14, వర్జ్యం మ.11.28 నుంచి 12.58 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.06 నుంచి 8.57 వరకు






## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



- ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే నష్టాల్లోకి జారుకున్న మార్కెట్లు
- 383 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 140 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

వివరాలు-5లో

## విజయవాడలో ప్రధాని రోడ్ షో

- నేడు మరోమారు ప్రధాని ఏపీకి రాక
- లోక్ సభ సీట్లు ఎక్కువ గెలవాలని టార్గెట్
- అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి అధికారం వైపు అడుగులేయాలని నిర్ణయం
- ఎన్టీఏ కూటమి విజయవాడలో బుధవారం రోడ్ షో

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి అధికారం చేపట్టాలని కూటమి భావిస్తోంది. లోక్ సభ సీట్లు కూడా ఎక్కువ గెలవాలని టార్గెట్ విధించుకుంది. ఇప్పటికే ప్రధాని మోదీ ఏపీలో పర్యటించారు. రేపు మరోసారి ఆంధ్రప్రదేశ్ రానున్నారు. ఎన్టీఏ కూటమి విజయవాడలో బుధవారం రోడ్ షో నిర్వహించనుంది.



2లో

## తెలంగాణకు ఏం చేశారు

- ప్రియమైన ప్రధాని గారూ
- దయచేసి పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మకండి..!
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



7లో

## సబ్సిడీలు నిలిపేస్తారా?

- నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండా ఈసీ ఆదేశాలు
- రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, విద్యా దీవెన నిధుల విడుదలకు సిఎస్ వినతి
- తిరస్కరించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్
- హైకోర్టును ఆశ్రయించిన పలువురు లబ్ధిదారులు
- అత్యవసర పిటిషన్‌పై ధర్మాసనం విచారణ
- పోలింగ్ ముగిసిన తరువాత ఇవ్వాలని సీఈసీ ఆదేశించిందన్న ఎస్ఈసీ

పథకాల నగదును లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయకుండా ఈసీ ఆదేశాలివ్వడంపై కొంత మంది లబ్దిదారులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఇన్ పుట్ సబ్సిడీ నిధుల పంపిణీ నిలిపివేతపై ఏపీ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలైంది. దీనిపై నేడు హైకోర్టు విచారణ చేపట్టింది. నిధుల విడుదల నిలిపివేస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని సమీక్షించాలంటూ పిటిషనర్ కోరారు. ప్రభుత్వం వినతి ఇస్తే పునఃపరిశీలన చేస్తామని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.




3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఓటమి భయంతో జగన్‌లో తీవ్రమైన ఫ్రస్టేషన్

- అధికారం కోసం నాడు జగన్ ముద్దులు...నేడు గుద్దులు
- పెట్రోల్, డీజిల్, విద్యుల్ ఛార్జీలన్నీ బాదుడే బాదుడు
- సంపదంతా తన వద్దే ఉండాలనే భావనలో జగన్
- పెద్దిరెడ్డిని రాజకీయంగా భూ స్థాపితం చేసి కొవ్వు కరిగిస్తా
- పుంగనూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

అధికారం కోసం జగన్ నాడు ముద్దులు పెట్టి...ముఖ్యమంత్రి అయ్యాక జనాన్ని పిడిగుద్దులు గుద్దుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు అన్నీ బాదుడే బాదుడు అన్నారు. పుంగనూరు ప్రజాగళం మంగళవారం చంద్రబాబు ప్రసంగించారు.



3లో

## కసబ్‌ను ఉరితీసేందుకే సమయం పట్టింది



- కేసీఆర్‌కు వెసులుబాటు ఉండదా?
- అధికారం పోయిందని... కూతురు జైలుకెళ్లింది
- ఆయనను చూస్తే జాలేస్తోంది
- కూతురు బెయిల్ కోసం బీజేపీని 5 సీట్లలో గెలిపించే ప్రయత్నాలు చేస్తున్నారు
- ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ సాగుతోంది
- హరీశ్ రావు రాజీనామా పత్రాన్ని ఫార్మాట్లో తీసుకురాలేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మన రాజ్యాంగంలో కసబ్ లాంటి వాడికే ప్రొవిజన్ ఉందని... అలాంటిది కేసీఆర్‌కు వెసులుబాటు ఉండదా? అందుకే వివిధ కేసుల్లో విచార ణకు సమయం పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... మేడిగడ్డపై, విద్యుత్ కొనుగోళ్లపై జ్యుడీషియల్ విచారణ వేశామ న్నారు. ఈరోజు ఏ ప్రాసెస్ అయినా... రేపు భవిష్యత్తులో ఆ విచారణలో ఇబ్బందులు ఉండకుండా విచారణ జరుగుతుంది.


IL&FS

### Sale of Used/Scrap Assets Across Businesses

Proposals are invited for purchase of used Plant & Machinery Equipment, Shuttering and Scaffolding Material, Vehicles, Furniture & Fixture, Temporary Infrastructure, IT Assets, Inventory, Scrap and Miscellaneous Assets (**the Materials**) under lump sum sale on an **"AS-IS-WHERE-IS-BASIS"** and **"AS-IS-WHAT-IS-BASIS"** for **IL&FS Transportation Networks Limited (ITNL) & SPVs; Elsamex Maintenance Services Limited (EMSL) ; and IL&FS Engineering and Construction Company Limited (IECCL)**, lying at the project sites in the States given below :

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | Andhra Pradesh | 7 | Karnataka | 13 | Tamil Nadu |
| 2 | Bihar | 8 | Kerala | 14 | Telangana |
| 3 | Gujarat | 9 | Madhya Pradesh | 15 | Uttar Pradesh |
| 4 | Haryana | 10 | Maharashtra | 16 | West Bengal |
| 5 | Jammu & Kashmir | 11 | Meghalaya | | |
| 6 | Jharkhand | 12 | Rajasthan | | |

The details of the Materials to be sold, Time & Date of Inspection, Last date of submission of bids, Process for submission of bids, Terms and Conditions and other related information is provided in the Request for Proposal (RFP) uploaded on the website of the respective Companies and mentioned below.

Contact details of Officials for these companies are :

(1) **ITNL:** **Kiran More:** (M) 9820314649 / **Sachin Kadam:** (M) 9930127403, **Regd. Off:** The IL&FS Financial Centre, Plot No. C-22, G-Block, Bandra-Kurla Complex, Bandra (E), Mumbai 400 051. **CIN:** L45203MH2000PLC129790 **Website:** http://www.itnlindia.com/ad.aspx

(2) **EMSL:** **Dilip Garaniya:** (M) 9978965554 / **Tapan Parikh:** (M) 9909941752 / **Saaket Jain:** (M) 8758677889 **Off:** 1207-1210, Shapath V, Next to Hotel Crown, SG Highway, Ahmedabad 380015, Gujarat. **CIN:** U45201MH2013FLC285659 **Website:** http://www.itnlindia.com/ad.aspx

(3) **IECCL:** **Krishna Chandra:** (M) 9830610674 **Regd. Off:** Door No. 8-2-120/113, B-Block, First Floor, Sanali Info Park, Road No. 2, Banjara Hills, Hyderabad 500 033, Telangana **CIN:** L45201TG1988PLC008624 **Website:** http://ilfsengg.com/html/advertisements.php

**Date:** May 8, 2024


## అంతా ఇంతే!




మన నమ్మకం మోడినే...

## విశాఖను ఐటి రాజధానిగా అభివృద్ధి చేస్తా

- 5 కోట్ల మంది ఆంధ్రులు గర్వపడేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం!
- కుటుంబ సభ్యులే నమ్మని జగన్‌ను 5 కోట్ల మంది ప్రజలెలా నమ్మాలి?
- కూల్చడం మా బ్లడ్‌లో లేదు, రుషికొండను ప్రజావసరాలకే వినియోగిస్తాం
- విజయనగరం యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



3లో

## మేనిఫేస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చింది నేనే

- అబద్ధాలకు రెక్కలుకట్టిన మేనిఫేస్టోలు గతంలో
- గతంలో ఎప్పుడూ నాలా ఎవరూ బటన్ నొక్కలేదు
- సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయం
- లక్ష కోట్లపైబడి పెట్టుబడులు వచ్చింది నావల్లే
- పాత గాజువాక భారీ బహిరంగ సభలో సీఎం జగన్

అబద్ధాలకు రెక్కలుకట్టి గతంలో మేనిఫెస్టోలు ఇచ్చేవారని, తాము మాత్రం మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకువచ్చామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాత గాజువాకలో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు.



3లో

సూర్య
విజయవాడ
బుధవారం
8 మే 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

## అవినీతికి, లంచాలకు కేర్ ఆఫ్ అడ్రస్

ప్రభుత్వం నెల నెల టంచన్ గా అందించే వేలాది రూపాయల జీతాలతో ఎంతో హుందాగా ఉండాల్సిన,బాధ్యతగా మెలగాల్సిన కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు నెల విడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి,చిన్న,సన్న కారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తూ తమ వికృత, నికృష్ఠ నైజాన్ని చాటుకుంటుండటం తీవ్ర హేయమైన, ఆక్షేపణీయమైన విషయం. ఆ విధంగా కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల డబ్బు పిచ్చి ఏ విధంగా తయారు అయ్యింది అంటే ‘ అయ్యా గారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది ‘ లాగా, కాస్తో, కూస్తో ‘ సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే ‘ వారికి ఆ రోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. ఒక విధంగా చెప్పాలంటే ఒక వేటగాడు తన కడుపు నింపుకోవడానికి ఏదేని జంతువును ఎలా వెంటాడి వెంటాడి వేటాడతాడో ఆ తరహా లో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు సామాన్య ప్రజలను ఒక జలగల లాగా పీక్కుతుంటూ వారి నుంచి బలవంతంగా అయిన దానికి కాని దానికి కాసులు దండుకుంటుండటం అత్యంత జుగుస్సకరం, సిగ్గు చేటైనా విషయం. కొన్ని సందర్భాలలో వీరి అవినీతి, లంచాలు శృతి మించి, సామాన్య ప్రజలకు వెర్రేత్తి వీరి బాగోతాన్ని ఏసీబీ అధికారులకు చేరవేస్తే వారు అఘా మేఘాల మీద వచ్చి వీరి మీద పడి వీరిని అత్యంత అవమానకరంగా సస్పెండ్ చేస్తున్నప్పటికీ వీరి వక్ర బుద్ధిలో ఏ మాత్రం మార్పు రాకపోవడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత బాధాకరమైన,దురదృష్టకరమైన విషయం.

ఏదిఏమైనా వీరికి ఏ మాత్రం పేద, నిరుపేద ప్రజలపై, సామాన్య రైతులపై జాలి, దయ, సానుభూతి అంటూ ఏ మాత్రం, ఏ కోశానా ఉండదు. ఎంతసేపు వీరి బొక్కసాలను నింపుకోవడం పైనే వీరి దృష్టి అంతా. ఏమి చేస్తాం వీరికి ఎంతసేపు డబ్బు సంపాదన పై తీరని వ్యామోహం తప్పించి వీరిలో మానవత్వం ఇసుమంతైనను కానరాదు. ‘ పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు’ కొంతమంది నిజాయితీ గల ప్రభుత్వ ఉద్యోగులు సైతం వీరిని చూసి అవినీతికి, లంచాలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మారే ప్రమాదం సైతం పొంచి వుంది. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏమైనా ఆ కాలమే వీరి దుర్బుద్ధిని, వక్ర స్వభావాన్ని మార్చాలి తప్ప వీరు మారరు గాక మారని దురాశపరులు, లంచాలను అడుగడుగున రుచి మరిగిన బొత్తిగా వ్యక్తిత్వం లేని దనాశపరులు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపెందుకు మనమంతా ఒక యుద్ధ ప్రాతిపదికన ఉద్యమిద్దాం, అవినీతి, లంచం అనే మహమ్మారి ని తరిమి తరిమి కొడదాం! అవినీతి రహిత సమాజ రూపకల్పనకు మన వంతుగా పాటుపడదాం! జయహో భారత్!హమారా భారత్ మహాన్!

## ఉద్యోగ ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకోండి

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులు ఎన్నికల విధులలో ఉన్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలి. గత సంవత్సరం నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనేక మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు.అనేక మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ఓటు హక్కు కోసం మండల కార్యాలయాల చుట్టూ ఎన్నికల విధులలో పాల్గొనే రిటర్నింగ్ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన ప్రయోజనం లేకుండా పోయింది. మే నెలలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు విడుదల చేసింది.పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు కోసం ఫారం -12 పూర్తి చేసి శిక్షణ కేంద్రాలలో ఉన్న రిటర్నింగ్ అధికారులకు ఇవ్వాలి.ఫారం -12లో ఉద్యోగి పేరు, ఎంప్లాయ్ కోడ్, హోదా, శాఖ, మొబైల్ నెంబర్, పనిచేస్తున్న నియోజకవర్గం, సొంత నియోజకవర్గం, దాని సంఖ్య, ఓటర్ల జాబితాలో నెంబర్, గుర్తింపు కార్డు సంఖ్య, ఉద్యోగుల పూర్తి వివరాలు ఫారం -12 లోని ఖాళీ లలో పూర్తి చేసి అందజేసి వారికి ముట్టినట్లు అక్నాలెడ్జ్మెంట్ తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన దిక్కు లాంటిది.మనకు కావలసిన నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలు అనేవి చాలా ముఖ్యం.చదువుకున్న ఉద్యోగ, ఉపాధ్యాయులే ఓటు హక్కును వినియోగించుకోకపోతే నిరక్షరాస్యులైన గ్రామీణ ప్రజలకు దాని విలువ ఏమి తెలుస్తుంది.ప్రజాకవి కాళోజి చెప్పినట్లు “ ఓటు వేసినప్పుడు ఉండాలి బుద్ధి/ గెలిచిన తరువాత ఏం చేస్తాడు కాదు/ గెలవక ముందు ఏం చేశాడు చూడు/ ఏ పార్టీ వాడు అనేది కాదు/ ఏ పాటి వాడో చూడు “ఈ విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా పరిఢవిల్లడానికి ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర కీలకము.

ఏప్రిల్ 1,2 వ తేదీలలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో 17 పార్లమెంటు ఎన్నికల కోసం ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ శిక్షణను ఇచ్చారు. అనేక శిక్షణ కేంద్రాలలో ఎన్నికల విధులలో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు అన్ని వివరాలతో కూడిన దరఖాస్తు ఫారం ను ఫారం -12 ని ఇచ్చారు.వివరాలన్ని టైపు చేసి మొత్తం సమాచారాన్ని క్రోడీకరించి ఇచ్చి మొత్తం వివరాలు పూర్తి చేసి ఇమ్మని అడిగారు.అందులో స్వంత నియోజకవర్గం లో ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం కల్పించారు.ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గం లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఇచ్చారు.రెండింటిలో ఎక్కడైనా ఓటు హక్కును వినియోగించుకోవడానికి దరఖాస్తు ఫారం -12 పూర్తి చేసి ఇవ్వాలని కోరారు.చాలామంది ఉద్యోగ ఉపాధ్యాయులు పూర్తి చేసి ఇవ్వడం వలన సెల్ ఫోన్లకు మెసేజ్ వచ్చింది.తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలోని 17 పార్లమెంటు నియోజకవర్గాలలో ఎన్నికల విధులలో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.మే 3 వ తేదీ నుండి మే 8 వ తేదీ వరకు ఎన్నికల ఆర్డర్, ఆదార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు తీసుకొని వెళ్తే పోస్టల్ బ్యాలెట్ వేసే అవకాశం కల్పించారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేసినట్టు ఎలక్షన్ కమిషన్ అధికారులు తెలిపారు.

**ఇంటి నుంచే ఓటింగ్,:-** సీనియర్ సిటిజన్స్ లకు,దివ్యాంగులకు పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల లోకి వెళ్లి గంటల తరబడి నిలబడి ఓటు హక్కును వినియోగించుకోవడానికి పడేఇబ్బందులను తొలగించారు.ఎలక్షన్ విధులలో ఉన్న సిబ్బంది సీనియర్ సిటిజన్స్,దివ్యాంగుల ఇంటికి వెళ్ళి ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు.ఇంటినుండి ఓటు హక్కును వినియోగించుకోవడానికి రాష్ట్రంలో 21,394 మంది మాత్రమే ఆసక్తి చూపడం జరిగింది.అందులో 11,032 మంది దివ్యాంగులు కాగా,10,362 మంది వయోవృద్ధులు ఉన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని మే 13 న జరుగనున్న 17 పార్లమెంటు నియోజకవర్గాలలో ఓటింగ్ విధులలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం 2,45,586 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు నమోదు చేసుకున్నారు.ఉద్యోగం చేసే ప్రాంతాల్లో కాకుండా తాము నివాసం ఉండే ప్రాంతాల్లోని నియోజకవర్గాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించే అవకాశం కల్పించారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వం లో ఉద్యోగ, ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం కాబట్టి మే 13 న జరుగనున్న 17 పార్లమెంటు నియోజకవర్గాలలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ముందుగానే తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికల విధులలో పాల్గొనాలని ఎలక్షన్ కమిషన్ అధికారులు తెలిపారు.

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్., 9290826988

# ఇండియా కూటమి విభేదాలు పక్కన పెట్టి బలపడాలి

- క్రీడాకారులపై బీజేపీ ఎంపీ లైంగిక వేధింపులు పట్టించుకోని కేంద్రం
- క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రజల భద్రతకు భరోసా లేకుండా పోయిన వైనం
- దేశాన్ని లూటీ చేసిన మోసగాళ్లకు టికెట్లివ్వటం బతుక్కు భరోసా నా?
- ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం ఏమార్పుకు దారి
- మతతత్వ రాజ్యంగా మార్చే ప్రయత్నాలు తిప్పికొట్టేలా లౌకిక ప్రజాతంత్ర శక్తుల చర్యలుండాలి




డా. యం. సురేష్ బాబు
9989988912

మణిపూర్ మహిళలను వివస్త్రలను చేసి హత్యాచారం చేసిన బీజేపీ ప్రభుత్వం, దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టిన క్రీడాకారులపై బీజేపీ ఎంపీ లైంగిక వేధింపులు గురిచేస్తే పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం, హత్రాస్, ఉన్నవ్, లఖింపూర్ ఖేరి లో కేంద్రమంత్రి అజేయ్ మిశ్రా రైతుల మీదకు వాహనాలు నడిపి క్రూరంగా హత్య చేసి మూడేళ్లు గడుస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం. ఈ సారి నాలుగువందల సీట్లు కావాలని ఉవ్విళ్లూరుతున్నారు. నాలుగువందల సీట్లేమో కానీ నాలుగువందల రేపులు చేసి ప్రజ్వల్ రేవణ్ణ గ్యారంటీ ఇస్తున్నారు. బ్యాంకులకు ఎగనామం పెట్టినవారిని, ప్రభుత్వ సొమ్ము అప్పనంగా కాజేసిన వారికి, రేపిస్టులను, దేశాన్ని లూటీ చేసిన ఘరానా మోసగాళ్లను టికెట్లిచ్చి, మీ బతుక్కు భరోసా అంటున్నారు. ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజల బ్రతుకులు చిన్నాభిన్నమై పోయాయి. క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రజల భద్రతకు భరోసా లేకుండా పోయింది. నిరుద్యోగం, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం, రాజకీయ నాయకులపై ఇడి, సీబీఐ కేసులు పెట్టడం, ఉపాధి అవకాశాలు నీరుగార్చడం, కవులు కళాకారులు మేధావులపై దేశ ద్రోహ కేసులు బనాయించడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, విద్య వైద్యం వ్యవసాయం నైతికత మానవ విలువలు మహిళా సాధికారత దళితులు, మైనార్టీలు అన్ని రంగాలు పతనం చెంది నీచ స్థితికి దిగజారాయి. ఇలాంటి సందర్భంలో దేశంలో ఏకధృవ సామాజిక పోకడ, దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, విద్వేషాలను రూపుమాపేందుకు దేశ ప్రజలు నడుం బిగించాలి. కులమతాలకతీతంగా దేశ ప్రజానీకం భారత్ జోడో యాత్రలో మరియు న్యాయ యాత్రలో కదం తొక్కారు. అన్ని సామాజిక మరియు రాజకీయ శక్తులు, సార్వత్రిక ఎన్నికల్లో, బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారతదేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఆరెస్సెస్ ఎజెండాను తిప్పికొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు చర్యలు తీసుకోవాలి. ఫాసిజం మరియు నియంతృత్వం మధ్య గుణాత్మక వ్యత్యాసం మసకబారుతోంది. ఫాసిజం కూడా నియంతృత్వమే, కానీ ప్రతి నియంతృత్వం ఫాసిజం కాదు. ఫాసిజం సమాజంలో ఒకటి లేదా కొన్ని విభాగాలను (మైనారిటీ వర్గాలు) ‘ఇతరులు’గా ప్రదర్శిస్తుంది. ఇది మైనారిటీలను ‘మెజారిటీ ప్రజలకు’ శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది దేశ అభివృద్ధికి అవరోధాలుగా మరియు దేశ భద్రతకు ముప్పుగా చూపుతుంది.’ ఫాసిస్ట్ శక్తులు మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ ప్రజానీకాన్ని సమీకరించి జాతి ప్రక్షాళన వరకు కూడా వెళ్తాయి. జర్మనీలో, తొంభై లక్షల మంది యూదులలో, ఫాసిజం అరవై లక్షల మంది ప్రాణాలను బలిగొంది. నిజానికి, మైనారిటీ మరియు మెజారిటీ ఆలోచనల సూత్రీకరణలోనే కుట్ర ఉంది. భారతదేశంలో, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాత్రమే మైనారిటీలను ‘ఇతరులు’గా చిత్రీకరిస్తుంది, వారిని ‘అభివృద్ధికి అడ్డంకులు’, ‘దేశ భద్రతకు బెదిరింపులు’ ‘శత్రువులు’బీ వారికి వ్యతిరేకంగానే ఆరెస్సెస్ గత వందేళ్లుగా తన సిద్ధాంతాన్ని మరియు సంస్థను నిర్మించుకుంది. అటువంటి సిద్ధాంతాన్ని రూపొందించి, దానికి తగిన నిర్మాణాన్ని సిద్ధం చేసిన ఆర్ఎస్ఎస్‌ను మాత్రమే ఫాసిస్ట్ సంస్థగా పిలుస్తాము. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ వర్గాలను ప్రేరేపించలేదు. రాజ్యహింస సర్వసాధారణమై పోయింది, బీజేపీ పాలనలో ఉన్న, ఇతర పార్టీ పాలనలో ఉన్న అన్ని ప్రభుత్వాలు ప్రజల, రాజకీయ ప్రతిపక్షాల ప్రాథమిక హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయి. అయితే, బీజేపీ తప్ప మరే పార్టీ కూడా ఒక మతానికి చెందిన వారిని మరో మతానికి చెందిన వారిపై రెచ్చగొట్టడం లేదుబీ బీజేపీ తప్ప మరెవ్వరూ సమాజంలో ఒక వర్గాన్ని ‘ఇతరులు’ ‘బయటి వ్యక్తులు’గా ప్రదర్శించరు. ప్రజలు శ్రమ లేకుండా తమ హక్కులను పొందలేరుబీ ప్రజలు తమ స్వంత పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలి రక్షించుకోవాలి”. నేడు, అన్ని రాజకీయ నిర్మాణాలు నియంతృత్వ పాలనను పాటిస్తున్నాయి. ప్రజలు కొంతకాలంగా నియంతృత్వ పాలనతో జీవిస్తున్నారు. కానీ ఇప్పుడు మన ముందు జడలు విప్పిన ఫాసిజం, గుణాత్మకంగా భిన్నమైన పాలన, దాని బీజాలు వంద సంవత్సరాల క్రితం నాటబడ్డాయి. ఆర్ఎస్ఎస్ (సంఘ్ పరివార్) నాయకత్వంలో ఫాసిజం దాని రెండు కోణాలైన కమ్యూనలిజం మను ధర్మాన్ని దూకుడుగా ప్రదర్శిస్తోంది. ఆధిపత్య మతోన్మాదంపై నియంతృత్వం నిర్మించబడినప్పుడు, అది ఫాసిజం రూపాన్ని తీసుకుంటుంది. కార్పొరేట్ క్యాపిటల్ లూటీ ఎజెండాను ముందుకు నెట్టడం ద్వారా మాత్రమే సంఘ్ పరివార్ శక్తులు తమ ‘హిందూ రాష్ట్ర’ ఎజెండాకు మద్దతు పొందగలవు. అందుకే, తమ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు, కార్పొరేట్ల సాధారణ ప్రయోజనాలను పరిరక్షిస్తున్నారు, మరీ ముఖ్యంగా ఎంపిక చేసిన కొన్ని కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వారు ఎంచుకున్న కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం చూపుతున్న పక్షపాతం అన్ని పరిమితులను అధిగమించింది. సంఘ్ పరివార్ మతోన్మాద కార్యకలాపాలు కార్పొరేట్ దోపిడిని పెంచి పోషిస్తూ వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయన్నది నిజం. అయితే, అంతకు మించి ఇలాంటి కార్యకలాపాలు దేశాన్ని ‘హిందూ రాష్ట్రం’ (ఒక మతతత్వ రాజ్యం) వైపు నడిపిస్తున్నాయి. కొందరు సంఘ్ పరివార్ చర్యలను “అసలు సమస్యల నుండి పరధ్యానం”గా మాత్రమే కొట్టిపారేశారు. ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి. ఆరెస్సెస్ ఈ అహేతుక, ఉన్మాద, భావజాలం ఆధారంగా శిక్షణ పొందిన మరియు వ్యవస్థీకృత ప్రైవేట్ సైన్యాన్ని కలిగి ఉంది. కాబట్టి, సంఘ్ పరివార్ శక్తులు అనుసరిస్తున్న మతోన్మాద కార్యకలాపాలు వాస్తవ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి సహాయపడతాయి, అయితే వారు ‘హిందూ రాష్ట్ర’ యొక్క అంతిమ లక్ష్యంగా బాటలు వేయడానికి నిర్దేశించబడ్డారని అర్థం చేసుకోవాలి. భారతీయ ప్రజలు ఇంకా మతోన్మాదులుగా మారలేదు. బీజేపీ దుష్పరిపాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. అందుకే చాలా రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయింది. బెంగాల్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో బీజేపీ వరుసగా ఓడిపోయింది. మీడియా పాత్ర నిష్పక్షపాతంగా ఉంటే వారు మరిన్ని పరాజయాలను ఎదుర్కొనేవారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో, బిజెపి మరియు దాని మిత్రపక్షాలు అధికారంలోకి రాకుండా నిరోధించడానికి వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక మరియు ప్రతిపక్ష శక్తులు విశ్వప్రయత్నాలు చేయాలి. ఎన్నికల గడువు సమీపిస్తున్నది, అవకాశవాద పార్టీలను, మతతత్వ పార్టీలను ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశంలో మనువాద మతోన్మాద ఫాసిస్ట్ ధోరణి పేట్రేగిపోతున్నది. హిందుత్వ కార్డును ముందుకు తీసుకెళ్లడంలో మతోన్మాద శక్తులు సఫలీకృతం అయ్యారు. మతసామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం ప్రతి మనిషి జీవన విధానం కావాలని ప్రజలు గ్రహించినపుడే పరిస్థితి మారుతుంది. మత విద్వేషాలను ప్రేరేపించే విధానాలు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని ప్రజలు గ్రహించాలి. మెరుగైన సమాజానికి మూలస్థంభాలైన విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యావరణం, సాధికారత, విలువలు, సామాజిక సమగ్రతను ప్రజలు విస్మరించి కేవలం మతం పట్టుకుని వేలాడితే పెను ప్రమాదం అని గ్రహించాలి. ఇండియా కూటమిలోని పార్టీలకు కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషించాలి. విభేదాలు పక్కన పెట్టాలి ఇండియా కూటమి బలపడాలి. అవకాశవాద మతోన్మాద పార్టీల పీచమణచాలి. ఢిల్లీ, వెస్ట్ బెంగాల్, పంజాబ్ లో అలాగే ఇతర చోట్ల బీజేపీ బలపడకుండా చూడాల్సిన బాధ్యత లౌకిక ప్రజాతంత్రవాదులది. సమాన విద్యావకాశాలు లేని విద్య విధానం, ఉపాధి లేని ప్రజలు, దార్శనికత లేని నాయకులు, చిత్తశుద్ధి లేని అధికారులు, సామాజిక సమగ్రత లేని సమాజం రూపుమాపాలంటే కూటమితో సాధ్యం.

# అమెరికన్ ‘టెక్‘కు ఊతం భారతీయులే

- ఏటేటా పోటెత్తుతున్న భారతీయ విద్యార్థులు
- అమెరికాలో చదివితే చాలు డాలర్ల పంటలే
- పనివిధానంతోనే అందరినీ ఆకట్టుకుంటున్న భారతీయులు
- దిగ్గజ కంపెనీలలో భారతీయులదే హవా కావటం విశేషం
- గూగుల్, మైక్రో సాఫ్ట్ తదితర కంపెనీలకు మనోళ్లదే నాయకత్వం



కనుమ ఎల్లారెడ్డి
93915 23027

ఏటేటా అమెరికా కు భారతీయ విద్యార్థులు పోటెత్తు తు న్నారు. విశ్వం లో ఏ దేశానికి లేని క్రేజి అమెరికాకే దక్కింది. ఎందుకు అనుకుంటే ఇక్కడ చదివి ఉద్యోగం పొందితే డాలర్ల పంటే. అయితే ప్రస్తుతం ఉద్యోగాలు కొంచం కష్టంగానే ఉన్నాయి. అయినా సరే విద్యార్థులు వేచి చూస్తున్నారు. అమెరికా వాళ్ళు కూడ భారతీయులను, వారి పనితీరు విధానం, నడవడి చూసి ఫిదాగ్ధలవుతున్నారు. అదే భారతీయులను కట్టిపడేస్తుంది. ఇక్కడ అధికులు తెలుగు వాళ్ళే కనిపిస్తున్నారు. పేరెన్ని క గల దిగ్గజ కంపెనీలలో భారతీయులదే హవా. గూగుల్, మైక్రో సాఫ్ట్ వంటి కంపెనీలకు భారతీయులే నాయకత్వం వహించటం గొప్ప విషయం. అసలు అమెరికా కంపెనీలలో చాలా వరకు మన భారతీయులే కావడం గర్వకారణం. ఈ విషయాన్ని సిలికాన్ వ్యాలీ సెంట్రల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ భాటియా చెప్పడం గమనార్హం. ప్రపంచం లో ఏ దేశం లో కూడ భారతీయుల వంటి నిపుణులు లేరు. ఇక్కడకు వచ్చిన భారతీయులకు తోలుత కష్టం ఉన్నా అంచె లంచెలుగా ఎదుగుతారు. కష్ట పడే తత్వం వాళ్ళు తెలుసుకుంటున్నారు. ఎన్నో భారతీయ కుటుంబాలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. గ్రీన్ కార్డు రావడం అలస్యం అయినా కూడ ఎదురు చూస్తున్నారు. కొంత మంది కొంత కాలం ఉండి తిరిగి భారత్ వస్తున్నారు. అయితే తిరిగి వెళ్ళే వాళ్ళు బహు స్వల్పం.

ఇక్కడ (అమెరికా ) ఉన్న వాళ్ళకు ఉద్యోగం ఉంటే, వారి కుటుంబాలకు స్వర్గ దామమే. ఎంతో కొంత డబ్బు పంపుతున్న వాళ్ళు ఉన్నారు. అమెరికా భారతీయులు పంపిన డబ్బు తోనే చాలా మంది భారత్ లో పెద్ద, పెద్ద అపార్ట్మెంట్స్ లో నివసిస్తున్నారు, మరియు ఇళ్ళు లు కూడ కొంటున్నారు. నెల, నెల డబ్బు రావాలి, వాళ్ళకు ఏ కష్టం ఉండకూడదు అనుకునే పిల్లలు ఉన్నారు. ఇంత వరకు మా కోసం కష్టపడ్డారు. ఇక ఏ చిన్నపాటి ఉద్యోగం మీకు వద్దు సంతోషంగా వుండండి అనే వాళ్ళు కోకొల్లలు. పిల్లలు బాగా ఉంటే చాలు అనుకునే కుటుంబాలు కూడ ఉన్నాయి. అయితే బంధాలు, అనురాగాలు దూరమవుతున్న తప్పడం లేదు. ఇక్కడ పరిస్థితులు అలా ఉంటాయి. శని, ఆదివారాలే వారికి ఆట విడుపు. మిగిలిన రోజులన్నీ ఊపిరి సలపనంత పని ఉంటుంది. దానికి తోడు అమౌంట్ కూడ వస్తుంది. అదే భారతీయులను ఆకర్షణకు కారణం. డబ్బులు ఇబ్బడి ముబ్బడిగా రావడం తో భారతీయులు అమెరికాలోనే స్థిర పడుచున్నారు. పైగా పిల్లల చదువులు వారి భవిష్యత్ కొరకు కూడ భారతీయులను ఇక్కడే ఉండేలా చేస్తున్నది. చాలా మంది వృద్ధులను భారత్ లో వదిలి రావడం భాధా కరమే అయినా తప్పడం లేదు. నేడు అమెరికా టెక్ కంపెనీలకు భారతీయులే ఊతం అనే మాట వినపడుతోంది. అందుకనే వలస దారులను ప్రోత్సహిస్తోంది.

ఇదే విషయాన్ని బైడెన్ కూడ చెప్పటం జరిగింది. ప్రతిభ ఉన్న వాళ్ళే ఇక్కడ రాణిస్తారు అనేది నగ్న సత్యం.

అమెరికా కంపెనీ లలో చాలా వరకు ఉండేది భారత్ పౌరులే. అమెరికన్స్ తో పోటీ పడి భారతీయులు అత్యుత్తమ స్థాయిలలో ఉ ంటున్నారు. రెండు దేశాల మధ్య నాగరికత, సంస్కృతి పెంపొందుతున్నది. అమెరికా ప్రభుత్వాలు కూడ టెక్ కంపెనీ లలో కొన్నిఅనుకూల నిర్ణయాలు భారత్ పౌరుల పట్ల తీసుకోవాలి. ఇప్పుడు ఉన్న బైడెన్ భారత్ పట్ల సానుకూల ధోరణి ఉన్నా, రాబోయే అధ్యక్షులు ఎలా నిర్ణయాలు తీసుకుంటారో అనే బెంగ కూడ భారత్ టెక్ ఉద్యోగులలో కనపడుతోంది. ఎవరు అధికారం లోకి వచ్చినా అటు భారతీయులకు, ఇటు అమెరికా పౌరులకు ప్రభుత్వం అండగా ఉండాలి.అమెరికా అలా చేయబట్టే పూర్తిగా అభివృద్ధి చెందింది. నేడు ఎన్నో దేశాలకు ఆర్థిక సహాయం చేస్తున్నది. పని చేస్తున్న ప్రతి ఉద్యోగి కూడ దేశ ఔన్నత్యానికే కృషి చేస్తున్నాడు. ముఖ్యంగా భారతీయులు ఎక్కడ ఉన్నా ఆ దేశ సంపద పెంచటానికి కృషి చేస్తారు. భారత్ లో వివిధ కారణాలతో చాలా మంది నిపుణులు వెలుగులోకి రాలేకపోచున్నారు. మేధా అంతా విదేశాలకు తరలి పోతోంది. అందుకే భారతీయులకు అమెరికా ఊతం అయింది.

# సామాజిక బాధ్యత మరిచిన ‘ఐపీఎల్’

- చిన్న అక్షరాల్లో చూపించే హెచ్చరికలు
- సరోగేట్ అడ్వర్టైజింగ్లోనూ అదేతీరు
- ఐపీఎల్ మ్యాచ్ లలో దాదాపు ఇలాంటి ప్రకటనలే దర్శనం
- చట్టాలకు చిక్కకుండా ఉత్పత్తులకు కంపెనీల ప్రచారం
- వీటికి బ్రాండ్ అంబాసిడర్లుగా పెద్ద పెద్ద క్రీడాకారులు




-మహమ్మద్ ఆరిఫ్
9618400190

‘ఇస్ ఖేల్ మే ఆదత్ లగ్నా యా ఆర్థిక్ జోఖ్యం సంభవ్ హై.. జిమ్మేదారిసే ఖేలే (ఈ ఆట వ్యసనంగా మారవచ్చు లేదా ఆర్థిక ప్రమాదం కూడా సంభవించవచ్చు. జాగ్రత్తగా ఆడండి..)’ ‘జియో సినిమా’లో ఐపీఎల్ మ్యాచ్ చూస్తున్న వారెవరికైనా కనిపించే ప్రముఖ ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్ ఫామ్ డ్రీమ్ 11 ప్రకటన ఆఖరిలో చిన్న అక్షరాల్లో చూపించే హెచ్చరిక ఇది. మైసర్కిల్ 11, పోకర్ బాజీ ప్రకటనల్లో కూడా దాదాపు ఇదే హెచ్చరిక కనిపిస్తుంది. టీవీ, ఇతర డిజిటల్ ప్లాట్ ఫామ్ లలో ఐపీఎల్ మ్యాచ్ లు వీక్షిస్తున్న వారికి దాదాపు ఇలాంటి ప్రకటనలే దర్శనమిస్తాయి. ఓవైపు జూదంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి యువత ఆత్మహత్యలు చేసుకుంటుండడం.. గుట్కా లాంటివి తిని క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వేళ.. ఐపీఎల్ లో ఇలాంటి ప్రకటనలకు చోటు కల్పిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి.భారతదేశంలో కేబుల్ టెలివిజన్ నెట్వర్క్స్ (రెగ్యులేషన్) చట్టం ద్వారా ఆల్కహాల్, సిగరెట్లు, ఇతర పొగాకు ఆధారిత ఉత్పత్తుల ప్రకటనలపై నిషేధం విధించారు. దీంతో చట్టాలకు చిక్కకుండా, సరోగేట్ అడ్వర్టైజింగ్ ద్వారా ఆ కంపెనీలు తమ ఉత్పత్తులకు ప్రచారం నిర్వహిస్తున్నాయి. గుట్కా ఉత్పత్తులను ప్రచారం చేయడం భారతదేశంలో చట్టరీత్యా నేరం. దీంతో విమల్, కమలాపసంద్ లాంటి కంపెనీలు పాన్ మసాలా, ఇలైచీ ముసుగులో మార్కెట్లోకి వచ్చి ప్రమోషన్ చేసుకుంటున్నాయి. నీళ్లు, సోడా ముసుగులో మద్యం కంపెనీలు తమ ప్రచారాన్ని నిర్వహించుకుంటున్నాయి. ఐపీఎల్ మ్యాచ్ ల మధ్యలో ఇలాంటి ప్రకటనలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. హీరో, హీరోయిన్లుగా చెప్పుకునే నటులు, స్పోర్ట్స్ స్టార్స్ గా కీర్తించబడే క్రీడాకారులు తమ సామాజిక బాధ్యతను మరిచి కేవలం డబ్బు సంపాదనే లక్ష్యంగా జూదం, సరోగేట్ అడ్వర్టయిజింగ్ లో పాలుపంచుకుంటున్నారు. సమాజానికి మేలు చేసే బదులు పరోక్షంగా కీడుకు కారణవుతున్నారు. అయితే పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పాటు, పాన్ మసాలా ప్రకటనల్లో నటించవద్దని నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ టొబాకో ఎరాడికేషన్ (ఎన్ఓటీఈ) కోరడంతో కొందరు ప్రముఖులు గతంలో ఇలాంటి యాడ్స్ నుంచి తప్పుకున్నారు.

డ్రీమ్ 11, మై సర్కిల్ 11 పేరు ఏదైతేనేం.. అన్నీ ఊరించి ఊబిలోకి దింపే యాప్ లే. ఈ ప్లాట్ ఫామ్ లకు పెద్ద పెద్ద క్రీడాకారులు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారు. మొబైల్లో యాప్‌ను డౌన్‌లోడ్ చేయడం మొదలు ఇది వ్యసనంగా మారే వరకు అన్ని కంపెనీలది ఒకే దారి. ముందుగా ఉచితంగా ఆడే అవకాశం కల్పించి.. ఆ తర్వాత డబ్బులు వసూలు చేస్తున్నాయి. ఆపై ప్రతీ ఆటకు కనీస మొత్తం చెల్లించిన తర్వాతే అందులో భాగమయ్యేందుకు ఆస్కారమిస్తాయి. క్రికెట్ లేదా మరే క్రీడపైనైనా తనకు ఉన్న కొద్దిపాటి పరిజ్ఞానంతోనే డబ్బులు సంపాదించుకోవచ్చనే ఆశతో ఎంతో మంది దీనికి అలవాటు పడిపోతున్నారు. ఆ తర్వాత అంచనాలు లెక్క తప్పి పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. కానీ నిర్వాహకులకు మాత్రం అందిన కాడికి దండుకుంటున్నారు. ఎవరు గెలిచినా, ఓడినా వారికి మాత్రం ఆదాయం సమకూరుతున్నది. ఈ ఫాంటసీ లీగ్‌లు పక్కా జూదం అంటూ నష్టపోయినవారు గతంలో కోర్టుకెక్కారు. అయితే ‘ఇందులో ఆడాలంటే తెలివితేటలు, ఆటలపై పరిజ్ఞానం కూడా అవసరం కాబట్టి పూర్తి జూదంగా పరిగణించలేం’ అంటూ కోర్టు డ్రీమ్ 11కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయితే చట్టంలోని కొన్ని లోపాలను తమకు అనుకూలంగా మార్చుకొని కొన్ని సంస్థలు తమ వ్యవహారాలు నడిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, బెట్టింగ్ యాప్‌లు పూర్తిగా మోసపూరితమని, పందెం కాసినప్పుడు తొలుత లాభాలు ఇచ్చేలా అల్గారిథమ్ రూపొందిస్తారని.. ఆ తర్వాత నష్టాలు వచ్చేలా చేస్తారనే అభిప్రాయాలు ఉన్నాయి.

ఆన్ లైన్ లో బెట్టింగ్ కు అలవాటు పడి చాలా మంది తమ ఆస్తులను పోగొట్టుకొని రోడ్డుపై పడుతున్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ లో అన్నీ కోల్పోయిన వారు కొన్ని సార్లు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, మరికొన్ని సార్లు ఇది హత్యలకు సైతం దారితీస్తోంది. చాలా మంది నేరాల బాట పడుతున్న ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. బెట్టింగ్ కు అలవాటు పడి సంగారెడ్డి జిల్లాలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. కొంత కాలం క్రితం కేపీహెచ్‌బీ పోలీసులు ఓ దొంగను అరెస్టు చేయగా.. చోరీలు ఎందుకు చేస్తున్నావని అడిగితే.. బెట్టింగ్ కోసం చేస్తున్నట్లు చెప్పాడు. కాగా, సామాజిక దుష్పరిణామాలకు కారణవుతున్న బెట్టింగ్, గుట్కా లాంటి కంపెనీలను ప్రోత్సహించకుండా ‘ఐపీఎల్’ నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

## నష్టాల్లో సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నా.. సూచీలు గరిష్ఠ స్థాయిలకు చేరడంతో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారు. ముఖ్యంగా హెచ్డీఎఫ్సీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్ కౌంటర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. ఓ దశలో 600 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్.. తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 22,300 స్థాయికి చేరింది.
సెన్సెక్స్ ఉదయం 73,973.30 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 73,259.26 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో కోలుకుని 383.69 పాయింట్ల నష్టంతో 73,511.85 వద్ద ముగిసింది. నిఫ్టీ 140.69 పాయింట్ల నష్టంతో 22,302.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.52గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 83.16 డాలర్ల వద్ద కొనసాగుతోంది.
సెన్సెక్స్లో పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్, హెచ్సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టీసీఎస్, ఐటీసీ షేర్లు లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై రాణించగా.. హాంకాంగ్ మార్కెట్లు నష్టపోయాయి. యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి.



## ఎన్నికల దృష్ట్యా రద్దీ 47 శాతం పెరిగే అవకాశం



హైదరాబాద్, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికల జరగబోతున్నాయి. ఈ ఎన్నికలు మే 13న ఒకే విడతలో జరగబోతున్నాయి. దీంతో... ఎన్నికల్లో తమ విలువైన ఓటుని వేసేందుకు ఓటర్లు ఇప్పటికే తమ ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మే 13 నాటికి తమ బస్ టిక్కెట్లను బుక్ చేసుకుంటున్నారు. దీంతో.. తమ ప్లాట్ ఫామ్ లో టిక్కెట్ల బుకింగ్ గణనీయంగా పెరిగిందని రెడ్ బస్ ప్రకటించింది. మే 10, 11 12 తేదీల్లో అంటే ఎన్నికల తేదికి ముందు రోజుల్లో తమ సొంత ఊర్లకు వెళ్లే వారి సంఖ్య దాదావు 47% పెరుగుదల ఉంటుందని రెడ్ బస్ అంచనా వేస్తుంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకం. ఇలాంటి కీలకమైన ఎన్నికల సమయాల్లో ఓటు వేసేందుకు బస్సు ప్రయాణం చాలా ముఖ్యమని మరోసారి చాటిచెప్పినట్లు అయ్యింది.
అయితే ఈ పెరుగుదలను బస్ ఆపరేటర్లు ముందుగానే గమనించారు. భారీగా పెరిగిన ఈ డిమాండ్ కు అనుగుణంగా బస్ ఆపరేటర్లు.. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో రోజుకు 3000 కంటే ఎక్కువ సర్వీసులను నడువుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ఆర్టీసీ రోజుకు 4600 సర్వీసులు నడువుతుంది. ఈ సర్వీసులన్నీ రెడ్బస్లో బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. ప్రజలు తమ సొంత రాష్ట్రంలో లేదా ఇతర రాష్ట్రాలకు ప్రయాణిస్తున్నారు. అయితే ఇందులో కొన్ని ప్రాంతాలకు అత్యధిక డిమాండ్ ఉంది. మరి అలా అత్యధిక డిమాండ్ ఉన్న ార్గాలు ఏంటో ఒక్కసారి చూద్దాం.
ర బెంగళూరు-హైదరాబాద్ ర హైదరాబాద్-విజయవాడ-హైదరాబాద్
ర హైదరాబాద్-విశాఖపట్నం-హైదరాబాద్ర ముంబయి-హైదరాబాద్
ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల కోసం రెడ్ బస్ కొన్ని ప్రత్యేక మైన ఏర్పాట్లు చేసింది. కూకట్పల్లి, ఆర్టీసీ బస్టాండ్, మియాపూర్ మరియు అమీర్పేట్లను బస్సు బోర్డింగ్ కోసం నాలుగు హబ్లుగా గుర్తించింది. ఈ ప్రాంతాల్లో ప్రయాణికులు తమ బస్సులను ఎక్కేందుకు అవకాశాలను కల్పిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాల్లో అత్యధిక రద్దీ ఉండే అవకాశం కూడా ఉంది.


Arcil

GOLD AUCTION NOTICE

GSTN - 37AAKTA2811R1ZA

CHANGE OF AUCTION DATE

Registered Office: Arcil-Retail Loan Portfolio-091-A-Trust, The Ruby, 10th Floor,29 Senapati Bapat Marg, Dadar (West), Mumbai- 400028.

This refers to our earlier notice regarding Auction of Gold ornaments published in the Surya dated 28.04.2024. All our esteemed customers are hereby informed that the online auction of various accounts of the following Muthoot Finance Ltd branches was scheduled on 03.05.2024 through **Shriram Automall India Ltd.,(SAMIL)** on their online auction platform **https://gold.samil.in** is postponed to **10.05.2024** between **12:30 PM** to **3:30 PM** on the same portal due to technical reasons . All other terms and conditions are remaining unchanged.

HINDUPUR (0678) , HINDUPUR-STATION ROAD (4400) , MADAKASIRA - (AP) (4215) , THENALI (0528) , VIJAYAWADA(GOVERNOPET) (0667) , BAPATLA (0701) , SATTENPALLI (0714) , VIJAYAWADA 1 TOWN (0750) , PONNUR (0816) , VINUKONDA (1009) , JAGGIAHPET (1023) , CHILAKALURI PET (1059) , NUZVID (1173) , MACHILIPATNAM (1347) , VIJAYAWADA-RAMAVARAPPADU (1454) , VIJAYWADA -SINGH NAGAR (1744) , VIJAYAWADA -SATYABNARAYANAPURAM (1892) , VIJAYAWADA- CHITTINAGAR (1910) , VIJAYAWADA -BENZ CIRCLE (2007) , GUNTUR-PATTABHIPURAM (2014) , MYLAVARAM-(AP) (2286) , GUDIWADA-ELURU ROAD (2321) , NARASARAOPET-PALNADU BUS STAND (2670) , VIJAYAWADA - VINNAKOTHAVARICHOWK (3216) , CHERUKUPALLI - (AP) (3353) , GUNTUR - LALAPET OLD BUS STAND (3489) , MACHERLA - (AP) (3561) , NANDIGAMA - (AP) (3753) , GANNAVARAM - (AP) (3846) , GUNTUR - NEHRU NAGAR (AP) (3998) , BHAVANIPURAM- HYDRABAD ROAD (4150) , KANKIPADU - (AP) (4752) , KARAMPUDI - (AP) (5104) , VIZHIANAGARAM (0817) , DABAGARDENS -VISAKHAPATANAM (0818) , NARASIPATNAM (0821) , TAGARAPUVALSA (0830) , NARASANNAPETA (1161), SRIKAKULAM (1335), VISAKPATTANAM- MVP COLONY (1342), PARVATHIPURAM (1380), VISHAKPATTANAM-TOWN KOTHA ROAD (1463), VISAKHAPATNAM-AKKAYYAPALEM (1489) , CHODAVARAM (1529) , RAJAM(AP) (1568) , SALUR (AP) (1583) , VISAKHAPATNAM-PEDAWAITAIR (1644) , VISAKHAPATNAM -KURMANNAPALEM (1704) , PALASA -KASIBUGGA (1741) , YELAMANCHILI(AP) (1790) , VISAKHAPATNAM -OLD GAJUWAKA (1818) , NARSIPATNAM -ABID CENTRE (2143) , ANAKAPALLY -GULLAPALLIVARI STREET (2149) , VISAKHAPATNAM-MADDILAPALEM (2412) , SRIKALULAM-GT ROAD (2434) , SOMPETA-(AP) (2486) , SRIKAKULAM-DAY NIGHT JUNCTION (2512) , VISAKHAPATNAM - SEETHAMMADHARA (3071) , VISAKHAPATNAM - HB COLONY (3103) , VISAKHAPATNAM - CHINA WALTIAR (3139) , VISAKHAPATNAM - SIMHACHALAM ROAD (3228) , VISAKHAPATNAM - JAGADAMBA CENTRE (3362) , VISAKHAPATNAM - PEDAGANTYADA (3370) , VISAKHAPATNAM - MADHAVADHARA (3543) , SUJATHA NAGAR - (AP) (3851) , VISAKHAPATANAM-SANKARAMATAM ROAD (3999) , GAJUWAKA - KANITHI ROAD (4457) , MAKAVARAPALEM - (AP) (4668) , RAVIKAMATHAM - (AP) (4700) , ATCHUTAPURAM - (AP) (4744) , PONDURU - (AP) (4745) , JAMI - (AP) (4971)

Place : Vijayawada
Date : 08.05.2024

For ARCIL,
Shriram Auto mall India Ltd.,
Board approved Auctioneer


## భారత్‌పే వన్ నుంచి ఆల్ ఇన్ వన్ చెల్లింపు

ఫిన్టెక్ పరిశ్రమలో భారతదేశవు అగ్రగామి సంస్థ అయిన భారత్పే , పిఓఎస్ , క్యూ ఆర్ మరియు స్పీకర్లను ఒకే పరికరంలోకి అనుసంధానించే భారతదేశవు మొట్టమొదటి ఆల్-ఇన్-వన్ చెల్లింపు ఉత్పత్తి అయిన భారత్పే వన్ను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ వినూత్న ఉత్పత్తి వ్యాపారుల కోసం లావాదేవీలను క్రమబద్ధీకరించడానికి రూపొందించబడింది, విస్తృఎత శ్రేణి డెబిట్ మరియు క్రెడిట్ కార్డ్లతో కూడిన సాంప్రదాయ కార్డ్ చెల్లింపు అవకాశాలతో పాటుగా డైనమిక్ మరియు స్టాటిక్ క్యూ ఆర్ కోడ్, ట్యాప్-అండ్-పే సహా బహుముఖ చెల్లింపు అంగీకార ఎంపికలను అందిస్తుంది. మొదటి దశలో 100+ నగరాల్లో ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకురావాలని కంపెనీ యోచిస్తోంది. ఆ తరువాత 6 నెలల్లో 450+ నగరాలకు మరింతగా విస్తరించనుంది.




ఈ ఆవిష్కరణ పై భారత్పే సీఈఓ నలిన్ నేగి మాట్లాడుతూ, 'భారత్పే వన్తో, డిజిటల్ చెల్లింపుల ల్యాండ్స్కేవ్ను సమూలంగా మార్చే మరో వినూత్న ఉత్పత్తిని మేము తీసుకువచ్చాము, ఇది దేశవ్యాప్తంగా మిలియన్ల మంది ఆఫ్లైన్ వ్యాపారులకు సామర్థ్యాన్ని , సౌకర్యాన్ని పెంచుతుంది. అనేక అవకాశాలను ఒకే పరికరంలో కలపడం ద్వారా, మేము విభిన్న రంగాల్లోని చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాల యొక్క విభిన్న అవసరాలకు అనుగుణంగా సమగ్ర పరిష్కారాన్ని అందిస్తున్నాము.. అని అన్నారు
భారత్పే, పీఓఎస్ సొల్యూషన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రిజిష్ రాఘవన్ మాట్లాడుతూ , భారత్పే వన్ మా వ్యాపార భాగస్వాములకు ఏకీకృఎత మరియు సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవాన్ని అందించడానికి వన్-స్టాప్ పరికరంగా రూపొందించబడింది. భారతదేశవు మొట్టమొదటి ఆల్-ఇన్-వన్ చెల్లింపు పరికరంగా , మెరుగైన కస్టమర్ అనుభవాన్ని అందించడంలో వ్యాపారులకు సహాయపడుతుందని, డిజిటల్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థకు మరో గేమ్ ఛేంజర్ అవుతుందని మేము భావిస్తున్నాము అని అన్నారు

## ఎస్ఎంఎఫ్‌సి ఇండియా క్రెడిట్‌లో సుమిటోమో మిట్ సుయి ఫైనాన్షియల్ గ్రూప్ పెట్టుబడులు

ముంబై : సుమిటోమో మిట్సుయ్ ఫైనాన్షియల్ గ్రూప్, ఇంక్. హక్కుల ఇష్యూ ద్వారా ఎస్ఎంఎఫ్సి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్) లో రూ 1,300 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఎస్ఎంఎఫ్సి తన పూర్తి అనుబంధ సంస్థ ఎస్ఎంఎఫ్సి ఇండియా హోమ్ ఫైనాన్స్ కో. లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కో. లిమిటెడ్) ( ఎస్ఎంఎఫ్సి గృహశక్తి)లో రూ 150 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఎస్ఎంఎఫ్సి చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ పంకజ్ మాలిక్ మాట్లాడుతూ, ఎస్ఎంఎఫ్సి ద్వారా రూ 1,300 కోట్ల విలువైన నిధుల ఇన్ఫ్యూషన్ ఎస్ఎంసిసి కి కీలకమైన క్షణమని మేము నమ్ముతున్నాము. ఈ వ్యూహాత్మక చర్య మా విస్తరణ ప్రయత్నాలను బలోపేతం చేయడానికి మా నిబద్ధతను నొక్కి చెబుతుంది ఎస్ఎంఎఫ్సి గృహశక్తిలో రూ150 కోట్లను పెట్టుబడి పెట్టింది, దేశంలోని అణగారిన జనాభాకు సరసమైన హౌసింగ్ ఫైనాన్స్ సొల్యూషన్లను తీసుకురావడానికి తన ప్రయత్నాన్ని మరింతగా పెంచింది. ఈ ఇన్ఫ్యూషన్తో, మేము మా మార్కెట్ ఉనికిని విస్తరించడానికి, స్థిరమైన వృఎద్ధిని నడపడానికి మరియు మా వినియోగదారులకు విలువను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## సిసిటివి కోసం వెస్ట్రన్ డిజిటల్ తప్పనిసరి

సిసిటివి అప్లికేషన్ల క్క అభివృఎద్ధి చెందుతున్న ప్రకృఎతి దృఎశ్యం, సాంప్రదాయ భద్రతా వినియోగ కేసులకు మించి విస్తరించి, రిటైల్ నిర్వహణ మరియు రవాణా వంటి విభిన్న రంగాలలో స్మార్ట్ వీడియో యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. కెమెరాల శ్రేణితో, వినియోగదారు-స్నేహపూర్వక ఎంపికల నుండి అధునాతన కృఎత్రిమ మేధస్సు ఇంటిగ్రేటెడ్ పరికరాల వరకు, భారతదేశంలో సిసిటివి మార్కెట్ 2028 నాటికి 3.30 బిలియన్ అమెరికన్ డాలర్ల నుండి 8.43 బిలియన్లకు గణనీయంగా వృఎద్ధి చెందుతుందని అంచనా వేయబడింది.
స్మార్ట్ వీడియో సెటప్ కోసం కీలకమైన భాగాలలో, ప్రత్యేక నిల్వ కీలక పాత్ర పోషిస్తుంది. సమర్థవంతమైన సిసిటివి ఆపరేషన్లకు 24-7 వీడియో క్యాప్చర్ను అందించడానికి అధిక సామర్థ్యం గల నిల్వ పరిష్కారాలు అవసరం.




ఆన్-కెమెరా మైక్రో ఎస్డిఎం కార్డు లేదా హార్డ్ డిస్క్ డ్రైవ్ల ఉపయోగించుకున్నా, గణనీయమైన నిల్వలో పెట్టుబడి పెట్టడం తప్పనిసరి. వెస్ట్రన్ డిజిటల్ అందించిన డబ్ల్యూడి పర్పుల్- ప్రో స్మార్ట్ వీడియో హెచ్ డిడి గరిష్టంగా 22 టిబి నిల్వ సామర్థ్యాలను అందిస్తోంది, సిసిటివి సెటప్లకు అనువైన సహచరుడిగా నిలుస్తుంది. అదేవిధంగా, ఆన్-కెమెరా నిల్వ ఎంపిక, డబ్ల్యూడిపర్పుల్ ఎస్డి క్యూడి 101 అల్ట్రా ఎండ్యూరెన్స్ మైక్రో ఎస్డి కార్డ్, 1 టిబి వరకు నిల్వ సామర్థ్యాలను అందిస్తుంది.
ఖలీద్ వానీ, సేల్స్, ఇండియా, వెస్ట్రన్ డిజిటల్ సీనియర్ డైరెక్టర్ మాట్లాడుతూ..డబ్ల్యూడి పర్పుల్ పోర్ట్ఫోలియో సిసిటివి సెటప్ల యొక్క అభివృఎద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా రూపొందించబడింది, డబ్ల్యూడిపర్పుల్- ప్రో స్మార్ట్ వీడియో హెచ్ డిడి వంటి అధిక-సామర్థ్య పరిష్కారాలను 22టిబి★ వరకు అందిస్తుంది. 24/7 విశ్వసనీయత కోసం రూపొందించబడిన, మా పర్పుల్ మైక్రో ఎస్డి కార్డు బలమైన ఓర్పును అందిస్తాయి. . అని అన్నారు

## ఎకోజెన్‌లో కోరమాండల్ అగ్టెక్ వాటా పెంపు

భారతదేశవు అగ్రి సొల్యూషన్స్ కంపెనీ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, క్లైమేట్-స్మార్ట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రొవైడర్లో అగ్రగామి అయిన ఎకోజెన్లో తన పెట్టుబడిని పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ. 24 కోట్ల పెట్టుబడి దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ మరియు కార్పొరేట్ వెంచర్ క్యాపిటల్ ఆర్మ్ డేర్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా చేయబడింది. దీంతో, కోరమాండల్ ఎకోజెన్లో తన వాటాను 3.13% వృఎద్ధితో 5.54%కి పెంచుకుంది.
భారతదేశంలోని 180,000 మంది రైతుల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసిన సౌరశక్తితో నడిచే నీటిపారుదల (ఎకోట్రాన్) మరియు కోల్డ్ చైన్ సిస్టమ్స్ (ఎకోఫ్రాస్ట్) వంటి వినూత్నమైన మరియు స్థిరమైన పరిష్కారాలకు ఎకోజెన్ ప్రసిద్ధి చెందింది. వ్యవసాయ ఆదాయాలను పెంచడానికి మరియు గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను మరియు ఆహార నష్టాలను గణనీయంగా తగ్గించడానికి ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్ , ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ () మరియు ఇంధన నిల్వతో సహా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కంపెనీ ఉపయోగించుకుంటుంది. 23లో రూ. 274 కోట్ల టర్నోవర్ను సాధించింది, గత మూడేళ్లలో దాని వృఎద్ధిని ఐదు రెట్లు పెంచింది, పెరిగిన వినియోగదారుల ఆమోదం మరియు స్థిరమైన పరిష్కారాల డిమాండ్ను నొక్కి చెబుతుంది. వ్యవసాయం కోసం వాతావరణ-స్మార్ట్ పరిష్కారాలను రూపొందించడానికి ఆఫ్రికా మరియు ఆగ్నేయాసియాలో తన సమర్పణలు మరియు మార్కెట్ ఉనికిని విస్తరించడంపై కంపెనీ మరింత దృఎష్టి పెట్టింది.
కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కార్పొరేట్ ప్రెసిడెంట్, శ్రీమతి జయశ్రీ సతగోపన్ ఇలా అన్నారు, మే సాధించిన అద్భుతమైన వురోగతి మరియు రైతుల జీవనోపాధిపై సానుకూల ప్రభావం చూపడంలో దాని నిబద్ధత స్మార్ట్ మరియు స్థిరమైన భవిష్యత్తును నిర్మించాలనే మా దృఎష్టితో జతకట్టింది. ఎకోజెన్లో పెరిగిన షేర్హోల్డింగ్ కంపెనీ సానుకూల మార్పును తీసుకురావడానికి మరియు వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృఎష్టించగల సామర్థ్యంపై మా విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. అని వివరించారు.

## లక్నో ఫెసిలిటీ నుండి టాటా మోటార్స్ 9,00,000వ వాహన ఉత్పత్తి

లక్నో : టాటా మోటార్స్, భారతదేశవు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ, దాని అత్యాధునిక లక్నో ఫెసిలిటీ నుండి 9,00,000వ వాహన రోల్అవుట్లో ముఖ్యమైన మైలురాయిని ప్రకటించింది. ఈ వేడుకలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ దుర్గా శంకర్ మిశ్రా మరియు టాటా మోటార్స్ సీనియర్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభ వేడుక జరిగింది.



టాటా మోటార్స్ లక్నో ఫెసిలిటీ నుండి 9,00,000 వ వాహన విడుదల సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ దుర్గా శంకర్ మిశ్రా, ప్రధాన కార్యదర్శి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నందుకు టాటా మోటార్స్ను అభినందించారు. ప్రస్తుత మరియు భవిష్యత్తు అవసరాలను పరిష్కరించడానికి అధునాతనమైన, సురక్షితమైన మరియు పచ్చటి మొబిలిటీ పరిష్కారాలను అందించడంలో టాటా మోటార్స్ యొక్క కీలక పాత్రను ఆయన నొక్కిచెప్పారు. అదనంగా, . మిశ్రా మహిళా సాధికారతకు కంపెనీ యొక్క నిబద్ధతను హైలైట్ చేసారు, ఈ సంవత్సరం కొత్త నియామకాలలో 22% కంటే ఎక్కువ మంది మహిళా ప్రాతినిధ్యాన్ని సాధించడం విశేషం, ఇది తయారీ రంగంలో మహిళలకు ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది.
విశాల్ బాద్షా, వైస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ -ఆపరేషన్స్ , టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ మాట్లాడుతూ, లక్నో ఫెసిలిటీ నుండి మా 9,00,000వ వాహనం విడుదల కావడం టాటా మోటార్స్కు ఒక ముఖ్యమైన మైలురాయి వంటిది. ఈ ఫెసిలిటీ మా అధునాతన ఎలక్ట్రిక్ బస్సుల తయారీలో కీలకమైనది మరియు 1200 యూనిట్లకు పైగా విజయవంతంగా పంపిణీ చేయబడింది, ఇవి దేశవ్యాప్తంగా లక్షల కిలోమీటర్లు ప్రయాణించాయి. ఉత్తరప్రదేశ్ మా కీలక మార్కెట్లలో ఒకటి మరియు వౌలిక సదుపాయాల అభివృఎద్ధిపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం యొక్క ప్రోత్సాహం వాణిజ్య వాహనాల అమ్మకాలను పెంచడంలో కీలకంగా ఉంది. పరిశ్రమ 4.0 ఇంటిగ్రేషన్పై మా దృఎష్టితో, ఈ ఫెసిలిటీ మా కస్టమర్లకు సురక్షితమైన, స్మార్ట్ మరియు గ్రీన్ మొబిలిటీ పరిష్కారాలను అందిస్తోంది. మేము ఈ మైలురాయిని జరువుకుంటున్న సందర్భంగా మా కస్టమర్లు, భాగస్వాములు మరియు సహోద్యోగులందరికీ మా కృఎతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.
మహేష్ సుగురు, ప్లాంట్ హెడ్ - లక్నో, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ మాట్లాడుతూ, , లక్నో ఫెసిలిటీ నుండి మా 9,00,000వ వాహనం విడుదల కావడం శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. అత్యాధునిక సాంకేతికతల ఏకీకరణ ద్వారా, మేము మా కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేసాము, వర్క్ఫ్లోలను క్రమబద్ధీకరించాము మరియు కస్టమర్ అంచనాలకు మించి అత్యుత్తమ వాహనాలను అందించడానికి మా ఉత్పత్తి ప్రమాణాలను మరింత మెరుగుపరిచాము. అని అన్నారు.

## ఎస్ బ్యాంక్‌తో ఈబెనక్స్ భాగస్వామ్యం

ముంబై, : భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన యస్ బ్యాంక్ మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల కోసం చెల్లింపు పరిష్కారాలలో ప్రత్యేకత కలిగిన గ్లోబల్ ఫిన్టెక్ కంపెనీ ఈబెనక్స్ , భారతదేశంలో చెల్లింపు ప్రాసెసింగ్ కోసం వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. , ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ కోసం. ఈ సహకారం డిజిటల్ చెల్లింపుల ల్యాండ్స్కేప్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది,
ఇది సరిహద్దు చెల్లింపు ప్రాసెసింగ్ను క్రమబద్ధీకరించడం మరియు భారతదేశంలోని గ్లోబల్ వ్యాపారులు మరియు భారతీయ కస్టమర్లకు ప్రపంచ వాణిజ్య అవకాశాలను మెరుగుపరచడం. లక్ష్యం
అజయ్ రాజన్, కంట్రీ హెడ్ - బహుళజాతి మరియు అంతర్జాతీయ వ్యాపార లావాదేవీ బ్యాంకింగ్, ప్రభుత్వ బ్యాంకింగ్ మరియు నాలెడ్జ్ యూనిట్లు, యస్ బ్యాంక్, ఈ భాగస్వామ్యం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, ఈబెనక్స్ తో జట్టుకట్టడం భారతీయ కస్టమర్లకు



అందించడానికి మా దృఎష్టితో సంపూర్ణంగా సరిపోలుతుంది మరియు గ్లోబల్ వ్యాపారులు వేగంగా విస్తరిస్తున్న గ్లోబల్ డిజిటల్ కామర్స్ వ్యాపార వాల్యూమ్లకు మద్దతు ఇచ్చే విస్తృఎత వర్ణపటం, ఈబెనక్స్ ప్రపంచ నైవుణ్యం మరియు అధునాతన సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా భారతదేశం యొక్క చెల్లింపు ఆమోద సామర్థ్యాలను అన్లాక్ చేయడానికి ఈ భాగస్వామ్యాన్ని వీక్షించారు. మేము భారతీయ మార్కెట్కు అనుగుణంగా స్కేలబుల్ చెల్లింపు పరిష్కారాలను అందించడానికి సిద్ధంగా ఉన్నాము, చివరికి భారతదేశంలోకి డిజిటల్ చేరిక మరియు ప్రపంచ వాణిజ్యానికి అనుకూలమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. అని అన్నారు.

## వారీ ఎనర్జీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అమిత్ పైతాంకర్

ముంబై: చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా అమిత్ పైతాంకర్ నియమితులైనట్లు వారీ ఎనర్జీస్ లిమిటెడ్ వెల్లడించింది. వృద్ధి, నవకల్పనలు, పర్యావరణ అనుకూల విధానాల్లో ఆయనకు రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. వునరుత్పాదక ఇంధన రంగంలో కంపెనీని మరింత వృఎద్ధిలోకి తెచ్చేందుకు సీఈవో హోదాలో ఆయన కృఎషి చేయనున్నారు.
వారీలో చేరడానికి ముందు, ఎమర్సన్ ఎలక్ట్రిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్లో పైతాంకర్ సౌత్ ఏషియా మేనేజింగ్ డైరెక్టరుగాను, ఇతరత్రా హోదాల్లోనూ విధులు నిర్వర్తించారు. విద్యార్హతల విషయానికొస్తే ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్లో పీహెచ్డీ చేయడంతో పాటు మాస్టర్ ఆఫ్ బిజినెస్



అడ్మినిస్ట్రేషన్ కూడా చేశారు.
సౌర విద్యుత్ పరిశ్రమ ఎప్పటికప్పుడు పరివర్తన చెందుతున్న నేపథ్యంలో సమీప భవిష్యత్తులో గణనీయంగా వృఎద్ధి సాధించేందుకు ప్రస్తుతం చక్కని అవకాశాలు ఉన్నాయి. భారతదేశంలో స్వచ్ఛ ఇంధన పరిశ్రమకు వారీ ఎనర్జీస్ ఎంతగానో తోడ్పాటు అందిస్తోంది. పర్యావరణ అనుకూలమైన ఇంధనాలను అందించాలన్న కంపెనీ లక్ష్య సాధనలో అర్థవంతమైన పాత్ర పోషించనుండటంపై ఆసక్తిగా ఉన్నాను అని ఈ సందర్భంగా వారీ ఎనర్జీస్ సీఈవో అమిత్ పైతాంకర్ తెలిపారు.

## హెచ్‌డిఎఫ్‌సిఎర్గో ఆప్టిమా వెల్బీయింగ్ ఆరంభం

భారతదేశం 2024: హెచ్డిఎఫ్సిఎర్గోజనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ హైదరాబాద్లో ఆప్టిమా వెల్బీయింగ్ను ప్రారంభించింది. ప్రారంభంలో ముంబైలో ప్రారంభించబడిన ఈ ప్రత్యేకమైన ఔట్ పేషెంట్ విభాగం ( సబ్స్క్రిప్షన్ ప్లాన్ ఇప్పుడు హైదరాబాద్కు విస్తరించబడింది.
ఆప్టిమా వెల్బీయింగ్ అనేది కంపెనీ యొక్క ఫ్లాగ్షిప్ ప్రోడక్ట్ ఆప్టిమా సెక్యూర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్కి యాడ్-ఆన్ ఇన్సూరెన్స్ సొల్యూషన్, ఇది దేశంలోనే అత్యధిక రేటింగ్ పొందిన ఆరోగ్య నష్టపరిహారం బీమా ఉత్పత్తులలో ఒకటి.
హెచ్డిఎఫ్సిఎర్గో ఆప్టిమా వెల్బీయింగ్ కింద, కస్టమర్లు నగదు రహిత సదుపాయాన్ని పొందవచ్చు మరియు అపరిమిత టెలి వ్యక్తిగత సంప్రదింవులు మరియు డయాగ్నోస్టిక్స్ మరియు మందులపై 50% వరకు తగ్గింవుతో పాటు ఉచిత ఇంటి నమూనా సేకరణలను ఆస్వాదించవచ్చు.
దీనిపై హెచ్డిఎఫ్సిఎర్గోజనరల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ మరియు చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పార్థనిల్ ఘోష్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించడంలో ముఖ్యమైన వాటాదారుగా, హెచ్డిఎఫ్సిఎర్గోలో మేము వినూత్నమైన ఆఫర్ల ద్వారా కస్టమర్ల శ్రేయస్సును మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్నాము మరియు అత్యాధునిక సాంకేతికత. 2023లో ముంబైలో ప్రారంభించబడింది, మేము ఇప్పుడు మా ఆప్టిమా వెల్బీయింగ్ను మరో 7 నగరాలకు విస్తరింపజేస్తున్నాము, ఎండ్-టు-ఎండ్ క్యాష్లెస్ మోడ్తో మా ఓపిడి సబ్స్క్రిప్షన్ ప్లాన్ ఆరోగ్య బీమాను అందుబాటులోకి తీసుకురాగలదని, అందుబాటు ధరలో మరియు సౌకర్యవంతంగా ఉంటుందని నమ్ముతున్నాము. అని అన్నారు.



# ప్రజ్వల్ రేవన్నను ఎందుకు అరెస్ట్ చేయరు?

● మహిళలపై అఘాయిత్యానికి పాల్పడినోళ్లు కనిపించరా? ● అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిని దేశం దాటిస్తారా? ● కోర్టు హాల్ ముందు కవిత సంచలన కామెంట్స్

ఢిల్లీ బ్యూరో ప్రతినిధి: లిక్కర్ స్కామ్ కేసులో కోర్టుకు హాజరైన ఎమ్మెల్సీ కవిత . సంచలన కామెంట్స్ చేశారు. కోర్టు హాల్ నుంచి బయటకు వెళ్తూ ప్రజ్వల్ రేవన్న అంశంపై స్పందించారు. మహిళలపై అఘాయిత్యానికి పాల్పడిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ లాంటి వారిని విడిచిపెట్టి దేశం దాటించి.. తనలాంటి వాళ్లను అరెస్ట్ చేశారంటూ కేంద్ర ప్రభుత్వంపై కవిత ఫైర్ అయ్యారు. ఇది అన్యాయమైన చర్య అని దీన్ని ప్రజలందరూ గమనించాలని కవిత అన్నారు. వాస్తవానికి లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత కస్టడీ నేటితో ముగిసింది. దీంతో తీహార్ జైలు అధికారులు ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.
కవితకు మే 14వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడగించింది. ఇదిలాఉంటే వారం రోజుల్లోగా కవితపై చార్జీషీట్ దాఖలు చేస్తామని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు.



# నేను ముస్లింలకు వ్యతిరేకం కాదు

● ట్రిపుల్ తలాక్‌ను రద్దు వారి కోసమే ● ముస్లిం సోదరీమణులు ఆందోళనలను అన్నగా అర్థం చేసుకున్నా ● నేను నిజాయతీగా ఉన్నానని ముస్లిం సోదరీమణులు భావించారు ● ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రకరకాల అబద్ధాలు ● ప్రధాని నరేంద్ర మోడీ

ఢిల్లీ: తను ఇస్లాంను, ముస్లింలను వ్యతిరేకించనని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల సమరం వాడీవేడిగా జరుగుతోన్న తరుణంలో ఓ జాతీయ మీడియాతో మాట్లాడిన ఆయన ఈవిధంగా స్పందించారు. అది మా విధానం కాదు. నెహ్రూ కాలం నుంచే వారు (విపక్షాలను ఉద్దేశించి) ఈ కథనాలు ప్రచారం చేస్తున్నారు. ముస్లిం వ్యతిరేకులు అంటూ మాపై ఆరోపణలు చేస్తున్నారు. దానినుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. మమ్మల్ని వ్యతిరేకులుగా చూపించి.. తాము వారికి స్నేహితులమంటూ కపట ప్రేమను ప్రదర్శిస్తారు. కానీ ముస్లిం సమాజం చైతన్యవంతంగా మారింది. ట్రిపుల్ తలాక్ రద్దు చేసినప్పుడు వారి ఆందోళనపై నేను నిజాయతీగా ఉన్నానని ముస్లిం సోదరీమణులు భావించారు. ఆయుష్మాన్ కార్డులు ఇచ్చినప్పుడు, కొవిడ్ వ్యాక్సిన్లు అందుబాటులోకి తెచ్చినప్పుడు వారు అలాగే భావించారు.
నేను ఎవరిపైనా వివక్ష చూపడం లేదని వారు అర్థం చేసుకున్నారు. విపక్షాలు అబద్ధాలు బయటపడ్డాయి. అదే వారి బాధ. అందుకే తప్పుదోవ పట్టించేందుకు రకరకాల అబద్ధాలు చెప్తూనే ఉంటారు అని మోదీ విపక్షాలపై విరుచుకుపడ్డారు. కొద్దిరోజుల క్రితం ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపద అంతా మైనార్టీలైన ముస్లింలకు పంచుతుందని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆమేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు అని విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల్లో లబ్ధి కోసం ఒక వర్గానికి వ్యతిరేకంగా ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేశారని విపక్షాలు తీవ్రంగా మండిపడ్డాయి. ఈ క్రమంలోనే మోదీ స్పందన వచ్చింది. అలాగే తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ముస్లిం వర్గానికి పిలుపునిచ్చారు.

# బెయిలిస్తే.. సీఎం విధులు నిర్వర్తించొద్దు

● కేజ్రీవాల్‌కు సుప్రీం సూచన
● తుది ఉత్తర్వులు జారీకి తీర్పు రిజర్వ్



ఢిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీంకోర్టులో ఇంకా ఊరట లభించలేదు. ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసే అంశంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం . లోక్‌సభ ఎన్నికల వేళ ఓ పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఒకవేళ బెయిల్ మంజూరు చేస్తే ముఖ్యమంత్రిగా అధికారిక బాధ్యతలు నిర్వర్తించొద్దని సూచించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. మరోవైపు, ఈ కేసులో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు మే 20వ తేదీ వరకు పొడిగించింది. ఈ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే, దీనిపై విచారణకు సమయం పట్టే అవకాశం ఉన్నందున.. మధ్యంతర బెయిల్ పిటిషన్పై అత్యున్నత న్యాయస్థానం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది అసాధారణ పరిస్థితి. అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు ఎన్నుకున్న ఓ ముఖ్యమంత్రి. తరచూ నేరాలు చేసే వ్యక్తి కాదు. లోక్‌సభ ఎన్నికలు ఐదేళ్లకోసారి వస్తాయి. పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది అని వ్యాఖ్యానించింది. అయితే, సుప్రీం అభిప్రాయాన్ని ఈడీ వ్యతిరేకించింది. సీఎం అయినంత మాత్రాన ఈ కేసును ప్రత్యేకంగా పరిగణించకూడదు. కేసుల్లో రాజకీయ నాయకులకు మినహాయింపులు ఉండకూడదు. ఇప్పుడు బెయిల్ మంజూరు చేస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ఇక, ఈ కేసులో కేజ్రీవాల్ దర్యాప్తునకు సహకరించలేదు. 9 సమన్లను పట్టించుకోలేదు. అందుకే అరెస్టు చేయాల్సి వచ్చింది అని దర్యాప్తు సంస్థ కోర్టుకు తెలిపింది. అనంతరం ధర్మాసనం స్పందిస్తూ.. ఒకవేళ ఈ కేసులో మీకు బెయిల్ మంజూరు చేస్తే అధికారిక విధులు నిర్వర్తించేందుకు మేం అనుమతించబోం. అలా చేస్తే ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటుంది. బెయిల్పై విడుదలైతే ఫైళ్లపై సంతకాలు చేయొద్దు అని తెలిపింది. దీనికి కేజ్రీవాల్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ.. సీఎం ఎలాంటి పత్రాలపై సంతకాలు చేయరని, అయితే ఆ కారణంతో లెఫ్టినెంట్ గవర్నర్ వాటిని తిరస్కరించకుండా చూడాలని కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. మధ్యంతర బెయిల్పై తీర్పును రిజర్వ్ చేసింది. తొలుత అరెస్టుకు వ్యతిరేకంగా దాఖలు చేసిన పిటిషన్పై ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా దర్యాప్తులో జరుగుతున్న ఆలస్యంపై సుప్రీం అసహనం వ్యక్తం చేసింది. కేజ్రీవాల్ అరెస్టు ముందు నాటి కేసు ఫైళ్లను సమర్పించాలని ఈడీని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు సంస్థ వాటిని ధర్మాసనం ముందు ఉంచింది.

# రష్యా అధినేతగా ఐదోసారి

● ఘనంగా పుతిన్ ప్రమాణస్వీకారం
● గూఢచారి నుంచి అధ్యక్షుడి వరకు ఎదిగిన పుతిన్
● మరో ఆరేళ్లు దేశాధినేతగా ఆయనే



మాస్కో: ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ విజయం సాధించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. ఐదోసారి దేశ పాలనా పగ్గాలు చేపట్టారు. క్రెమ్లిన్లో నిర్వహించిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. దీంతో మరో ఆరేళ్లు (2030 వరకు) దేశాధినేతగా ఆయన కొనసాగనున్నారు. రష్యా అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమం అక్కడి అధ్యక్ష భవనం క్రెమ్లిన్లో ఘనంగా కొనసాగింది. ఎరుపు రంగులో ఉన్న రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన పుతిన్..దాన్ని పరిరక్షిస్తానన్నారు.
దీంతో 24 ఏళ్లుగా రష్యా అధినేతగా కొనసాగుతోన్న ఆయన.. ఆధునిక రష్యాను అత్యధిక కాలం పాలించిన స్టాలిన్ రికార్డును తిరగరాయనున్నారు. ప్రచ్ఛన్నయుద్ధం ముగిసే సమయంలో జర్మనీలో సోవియట్ గూఢచారిగా ఉన్న పుతిన్, దేశాధ్యక్షుడిగా ఎదగడమే కాకుండా సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగిన వ్యక్తిగా నిలవనున్నారు. 1999లో బోరిస్ ఎల్సిన్ రష్యా అధ్యక్ష పదవికి రాజీనామా చేశాక తాత్కాలిక అధ్యక్షుడిగా పుతిన్ నియమితులయ్యారు. 2000 సంవత్సర ఎన్నికల్లో అధికారికంగా దేశాధ్యక్షుడయ్యారు. రాజ్యాంగం ప్రకారం రెండుసార్లు మాత్రమే ఉన్నత పదవిని నిర్వహించవలసి ఉన్నా, దాన్ని సవరించి మరో రెండుసార్లు అధ్యక్షుడయ్యారు. ప్రస్తుతం అయిదోసారి పదవీ నిర్వహణను చేపట్టిన ఆయన.. 2030 వరకు అధినేతగా కొనసాగనున్నారు. ఆ తర్వాత మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకూ పుతిన్ అర్హుడు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో పలుచోట్ల మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడుతున్న నగరవాసులకు వరుణిడి రాక ఉపశమనం కలిగించింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో వేసవి తాపం నుంచి ప్రజలకు ఊరట కలిగింది. దాదాపు గంట సేపు వర్షం కురవడంతో రహదారులు జలమయం కాగా, డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. పలు చోట్ల ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. సికింద్రాబాద్, మారేడుపల్లి, చిలకలగూడ, బోయిన్పల్లి, ఆల్వాల్, ప్యారడైజ్, ప్యాట్నీ, ఎల్బీనగర్, కాప్రా, సుచిత్ర జీడిమెట్ల, మలక్పేట, ఎర్రగడ్డ, అమీర్పేట, యూసఫ్గూడ, ముషీరాబాద్, చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లపైకి వరదనీరు చేరింది. మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్లో రోడ్లపై భారీగా వర్షం నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. రాయదుర్గం బయోడైవర్సిటీ నుంచి ఐకియా వరకు, ఖాజాగూడ చౌరస్తా నుంచి డీపీఎస్ వరకు వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఐటీ కారిడార్లో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలు చోట్ల చెట్లు విరిగి పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం, ఈదురు గాలుల వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తెలంగాణలోని పలు జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉమ్మడి కరీంనగర్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు జిల్లాలో పలు చోట్ల ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానుకొండూర్, హుజూరాబాద్, పెద్దపల్లి, మల్యాల, పెగడపల్లి, వేములవాడలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, మంగపేట, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, తాడ్వాయి మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది.

**కరీంనగర్లో కూలిన టెంట్లు.. సీఎం సభ వాయిదా**

సీఎం రేవంతడ్డి పాల్గొనాల్సిన కాంగ్రెస్ జనజాతర సభకోసం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టెంట్లు కుప్పకూలాయి. ఈదురుగాలుల ధాటికి కుర్చీలు చెల్లాచెదురయ్యాయి. ఆ సమయంలో టెంట్ల కింద కార్యకర్తలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

# ఇజ్రాయెల్ ఆధీనంలో రఫా క్రాసింగ్

● కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకారం
● అయినా దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్



జెరూసలెం: గాజా లో కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకారం తెలిపినప్పటికీ.. ఇజ్రాయెల్ తమ రఫా ఆపరేషన్ను కొనసాగిస్తూనే ఉంది. ఈ పట్టణంలోకి యుద్ధ ట్యాంకలతో అడుగుపెట్టిన ఐడీఎఫ్ దళాలు.. తాజాగా గాజా వైపున ఉన్న రఫా సరిహద్దు క్రాసింగ్ ను ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈ మేరకు ఇజ్రాయెల్ మిలిటరీ మంగళవారం వెల్లడించింది. సోమవారం రాత్ర నుంచి తూర్పు రఫాలోని పలు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ లక్షిత దాడులు ప్రారంభించింది. ఇందులో 20 మంది హమాస్ మిలిటెంట్లు మరణించినట్లు తెలిపింది. ఈ ఆపరేషన్లో మూడు సొరంగ ప్రాంతాలను కూడా గుర్తించినట్లు పేర్కొంది. అర్ధరాత్రి దాటి తర్వాత గాజా వైపున ఉన్న రఫా క్రాసింగ్ను నియంత్రణలోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఇక్కడ ఐడీఎఫ్ ట్యాంకులు పెద్ద ఎత్తున మోహరించాయి. ఈ క్రాసింగ్ వద్ద ఇజ్రాయెల్ జెండా ఎగురుతున్న దృశ్యాలు మీడియాలో కన్పించాయి. అయితే, దీనిపై స్పందించేందుకు ఐడీఎఫ్ నిరాకరించింది. ప్రస్తుతం ఈ క్రాసింగ్ వద్ద సేవలన్నీ నిలిచిపోయాయని పాలస్తీనా క్రాసింగ్స్ అథారిటీ ప్రతినిధి వేల్ అబు ఒమర్ తెలిపారు. నిరంతరం బాంబులు పడుతున్నాయని, దీంతో సిబ్బంది ఇక్కడి నుంచి పారిపోవాల్సి వచ్చిందని అన్నారు. ఈ రఫా క్రాసింగ్.. గాజా, ఈజిప్టు సరిహద్దుల్లో ఉంటుంది. గతేడాది గాజా స్ట్రిప్పై ఇజ్రాయెల్ దాడులు మొదలుపెట్టిన నేపథ్యంలో ఈజిప్టు దీన్ని మూసివేసింది. అనంతరం అంతర్జాతీయంగా వచ్చిన అభ్యర్థనలతో మానవతా సాయం అందించడం కోసం దీన్ని తెరిచారు. అప్పటి నుంచి ఈ క్రాసింగ్ ద్వారా గాజాలో చిక్కుకున్నవారి మానవతా సాయాన్ని పంపించారు. అనేక మంది పాలస్తీనా వాసులు, ఇతర విదేశీయులు కూడా ఈ మార్గం నుంచి గాజాను వీడారు. ఇదిలా ఉండగా.. గాజాలో 40 రోజుల కాల్పుల విరమణ.. 33 మంది బందీల విడుదల.. ప్రతిగా భారీస్థాయిలో పాలస్తీనా ఖైదీల విడుదల ప్రతిపాదనకు హమాస్ సోమవారం అంగీకరించింది. అయితే, ఈ ప్రతిపాదన తమ డిమాండ్లకు అనుగుణంగా లేదని, రఫాపై దాడి కొనసాగిస్తామని టెల్ అవీవ్ ఉద్ఘాటించింది.

# మల్కాజ్‌గిరిలో ఈటల గెలుపు తథ్యం

**ప్రముఖ విద్యావేత్త, బీసీ సంఘం నాయకులు ఓరుగంటి వెంకటేష్ యాదవ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించడం తద్యమని ప్రముఖ బీసీ సంఘం నాయకులు, లాస్య ఇన్ఫో టెక్ అధినేత ఓరుగంటి వెంకటేష్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా సికింద్రాబాద్ లోక్‌సభ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేంద్ర మంత్రి, తెలంగాణ బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి రెండోసారి వరుసగా విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు. ఇటీవల బిజెపి పార్టీ తెలంగాణ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సమక్షంలో మల్కాజ్గిరి లోక్‌సభ బిజెపి అభ్యర్థి మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఆశీస్సులతో బిజెపిలో చేరిన సందర్భంగా ఓరుగంటి వెంకటేష్ యాదవ్ మాట్లాడారు. ఉత్తర మేడ్చల్ అభివృద్ధి లక్ష్యంగా తాను బిజెపి పార్టీలో చేరానని ఈ సందర్భంగా ఆయన మీడియాకి వెల్లడించారు. మల్కాజిగిరి లోక్‌సభ ఎంపీగా ఈటెల రాజేందర్ విజయం సాధిస్తే మేడ్చల్ లో ఐటి పార్క్ పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు కృషి చేస్తామని, అందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. గత కొన్నేళ్లుగా మేడ్చల్ లో ఐటీ పార్క్ ఏర్పాటు కోసం ఎంతో శ్రమ పడితే ఇప్పుడు కొలిక్కి వచ్చిందని ఆయన అన్నారు. ఈ విషయంలో గతంలో ఎంతోమంది నేతలను కలిసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని ఓరుగంటి వాపోయారు.
ఈటల రాజేందర్ కు ఉన్న విజన్, దూరదృష్టి, మేడ్చల్ ల్లో ఐటి పార్క్ ఏర్పాటుకు తన చిరకాల కోరిక అయిన ఐటి పార్కు మరియు మేడ్చల్ మెట్రో రైలు ఏర్పాటు ఈటెల రాజేందర్ తో సహకారం పూర్తి చేస్తామన్న ఆశాభావంతోటే బిజెపి పార్టీలో చేరానని ఈ సందర్భంగా వివరించారు. మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతున్నారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించాయని, మౌలిక సదుపాయాలు, విద్యుత్ ఉత్పాదన మరియు ఇతర సదుపాయాలు పెరిగాయని, విద్యుత్ ఉత్పాదకత లభించిందని, అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడ్డాయని, దౌత్య సంబంధాలు మెరుగుపడ్డాయని, రక్షణ రంగంలో ప్రతిష్ట స్థితికి భారత్ చేరిందని, శక్తివంతమైన దేశంగా భారత్ పెరిగిందని, మోడీ ఖ్యాతిని, భారత దేశ కీర్తిని ప్రపంచ దేశాలు గుర్తించాయని ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేష్ యాదవ్ కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అమలు వల్ల భారత్ ఇంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందంటే, దానికి కారణం మోడీ. 10 సంవత్సరముల కిందట మొదలుపెట్టిన స్కిల్ ఇండియా ప్రోగ్రాం వలన ఈరోజు భారతదేశంలో నాలుగు కోట్ల యువకులు శిక్షణ పొంది, వివిధ రంగంలో ఉద్యోగాలు చేస్తూ భారతదేశాన్ని స్కిల్డ్ ఇండియాగా రూపాంతరం చెందిందని అభినందించారు. ఈ స్కిల్ ఇండియా పోగ్రామ్ వలన ప్రైవేట్ కంపెనీలకు కావలసిన యువతి, యువకులు సులభంగా అందుబాటులో ప్రతి చోట ఉన్నారని, భారత ప్రభుత్వం మోడీ నాయకత్వంలో కొన్ని కఠినమైన స్థిరమైన నిర్ణయాలు తీసుకోవడం వలన, దీర్ఘకాలిక సమస్యలు, ఇబ్బందులు తొలగి శాశ్విత పరిష్కారం దేశంగా భారతదేశం ప్రయాణం చేస్తుందని, ఇలాంటి నిర్ణయాలు ఇంకా తీసుకుంటే భారతదేశం అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఓరుగంటి వెంకటేష్ యాదవ్ అన్నారు. మల్కాజ్గిరి ఎంపీలుగా గతంలో పనిచేసిన కాంగ్రెస్, టిడిపి ఎంపీలు రేవంత్ రెడ్డి మల్లారెడ్డిలు ఉన్నప్పుడు మేడ్చల్ కు చేసింది ఏమీ లేదని వెంకటేష్ ధ్వజమెత్తారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీకి చెందిన అభ్యర్థి మల్కాజ్గిరి ఎంపీగా గెలుపొందితే అభివృద్ధి సుస్థిరమవుతుందని, గతంలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన ఈటల ఎంతో అనుభవజ్ఞులని, అభివృద్ధిని చేసి చూపిస్తారన్న ఆశాభావాన్ని ఓరుగంటి వెంకటేష్ యాదవ్ వ్యక్తపరిచారు.

# బీసీ హక్కులను కాలరాసిన చరిత్ర కాంగ్రెస్‌ది

● రిజర్వేషన్లపై బహిరంగ చర్చకు సిద్ధం ● రిజర్వేషన్లు పెంచడమే కానీ తొలగించడం ఉండదు ● బీసీలలో రాజకీయ చైతన్యం పెరగాలి ● బీసీలంతా ఏకమైతేనే రాజ్యాధికారం ● బీసీ జర్నలిస్టులు సోషల్ మీడియా వారియర్లుగా మారాలి ● మోడీ హయాంలో అన్ని రంగాల్లో బీసీలకు అవకాశాలు ● విద్య, కేంద్రీయ విద్యాలయాలయాల్లో బీసీలకు రిజర్వేషన్లు ● రాజ్యాధికారం చేపట్టేందుకు జర్నలిస్టులు కృషి చేయాలి ● రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి ప్రకటించిన ఘనత బిజెపిదే ● పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు సీట్లు ఇచ్చిన ఘనత బిజెపిదే ● బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ ● బిజెపి ఓబిసి మోర్చ నాయకురాలు నాగ పరిమళ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీల హక్కుల ను కాల రాసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని, బీసీ రిజర్వేషన్లపై బహిరంగ చర్చకు సిద్ధమని రాజ్యసభ సభ్యులు బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని హోటల్ సెంట్రల్ కోర్టులో బీసీ జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం బీసీ జర్నలిస్టులు సోషల్ మీడియా వారియర్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అగ్రకులాల చేతిలో మీడియా సంస్థలు ఉన్నప్పటికీ పనిచేస్తున్నది బీసీ జర్నలిస్ట్ లేనని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని, ఇందులో భాగంగా కాకా కలేకర్ కమిషన్ వేస్తే దానిని కనుమరుగు చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం తర్వాత సూచించిన నేపథ్యంలో నెహ్రూ మూలంగా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు రాలేకపోయాయని అన్నారు. బీసీలు కేవలం ఎవరి కులాలకు వారు కాకుండా బీసీ కులాలు అందరూ ఏకమై బీసీలుగా ముందుకు సాగితే బీసీలు రాజ్యాధికార దిశగా అడుగులు వేయవచ్చన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ హాయంలో రిజర్వేషన్లు పెంచడమే తప్ప తొలగించడం అనేది ఉండదన్నారు.
దేశంలో 2014లో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో 27 మంది ఓబీసీల కేంద్ర మంత్రులుగా అవకాశం ఇచ్చారన్నారు. మూడోసారి ఎన్డీఏ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు తొలగిస్తారని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో 34 శాతం నుండి 18 శాతానికి బీసీ రిజర్వేషన్ తగ్గించాలని విమర్శించారు. కెసిఆర్ సీఎం గా ఉన్న సమయంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బహిర్గతం చేయలేదని ప్రశ్నించారు. బిజెపి ఓబీసీ సెల్ నాయకురాలు నాగ పరిమళ మాట్లాడుతూ దేశంలో 97 శాతం మీడియా సంస్థలు అగ్రకులాల చేతిలోనే ఉన్నాయని బీసీ రాజకీయ నేతలకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని కేవలం మూడు శాతమే అందిస్తున్నాయని ఇది దురదృష్టకర పరిణామన్నారు.
బీసీ జర్నలిస్టులు ఏకమై ఎక్కడికక్కడ సోషల్ మీడియా ద్వారా సమాజంలో అత్యధిక శాతం ఉన్న బీసీల పక్షాన ముందు వరుసలో ఉండి పోరాటాన్ని కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీసీలకు మోసం చేసే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్టు శిల్వేరి శ్రీశైలం మాట్లాడుతూ బుద్ధి జీవులైన జర్నలిస్టులు అందరికమై బీసీ రాజ్యాధికార దిశగా కార్యచరణ రూపొందించాలని సూచించారు. బీసీ జర్నలిస్టుల వాదం గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరిని ఆలోచించే విధంగా కార్యచరణ రూపొందించి భవిష్యత్తులో బీసీ జర్నలిస్టులు పెద్దన్న పాత్ర పోషిస్తేనే బీసీల రాజ్యాధికారం సాధ్యమన్నారు. స్వాగత ఉపన్యాసం సీనియర్ జర్నలిస్ట్ విద్య వెంకట్ చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ అనాదిగా అగ్రకులాల నేతలు అందరూ ఏకమై ఎదుగుతున్న బీసీ నాయకులను అణగదొక్కే ధోరణి మొదటి నుండి వస్తుందని అన్నారు. బీసీ జర్నలిస్టులు అందరి ఏకమై అగ్రకుల నాయకుల ఆధిపత్యాన్ని తగ్గించి, బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని జర్నలిస్టులను కోరారు. కాళోజి టీవీ సీఈవో దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ప్రభుత్వమే మారిందని వెలమ దొర ప్రభుత్వం పోయి రెడ్డి అధికారంలోకి వచ్చారని ద్వారా బీసీలకు న్యాయం జరగదని అన్నారు. రాజకీయపరంగా పదవులతో పాటు ఇతర కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో సైతం అగ్రకులాలకు అగ్ర తాంబూలం వేశారన్నారు. సీనియర్ జర్నలిస్ట్ సతీష్ కమల్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం రావాలంటే రాజకీయ ఒత్తిడి తీసుకొచ్చే మరో ఉద్యమం జరగాలని తద్వారా అనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న బుద్ధి జీవులుగా కొనసాగుతున్న బీసీ జర్నలిస్టులు అందరమేకమై బిసి రాజ్యాధికార దిశగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ బీసీలలో రాజకీయ చైతన్యం లేకపోవడం మూలంగానే ఇంకా అగ్రకులాల చేతిలో అధికారం ఉంటుందని బీసీలంతా ఏకమై రాజ్యాధికార దిశగా పోరాటం చేసి బీసీ రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గోపి యాదవ్, కోట్ల చంద్రకాంత్, సతీష్ ముదిరాజ్, తేళ్ల హరికృష్ణ, కార్టూనిస్ట్ నారు తదితరులు పాల్గొన్నారు.

# సెటిలర్స్ ఇలాకలో కాంగ్రెస్ ఫోకస్

**పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం శేరి సతీష్ రెడ్డి విశ్వ ప్రయత్నం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రతిష్టాత్మక రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు గెలిపించుకునేందుకు కృషి చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. కూకట్పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన శేరి సతీష్ రెడ్డి ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ప్రజల నుండి అణువ్య స్పందన లభిస్తుంది. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు కరెంట్ బిల్లు ఉచితంగా ఇవ్వడం, ఐదు లక్షల నుండి పది లక్షలకు రాజీవ్ ఆరోగ్యశ్రీని పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించడం తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే నోటిఫికేషన్లు వేయడం లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీకి ప్లస్సుగా కనిపిస్తున్నాయి. సునీత మహేందర్ రెడ్డి కి దగ్గర బంధుగా ఉన్నటువంటి శేరి సతీష్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా సెటిలర్స్ అధికంగా నివాసముండే కూకట్ పల్లి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభించి ఇంటింటికి ప్రచారాన్ని చేపడుతున్నారు.

# పాణ్యం సిమెంట్ పరిశ్రమకు పునరుజ్జీవం : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన



బేతంచెర్ల, నంద్యాల జిల్లా సూర్య బ్యూరో ప్రతినిధి : బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ లో పాణ్యం సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణకు పడ్డ కష్టం అంతా ఇంతా కాదని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, ప్రతిపాదనలు ఇచ్చి, పరిశ్రమ ప్రభావం, చరిత్ర తెలిపి..రాష్ట్ర విద్యుత్, మైనింగ్, వాణిజ్య పన్నుల శాఖలతో సమన్వయం చేసుకుని కష్టపడి పరిశ్రమను గాడిన పెట్టామన్నారు. పరిశ్రమను మూయించడానికి అడుగడుగునా ఆర్టీఐ చట్టం ద్వారా అనుమతులు లేవంటూ అడ్డం తగిలారన్నారు. మర్రి రమణ అనే తెలుగుదేశం పార్టీ మనిషి పరిశ్రమ తెరవకుండా ఆటంకాలు సృష్టించి ఫ్యాక్టరీ మూసివేతకు ప్రయత్నించారన్నారు. ఇప్పుడు టీడీపీ వాళ్లు వచ్చి పరిశ్రమలో ఉద్యోగాలిస్తామని చెప్పి ఓట్లు అడగడం సిగ్గుచేటన్నారు. పరిశ్రమ మూయించాలనుకున్న వాళ్లు ఉద్యోగాలిస్తామనడం విడ్డూరమన్నారు. కోర్టులు, కేసులు, అనుమతులు అడ్డుపడుతున్నా ప్రజలకిచ్చిన మాట కోసం నిద్రలేని రాతలు గడిపానన్నారు. వలసవెళ్లిన సిమెంట్ నగర్ ప్రజలు పరిశ్రమ పునరుద్ధరణ అనంతరం సొంత ఊళ్లకు చేరడం..ఆ గ్రామానికి పున:వైభవం రావడంతో తన కష్టం మరచిపోయానన్నారు. ప్రస్తుతం 80వేల టన్నుల సామర్థ్యంతో ఫ్యాక్టరీ నడుస్తుందని..త్వరలోనే 3 లక్షల టన్నులకు సామర్థ్యం పెంచి మరిన్ని ఉద్యోగవకాశాలందిస్తామన్నారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమం అందించడం కోసం వివిధ పథకాల కింద రూ.27 కోట్లు ఖర్చు పెట్టామన్నారు.సిమెంట్ నగర్ ఎన్నికల ప్రచారంలో మంత్రి బుగ్గనతో పాటు మహిళలు భాగస్వామ్యమయ్యారు. బుగ్గానపల్లెలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి ప్రదాత బుగ్గన అంటూ నినాదాలు చేస్తూ గజమాలతో గ్రామ ప్రజలు మంత్రి బుగ్గనను సత్కరించారు. గ్రామ ప్రజలు మంత్రికి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. బుగ్గానిపల్లె తండా యువత గోరుమా నుకొండలో నెలకొల్పిన విద్యాలయాల్లో చక్కగా చదువుకోవాలన్నారు.




# సబ్సిడీలు నిలిపేస్తారా?

- నగదును లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండా ఈసీ ఆదేశాలు
- రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, విద్యా దీవెన నిధుల విడుదలకు సిఎస్ వినతి
- తిరస్కరించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్
- హైకోర్టును ఆశ్రయించిన పలువురు లబ్ధిదారులు
- అత్యవసర పిటిషన్‌పై ధర్మాసనం విచారణ
- పోలింగ్ ముగిసిన తరువాత ఇవ్వాలని సీఈసీ ఆదేశించిందన్న ఎస్ఈసీ
- మార్చిలోనే సీఎం జగన్ బటన్లు నొక్కినా నేటికీ అందలేదని ఆరోపణలు

అమరావతి... పథకాల నగదును లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయకుండా ఈసీ ఆదేశాలివ్వడంపై కొంత మంది లబ్దిదారులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఇన్ పుట్ సబ్సిడీ నిధుల పంపిణీ నిలిపివేతపై ఏపీ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలైంది. దీనిపై నేడు హైకోర్టు విచారణ చేపట్టింది. నిధుల విడుదల నిలిపివేస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని సమీక్షించాలంటూ పిటిషనర్ కోరారు. ప్రభుత్వం వినతి ఇస్తే పునఃపరిశీలన చేస్తామని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. అందుకు ఏజీ స్పందిస్తూ... ప్రభుత్వం తరఫున వినతి ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం మే 9కి వాయిదా వేసింది. తుపాను, కరవు వంటి విపత్తుల కారణంగా పంటలు నష్ట పోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, విద్యా దీవెన పథకం నిధుల విడుదలకు అనుమతించాలని ఏపీ సీఎస్ చేసిన విజ్ఞాపనలను ఈసీ తోసిపుచ్చింది. ఇవి కొత్త పథకాలు కావని, ఇప్పటికే అమల్లో ఉన్నాయని ఏపీ ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియ ముగిశాకే నిధులు విడుదల చేసుకోవాలని ఎన్నికల సంఘం తేల్చి చెప్పింది. ఈ వివాదం ఏపీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వెల్లడించారు. పోలింగ్ ముగిసిన తరువాత ఇవ్వాలని ఆదేశించిందని పేర్కొన్నారు. డీబీటీ విధానం ద్వారా పలు పథకాల లబ్దిదారులకు చెల్లింపులు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం ఈసీకి లేఖ రాసింది. ఈ పథకాలన్నీ గత ఐదేళ్ల నుంచి అమల్లో ఉన్నవేనని.. కొత్త పథకాలు కావని పేర్కొంది. అమల్లో ఉన్న సంక్షేమ పథకాలు కాబట్టి నిధుల విడుదలకు అంగీకరించాలని కోరింది. అయితే, ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అభ్యర్థనను ఈసీ తోసిపుచ్చింది. అయితే ఈ పథకాలకు నిధులు ఎప్పుడో ఇవ్వాల్సి ఉంది. మార్చిలోనే సీఎం జగన్ బహిరంగసభ పెట్టి బటన్లు నొక్కిన చేయూత పథకం నిధులు. ఫీజు రీఎంబర్స్ మెంట్ తో పాటు రైతులకు ఇవ్వాల్సిన ఇన్ పుట్ సబ్సిడీ కూడా జమ కావాల్సి ఉంది. కానీ ఇంత కాలం పంపిణీ చేయలేదు. ఇప్పుడు ఎన్నికలకు ముందు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తామని అడుగుతోంది. ఇంకా వారం రోజుల ముందు పోలింగ్ ఉన్నందున ఇప్పుడు అత్యవసరంగా నగదు జమ చేయాల్సిన అవసరం లేదని.. అలా చేస్తే ఓటర్లను ప్రభావితం చేసినట్లు అవుతుందని విపక్షాలు అంటున్నాయి. ఇన్ని రోజులు ఆగిన ప్రభుత్వం పోలింగ్ ముగిసిన తర్వాత నిధులు అకౌంట్లలో జమ చేయవచ్చు కదా అని ప్రశ్నిస్తున్నాయి.

## ఏపీలో రేపు పిడుగులతో
# కూడిన భారీ వర్షాలు



అమరావతి. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపీలో వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శ్రీకాకుళం, నెల్లూరు, బాపట్ల, అల్లూరి, చిత్తూరు, పల్నాడు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో రేపు అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. సత్యసాయి, విజయనగరం, ప్రకాశం, మన్యం, కాకినాడ, వైఎస్సార్ కడప, అనకా పల్లి, అనంతపురం, విశాఖ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అన్నారు. ఉరుములతో కూడి వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలు, రైతులు, పశువుల కాపరులు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని రోణంకి కూర్మనాథ్ వివరిం చారు. కాగా, ఇవాళ ఏపీలో పలు చోట్ల వర్షాలు కురిశాయని వెల్లడించారు. సాయంత్రం 6 గంటల సమయానికి తూర్పు గోదావరి జిల్లా వేమగిరిలో 124.5 మిల్లీమీటర్లు, కోనసీమ జిల్లా మండపేటలో 120.5, రాజమండ్రలో 92, కోనసీమ జిల్లా తాటపూడిలో 75.5, ఏలూ రు జిల్లా నూజివీడులో 73.5, కృష్ణా జిల్లా మచిలీపట్నంలో 73 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు కూర్మనాథ్ తెలిపారు.

# ఓటమి భయంతో జగన్‌లో తీవ్రమైన ఫ్రస్టేషన్

- అధికారం కోసం నాడు జగన్ ముద్దులు...నేడు గుద్దులు
- పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలన్నీ బాదుడే బాదుడు
- సంపదంతా తన వద్దే ఉండాలనే భావనలో జగన్
- పెద్దిరెడ్డిని రాజకీయంగా భూ స్థాపితం చేసి కొవ్వు కరిగిస్తా
- జగన్ మద్యం దందాలో నీ వాటా ఎంత పెద్దిరెడ్డి.?
- అవినీతి సొమ్మును జూన్ 4 తర్వాత కక్కిస్తా
- ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడతా...అండగా ఉంటా కుప్పంతో సమానంగా పుంగనూరును అభివృద్ధి చేస్తా
- పుంగనూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



పుంగనూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి అధికారం కోసం జగన్ నాడు ముద్దులు పెట్టి...ముఖ్యమంత్రి అయ్యాక జనాన్ని పిడిగుద్దులు గుద్దుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు అన్నీ బాదుడే బాదుడు అన్నారు. పుంగనూరు ప్రజాగళం మంగళవారం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....మేం పొత్తు పెట్టుకుని వాస్తవాలు చెబుతున్నాం. కానీ గతంలో జగన్ చీకటి ఒప్పందం చేసుకున్నాడు. రాష్ట్రం కోసం పెట్టుకున్న పొత్తు మంచిదా, చీకటి ఒప్పందం చేసుకోవడం మంచిదా? కేసుల కోసమే జగన్ ఒప్పందం చేసుకున్నావు...మేం రాష్ట్ర ప్రయోజనాల కోసం, అభివృద్ధితో పాటు సంక్షేమం కోసం పొత్తు పెట్టుకున్నాం.

**జగన్ ఫ్రస్టేషన్ లో ఉన్నాడు**

పెద్దిరెడ్డి రకం అయితే...ఇంకో రకం సైకో జగన్. జగన్ తీవ్రమైన ఫ్రస్టేషన్ లో ఉన్నాడు. ఒకసారి తండ్రిలేని బిడ్డను అన్నాడు...రెండో సారి ముద్దులు పెట్టి ముఖ్యమంత్రి అయ్యాడు. అధికారంలోకి వచ్చాక మద్యం ధరలు పెంచేశాడు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఆస్తి పన్నును ఇష్టానుసారంగా పెంచాడు. ఆఖరికి ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేశాడు ఈ చెత్త ముఖ్యమంత్రి జగన్. 2019లో కోడికత్తి డ్రామా ఆడాడు. ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడుతున్నాడు. దెబ్బ తగులుతుంది కానీ రాయిమాత్రం కనబడదు. డ్రామాలతో ఎన్ని రోజులు, ఎంతమందిని మోసం చేస్తావు? నార్సీ విధానం తీసుకుని హిట్లర్ లాగా అవ్వాలనుకుంటున్నాడు. ఉత్తర కొరియాలో కిమ్ ఉన్నాడు..జగన్ కిమ్ కు బ్రదర్. కిమ్ కు ఎవరూ ఆనందంగా ఉండకూడదు...ఎవరి దగ్గరా డబ్బుండకూడదు. సంపదంతా అతని దగ్గరే ఉండాలి. జగన్ ఇప్పుడు క్లాస్ వార్ అంటున్నాడు.. క్లాస్ వార్ కాదు జగన్ ...ఇది క్యాష్ వార్. ప్రభుత్వ ఖజానాలో ఉండాల్సిన డబ్బంతా జగన్ దగ్గర, పెద్దిరెడ్డి దగ్గరే ఉంది. జూన్ 4 తర్వాత ఆ డబ్బంతా కక్కించి పేదలకు పంచుతా.

**పుంగనూరు ప్రజలకు నేడు స్వాతంత్ర్యం వచ్చింది**

ప్రజాగళం సభకు వచ్చిన ఈ జన ప్రభంజనంతో పుంగనూరు దద్దరిల్లింది. పుంగనూరు ప్రజలకు ఈ రోజే స్వాతంత్ర్యం వచ్చింది...రాబోయే రోజులు అన్నీ మంచిరోజులే. రాష్ట్రంలో, పుంగనూరులో గెలిచేది మనమే. ఇక్కడ పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేసే సరైన మొగుడు మన చల్లా బాబు. చల్లా బాబు ఓ బుల్లెట్ లాగా దూసుకెళతారు. రామచంద్రరెడ్డీ మిడిసిపడుతున్నావు. అసలు నీకు....కిరణ్ కుమార్ రెడ్డికి పోలిక ఉందా? నల్లారి కుటుంబానికి ఒక రాజకీయ చరిత్ర ఉంది. ఆయన తండ్రి రాజకీయ నాయకుడు. ఈ జిల్లా నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు ఉంటే...ఒకటి నేను, రెండో వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి. అని అన్నారు.

**పెద్దిరెడ్డి కొవ్వు కరిగిస్తా**

పాపాల పెద్దిరెడ్డీ... నువ్వు మంత్రివి, నీ కొడుకు మిథున్ రెడ్డి ఎంపీ, నీ తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి తంబళ్లపల్లె ఎమ్మెల్యే. ప్రజలు, మేము నీకు బానిసలం అనుకుంటున్నావా? బాగా కొవ్వెక్కిపోయింది. పొగరుబోతు ఆంబోతుగా తయారయ్యాడు. ప్రజలే పెద్దిరెడ్డి కొమ్ములు విరచాలి. పెద్దిరెడ్డి రెడ్డి కుటుంబం రాజకీయ ఆధిపత్యానికి గండికొట్టడానికి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చారు. రాజంపేట ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డి గెలవడం ఖాయం. దేశ ప్రధానిగా మళ్లీ మోదీ అవుతారు. పాపాల పెద్దిరెడ్డీ ఇక నీకు నిద్ర ఉండదు. ఎన్డీయే అంటే అభివృద్ధి... వైసీపీ అంటే అవినీతి అని సోమవారం నాడు మోదీ అన్నారు. అవినీతికి ఆద్యుడైన పాపాల పెద్దిరెడ్డి ఇక్కడే ఉన్నాడు.

**పాడి, మామిడి రైతులను దోచుకున్నారు**

పెద్దిరెడ్డి కుటుంబానికి బానిసలుగా బతకడం కంటే తిరుగుబాటు చేసి భూస్థాపితం చేస్తేనే అభివృద్ధి జరుగుతుంది. పెద్దిరెడ్డి మంత్రి... దోపిడీ కోసమే పెద్దిరెడ్డి మంత్రి అయ్యాడు. తన శివశక్తి డెయిరీకి పోటీగా మరో డైయిరీలను పుంగనూరుకు రానివ్వడం లేదు. పుంగనూరు ఏమైనా పెద్దిరెడ్డి కుటుంబం అబ్బ సొత్తా? రైతులు పండించే మామిడికాయల్లోనూ కమీషన్లు కొట్టేసిన దుర్మార్గుడు. ఆవులపల్లి రిజర్వాయర్ కు అసలు అనుమతులు ఉన్నాయా? ఈ ప్రాజెక్టును కాంట్రాక్టుకు తీసుకుంది తన కంపెనీ పీఎల్ఆర్. రైతుల పొట్టగొట్టి వాళ్లను ఆ ఊరి నుంచి తరిమేయాలనుకుంటున్నాడు. మంత్రులు, ఎంపీలు, కాంట్రాక్టర్లు మైనింగ్ దోచేది, ఇసుక వ్యాపారం చేసేది, మద్యం వ్యాపారం నడిపేది వీళ్లే. ఏమీ మిగల్చకుండా మొత్తం ఊడ్చేశారు.

**పుంగనూరులో అలజడి లేని రోజు**

నా సొంత నియోజకవర్గంలో కుప్పంలో గ్రానైట్ కొట్టేశారు. ఐదేళ్లలో రూ.30 వేల కోట్లు అవినీతి సొమ్ము సంపాదించాడు. విద్యుత్ శాఖా మంత్రిగానూ పెద్దిరెడ్డే ఉన్నాడు. ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయా...లేదా.? విద్యుత్ చార్జీలు పెరగడానికి ఈ పెద్దిరెడ్డి, జగన్ రెడ్డే కారణం. పుంగనూరులో దాడులు, అలజడి లేని రోజంటూ లేదు. అక్రమ కేసులు పెట్టని రోజు లేదు, అరెస్ట్ జరగని రోజు లేదు. 600 మంది కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టారు.

**ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడతా**

పుంగనూరు నియోజకవర్గంలో ముస్లింలు ఎక్కువగా ఉన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు అన్యాయం జరగలేదు. ఇప్పుడు ఎంపీగా ఉన్నంత వరకూ అన్యాయం జరగదు. పేదలకు న్యాయం చేయడంలో కిరణ్ కుమార్ రెడ్డి ముందుంటారు. కిరణ్ కుమార్ రెడ్డి అంటే నాకు గౌరవం. ఎస్సీల కోసం సబ్ ప్లాన్ తీసుకొచ్చి చట్టం చేసి అమలు చేశారు. సీఏఏ బ్రహ్మాండంగా ఉందని ఢిల్లీలో మిథున్ రెడ్డి అన్నాడు...రాష్ట్రంలో మాత్రం రాజకీయాలు చేస్తాడు. టీడీపీ జనసేన ఎన్డీయేలో చేరాక ఏదో జరిగిపోతోందని కబుర్లు చెప్తున్నారు. మైనారిటీలకు, ముస్లింలకు న్యాయం చేసింది టీడీపీనే. ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు నేను కాపాడతా. ఉర్దూను రెండో అధికార భాష చేశాను, ఉర్దూ యూనివర్సిటీ తీసుకువచ్చాను. షాదీ ఖానాలు కట్టించాం, దుల్హన్ పథకం ఇచ్చాం, రంజాన్ తోఫా ఇచ్చాం, ఇమామ్ లు, మౌజన్ లకు, మసీదులకు ఆర్థికసాయం చేశాం.

## మేనిఫెస్టోకు విశ్వసనీయత
# తీసుకొచ్చింది నేనే



విశాఖపట్నం, : అబద్ధాలకు రెక్కలుకట్టి గతంలో మేనిఫెస్టోలు ఇచ్చేవారని, తాము మాత్రం మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకువచ్చామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాత గాజువాకలో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. మీటింగ్‌కు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. మీ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలివి. గతంలో ఎప్పుడూ ఎవరూ బటన్ నొక్కలేదు. నేరుగా అక్క చెల్లెల్లకు డబ్బులిచ్చింది లేదు. 14 ఏళ్లు సీఎంగా చేసినా చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచి స్కీమ్ కూడా పేదలకు గుర్తుకు రాదు. 59 నెలల్లో 2లక్షల31 వేల ఉద్యోగాలిచ్చాం. 59 నెలల్లోనే అనూహ్య మార్పులు తీసుకువచ్చాం. 13 జిల్లాలను 26 జిల్లాలు చేశాం. ఇది అభివృద్ధి కాదా. 59 నెలల పాలనలో 17 మెడికల్ కాలేజీలు అభివృద్ధి కాదా. ఒక్క ఉత్తరాంధ్రకే నాలుగు మెడికల్ కాలేజీలు వచ్చాయి. వైస్ఆర్‌సీపీకి ఓటేస్తే పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలు ఆగిపోతాయి. దశాబ్దాల నాటి ఉద్దానం సమస్యను పరిష్కరించాం. మూడు వేల గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలు నిర్మాణంలో ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లో 400 సెల్‌టవర్లు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టు శరవేగంగా పూర్తవుతుండడానికి కారణం ఎవరు. కుల,మత ప్రాంతాలకు అతీతంగా పథకాలు అందిస్తున్నాం. ఇంటి వద్దకే పెన్షన్, రేషన్ సౌకర్యం కల్పిస్తున్నాం.నాడు-నేడు ద్వారా బడులకు కొత్త రూపం తీసుకువచ్చాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన తీసుకువచ్చాం. సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నాం. ఈజ్‌ఆఫ్ డూయింగ్‌లో ఏపీని నెంబర్‌వన్‌గా నిలిపాం. బాబు హయాంలో కంటే ఎక్కువగా మీ బిడ్డ హయాంలో లక్ష కోట్లపైబడి పెట్టుబడులు వచ్చాయి అని సీఎం జగన్ వివరించారు.

# విశాఖను ఐటి రాజధానిగా అభివృద్ధి చేస్తా

- 5కోట్లమంది ఆంధ్రులు గర్వపడేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం!
- కుటుంబ సభ్యులే నమ్మని జగన్‌ను 5 కోట్ల మంది ప్రజలెలా నమ్మాలి?
- కూల్చడం మా బ్లడ్‌లో లేదు, రుషికొండను ప్రజావసరాలకే వినియోగిస్తాం
- ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ సొమ్మంతా ఏ పందికొక్కులు తిన్నాయో చెప్పాలి
- విజయనగరం యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



విజయనగరం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించి ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నాన్ని ఐటి రాజధానిగా తీర్చిదిద్దుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయనగరం ఎంఆర్ స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన యువగళం సభలో యువనేత పాల్గొన్నారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి యాంకర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చాక మూడునెలలకే జగన్ మూడు ముక్కలాట మొదలెట్టారు. కర్నూలు న్యాయరాజధాని, ఉత్తరాంధ్రకు పరిపాలన రాజధాని, లెజిస్లేటివ్ క్యాపిటల్ గా అమరావతి అన్నారు. కర్నూలులో ఒక్క ఇటుకలేదు, అమరావతిని సర్వనాశనంచేశాడు. విశాఖ పట్నంలో ఒక్క భవనమైనా కట్టారా? రుషికొండకు గుండుకొట్టి ఒక్క వ్యక్తి బతకడానికి 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు. ఆ డబ్బుతో విజయనగరం జిల్లాలో పేదలందరికీ ఇళ్లు నిర్మించే అవకాశం ఉండేది. నిబంధనలు ఉల్లంఘించి రుషికొండలో కట్టిన ప్యాలెస్ కు కేంద్రం 200 కోట్ల పెనాల్టీ కూడా విధించింది. మొత్తం 700 కోట్లు దుర్వినియోగం చేశారు. రాష్టపతి భవనానికి కూడా అంత ఖర్చుపెట్టలేదు. కూల్చడం టిడిపి బ్లడ్ లో లేదు. చంద్రబాబుకు కట్టడమే తెలుసు, కూల్చడం తెలియదు, ఎప్పుడు నిర్మాణాలు చేయాలి, పిల్లల భవిష్యత్ మార్చాలని ఆలోచిస్తారు, బిడ్డల జీవితాలు మార్చాలని ఆలోచించేవ్యక్తి చంద్రబాబు. అధికారంలోకి వచ్చాక ముందు రుషికొండ ప్యాలెస్ లో ఏం ఉందో పరిశీలించి, దేనికి ఉపయోగించాలో నిర్ణయిస్తాం.

★ఆగిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం★

చంద్రబాబుగారు అసెంబ్లీ సాక్షిగా ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో అమరావతి రాజధాని చట్టం తెచ్చారు. అదే సభలో జగన్ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేదానికి సిద్ధంగా లేను, అమరావతికి మద్దతు తెలుపుతున్నానని చెప్పి, 30వేలఎకరాల్లో రాజధాని కట్టాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కూడా అమరావతి రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చారు. సచివాలయం, అసెంబ్లీ, రోడ్ల నిర్మాణం చేపట్టాం. 2019లో రాష్ట్రప్రజలు ఒక్క అవకాశం మాయలో పడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్రలో ఒక్క పరిశ్రమ గానీ, ఒక్కరికి ఉద్యోగం గానీ వచ్చిందా? ఎక్కడ చూసినా భూకబ్జాలు, దోపిడీలు, ఇసుక, గంజాయి, డ్రగ్స్ మాఫియాలు, హత్యలు, మానభంగాలు. పక్క రాష్ట్రాల పత్రికల్లో ప్రతిరోజూ పెట్టుబడుల వార్తలు వస్తున్నాయి. పాలనసౌలభ్యం కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నది మా విధానం. అందులో భాగంగానే అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, కర్నూలులో రెన్యువబుల్, సిమెంట్, ఉత్తరాంధ్రను ఐటికేంద్రంగా అభివృద్ధి చేయడానికి అడుగులు వేశాం. భోగాపురం విమానాశ్రయం ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని భావించి భూసేకరణ కూడా పూర్తిచేశాం. నెలలో మన ప్రభుత్వం వస్తుంది, ఆగిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం. అయిదుకోట్ల ఆంధ్రులు గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం, పక్క దేశాల్లో కూడా చెప్పుకునేలా రాజధాని నిర్మాణం చేపడతాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తాం. అన్నిజిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం. చంద్రబాబు అంటే బ్రాండ్, జగన్ అంటే జైలు, చాలామంది వెయిటింగ్ లో ఉన్నారు. మేం వచ్చాక మొదటివందరోజుల్లో పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. నేను ఐటిమంత్రిగా ఉన్నపుడు విశాఖకు పరిశ్రమలు తెచ్చాను. ఈసారి ఎక్కువ ఉద్యోగాలు కల్పించేవారికి ఇన్సెంటివ్స్ ఇస్తాం. స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం.

★కుటుంబసభ్యులే వైసిపి నేతలను నమ్మడంలేదు★

జగన్ ఒక బిల్డప్ బాబాయి, వెయ్యికోట్ల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి నువ్వే మా నమ్మకం అని బోర్డులు పెట్టారు. కుటుంబసభ్యులే ఆయనను నమ్మడం లేదు, వైసిపి నాయకులకు వారి కుటుంబసభ్యులు నమ్మడం లేదు. హత్యారాజకీయాలు చేసిన అన్నను నమ్మవద్దని చెల్లి సునీత చెప్పింది. జగన్ కు ఓటువేస్తే మా కుటుంబానికి పట్టిన గతే రాష్ట్రానికి అని చిన్నమ్మ సౌభాగమ్మ చెప్పింది, జగనన్న ఊసరవెల్లి అని చెల్లెమ్మ షర్మిల చెప్పింది, వైఎస్ విజయలక్ష్మి కూడా భయపడి అమెరికా వెళ్లిపోయింది. కుటుంబసభ్యులే నమ్మని జగన్ ను ప్రజలు ఎలా నమ్మాలి? అంబటి రాంబాబు నీచుడు, దుర్మార్గుడు అని ఆయన అల్లుడు చెప్పారు, సొంత కొడుకుకే న్యాయం చేయలేదని ముత్యాలనాయుడు కుమారుడు చెప్పాడు. ముద్రగడ గారి కూతురు మీడియా ముందు వైఎస్ జగన్ మా తండ్రిని ట్రాప్ లో పడేశారని, వాడుకుని వదిలేస్తాడని చెప్పింది. దువ్వాడ శ్రీను భార్య తన భర్తకు ఓటువేయద్దని చెప్పింది. జగన్, వైసిపి నాయకులను వారి కుటుంబసభ్యులు నమ్మడం లేదు. 5కోట్ల మంది ప్రజలు ఎలానమ్మాలి?

★జగన్ పాలనలో తొలిబాధితులు యువతీయువకులే!★

జగన్ కు ఎంటర్ ప్రెన్యూర్ అంటే తెలియదు. ఆయన సిఎం కావడంవల్లే యువత ఉద్యోగాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. 2014లో ఏపి విభజన జరిగింది. రాజధాని లేని రాష్ట్రంగా ప్రయాణం ప్రారంభించి, అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ నిర్మించాం. రాష్ట్రానికి 15లక్షల కోట్లు పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు కుదుర్చుకుని, 6లక్షల ఉద్యోగాలిచ్చాం. 2019లో ఒక్క అవకాశం మాయమాటలో పడి మోసపోయాం. జగన్ పాలనలో యువతీ యువకులే మొదటి బాధితులు, అధికారంలోకి వచ్చాక 2.3లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అన్నాడు. ఒక్క ఉద్యోగం ఇచ్చాడా? పిల్లలు కాలేజిల నుంచి బయటకువచ్చే సమయానికి ఉద్యోగాల్లేవు. ప్రతిఏటా కానిస్టేబుల్ పోస్టులు అన్నాడు, ఒక్క పోస్టు లేదు, స్టడీసర్కిల్ రద్దు చేశాడు, ఫీ రీఎంబర్స్ మెంట్ లేదు, నిరుపేద విద్యార్థులకు విదేశీవిద్య కూడా రద్దు చేశాడు జగన్. జగన్ సిఎం అయ్యాక గతంలో తెచ్చిన పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అమర్ రాజా, లులూ, హెచ్ ఎస్ బిసి హైదరాబాద్ వెళ్లిపోయాయి. ఉత్తరాంధ్రకు కోడిగుడ్డు తెచ్చాడు జగన్. ఐటి మంత్రిని కంపెనీలు అడిగితే కోడిగుడ్డు కథలు చెబుతారు, అలాంటి వారు మనకు అవసరమా? నిరుద్యోగ యువతకు హామీ ఇస్తున్నా, తొలిసంతకం మెగా డిఎస్సీపైనే, సింగిల్ జాబ్ క్యాలెండర్ ప్రతిఏటా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తాం, అయిదేళ్లలో పెండింగ్ పోస్టులన్నీ భర్తీ చేస్తాం, ప్రైవేటురంగంలో పెట్టుబడులు, పరిశ్రమలు రప్పించి 20లక్షల ఉద్యోగాలు తెస్తాం, ఉద్యోగం వచ్చేవరకు యువతకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.

★31మంది ఎంపిలను ఇస్తే ఏంచేశారు?★

జగన్ ఊరూరా తిరిగి 25 గెలిపిస్తే డిల్లీ మెడలు వంచుతానని అన్నాడు. 31మందిని గెలిపిస్తే ఏనాడైనా మన గురించి పోరాడారా? ఆంధ్రులఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారు. ఒక ఎంపి బాబాయి హత్యకేసులో పోలీసులు వస్తే దొంగచాటుగా హాస్పటల్ లో దాక్కున్నాడు. మరో ఎంపి రీల్స్ వీడియోలు చేస్తాడు, విశాఖ ఎంపి కుటుంబసభ్యులను కిడ్నాప్ కు గురైతే హైదరాబాద్ పారిపోయాడు. వీరందరికంటే విజయసాయి అనే మరో దొంగ విశాఖను దోచేసి ప్యాలెస్ కు డబ్బులెక్కలు చెప్పే పనిలో బిజీగా ఉన్నాడు. 31మంది ఎంపిలు ఉంటే ఢిల్లీని వణికించాలి, స్వప్రయోజనాల కోసం రాష్ట్రప్రయోజనాలను తాకట్టు పెట్టారు, ఏనాడు రాష్ట్రం కోసం పోరాడలేదు.టిడిపికి పార్లమెంటులో టైగర్ ఉన్నాడు, రాష్ట్ర సమస్యలపై రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్ర గళాన్ని పార్లమెంటులో విన్పించారు. గుంటూరు ఎంపి జయదేవ్ పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పార్లమెంటు సాక్షిగా పోరాడారు.

★ఆ సొమ్మంతా ఏ పంది కొక్కులు తింటున్నాయో చెప్పండి★

బొత్స సత్యనారాయణ ప్రెస్ మీట్ చూశాక వారిలో వణుకు అర్థమైంది. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియాలను ప్రధాని చెబితే అవన్నీ పాతవే అంటున్నాడు. టిడిపి అధికారంలో ఉన్నపుడు ట్రాక్టర్ వెయ్యి ఉన్నఇసుక ఇప్పుడు 7వేలు అమ్ముతున్నారు. ఏ పందికొక్కు ఆ డబ్బు తింటున్నారు, గతంలో 80 ఉన్నక్వార్టర్ ధర 180 అయింది... ఏ పందికొక్కు ప్రజల రక్తాన్ని తాగుతున్నారో చెప్పండి. ప్రజల భూములకు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. మనం కష్టపడి భూములు కొన్నాం. జగన్ పోటోలు ఎందుకు, ఆయనేమైనా కొనిచ్చాడా? మన భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఆయన పెట్టుకుని జిరాక్స్ ఇస్తాడంట. భూతగాదా ఉంటే అధికారులే తేలుస్తారట. ఏమరపాటుగా ఉంటే మీ బిడ్డను అంటున్న జగన్ మీ భూములు కొట్టేస్తాడు.

★ఆంధ్రులారా మేలుకోండి... ఎన్నాళ్లీ వలసబతకులు?★

మేలుకోండి ఆంధ్రులారా, ఎన్నాళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తాం. మనకు పౌరుషం, ఆత్మగౌరవం లేదా? మన ఓటుపైనే భవిష్యత్ ఆధారపడి ఉంది. అయిదేళ్లలో చాలా నష్టపోయాం. మళ్లీ రాష్ట్రాన్ని జాబ్ క్యాపిటల్ గా మార్చాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి.

## ఏపీలో మరో ఇద్దరు పోలీసు
# అధికారులపై ఈసీ బదిలీ వేటు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరో ఇద్దరు పోలీసు అధికారులపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. చిత్తూరు జిల్లా పలమనేరు డీఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, సదుం ఎస్సై మారుతిపై ఎన్నికల సంఘం బదిలీవేటు వేసింది. వారిద్దరినీ బదిలీ చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. వారి బాధ్యతలను కిందిస్థాయి అధికారులకు అప్పగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌పై దాడి ఘటన నేపథ్యంలోనే ఈసీ చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. ఇటీవల ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డితోపాటు అనంతపురం రేంజి డీఐజీ ఆర్ఎన్ అమ్మిరెడ్డిని ఎన్నికల సంఘం బదిలీ చేసిన విషయం తెలిసిందే. కొత్త డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తా నియమితులయ్యారు.

## ప్రధాని పర్యటన విధుల్లో ఉన్న అధికారులకు మరొక రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పించాలి



గుంటూరు బ్యూరో ప్రతినిధి : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, పలువురు టీడీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాను వెలగపూడి సచివాలయంలో ఆయన కార్యాలయంలో కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ల రామయ్య మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యటన విధుల్లో ఉన్న అధికారులకు మరొక రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పించాలి సీఈవోను కోరాం. ఈ నెల 9 తేదీ ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రానికి చెందిన దాదావు 1000 మంది సాయుధ దళాల పోలీసు అధికారులు మహారాష్ట్ర ఎన్నికల విధుల్లో ఉన్నారు. అక్కడ మెదటి విడత పోలింగ్ నేటితో ముగిసింది. రెండో విడత పోలింగ్ తేదీ ఈనెల 20 వరకు వారిని అక్కడే ఉంచకుండా రాష్ట్రంలో మే 13 న జరిగే ఎన్నికల్లో వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాష్ట్రానికి పంపేలా చర్యలు తీసుకోవాలని, ఒక్కరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు అని చెప్పాం. దీనిపై ఇప్పటికే రెండు సార్లు లేఖలు అందించాం. అవసరమైతే ఈ అంశంపై కోర్టును ఆశ్రయిస్తామని సీఈవోకు తెలిపాం. రేపటి సాయంత్రం లోపు తమ నిర్ణయం వెల్లడిస్తామన్నారు. వేమూరు నియోజవర్గంలో గతంలో టీడీపీ యువనేత బాలకోటిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టి పోలీసు కస్టడీలో వేధించిన వేమూరు సీఐ, నలుగురు ఎస్సైలపై కోర్టు ఆదేశాలతో కేసు నమోదైంది, ఆ కేసు దర్యాప్తులో ఉంది. ఇక్కడ టీడీపీ ఎలా గెలుస్తుందో చూస్తామంటూ ఆ పోలీసు అధికారులు అంటున్నారు. వారిని అక్కడ నుంచి వెంటనే బదిలీ చేయాలని కోరాం. దీనిపై సీఈవో సానుకూలంగా స్పందించారు. మరో వైపు గురజాల డీఎస్పీ, మాచర్ల సీఐ, కారంపూడి ఎస్సై, సీఐ వీళ్లు అసమర్థ అధికారులు, వాళ్ల పై అధికారుల మాటలు సైతం లెక్క చేయకుండా స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి బానిసల్లా పనిచేస్తున్నారు. వీరిని బదిలీ చేయాలని కోరాం.

# నిజామాబాద్‌లో రాజకీయాల వేడి

**నిజామాబాద్‌లో ఓ వైపు భానుడి ప్రతాపానికి ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అవుతుంటే, మరోవైపు పార్లమెంట్ పరిధిలో రాజకీయం మరింతగా వేడెక్కుతోంది. పార్టీల అభ్యర్ధులు ఒకరిపై ఒకరు మాటాల తూటాలు పేలుస్తూ వేడి సెగలు పుట్టిస్తున్నారు. ప్రచారంలో స్పీడు పెంచిన నేతలు అదే స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ అభ్యర్ధి జీవన్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా, బీఆర్ఎస్ అభ్యర్ధి బాజిరెడ్డి గోవర్ధన్ సైతం ఈ రెండు పార్టీలను టార్గెట్ చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి జై కొడతారో తెలియదు కానీ, నేతలు మాత్రం నువ్వా - నేనా అన్నట్లు తమ మాటలతో తలపడుతూ కాకరేపుతున్నారు.లోక్‌సభ ఎన్నికలకు కౌంట్ డౌన్ నడుస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్‌లో త్రిముఖ పోరు నెలకొంది. ప్రధాన పార్టీ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో పాల్గొంటూ, ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్ధులు ఒకే రీతిలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు పార్టీల అభ్యర్ధులు ఒకే మండలంలో ఒకే రోజు ప్రచారాలు చేపడుతున్నారు. కాంగ్రెస్ వెళ్ళిన చోటుకు వెంటనే బీజేపి అభ్యర్ధి వెళ్ళటం, ఆవెంటనే అదే గ్రామానికి బీఆర్ఎస్ అభ్యర్ధి వెళ్ళి మాటల తూటాలు పేలుస్తున్నారు. ఇటీవల ఈ ముగ్గురు అభ్యర్ధులు కూడా నిజామాబాద్ రూరల్‌లోని ఇందల్వాయి , డిచ్‌పల్లి మండలాలలో ప్రచారాలు నిర్వహించారు. అటు జగిత్యాల కోరుట్ల మెట్‌పల్లిలో కూడా మూడు పార్టీల అభ్యర్ధులు వరస పెట్టి పబ్లిక్ మీటింగ్‌లు నిర్వహించారు.**

## పట్టు నిలుపుకునేందుకు బిజెపి యత్నం



నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు ప్రయత్నిస్తోంది. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు బిజెపి సీట్ ఖరారు చేయగా ఎట్టి పరిస్థితుల్లోనైనా రెండోసారి గెలుపొందాలని యోచిస్తున్నారు ఇందులో భాగంగా అందరికంటే ముందు ప్రచారాన్ని ప్రారంభించారు ధర్మపురి అరవింద్. ఆర్మూర్ నియోజకవర్గంలో మొదట బీజేపీ అభ్యర్ధి ధర్మపురి అర్వింద్ ప్రచారం చేపట్టగా వెంటనే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్ధులు అక్కడికి చేరుకుని పోటా పోటీగా ప్రచారం చేపట్టారు. పలు కుల సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. దీంతో రాజకీయం మరింత వేడెక్కింది. భానుడి ప్రతాపానికి ఉమ్మడి నిజామాద్ జిల్లాలో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా నేతలు మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారాలు చేస్తూ మరింత వేడి పుట్టిస్తున్నారు.ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తనదైన శైలిలో ప్రత్యర్ధులపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్ధి జీవన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా విరుచుకుపడుతున్నారు. 75 ఏళ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ అభ్యర్ధి జీవన్ రెడ్డి ప్రజలకు ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలపై రోజు నిలదీస్తూ వస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఒక వర్గానికే మేలు జరుగుతుందని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

## ఆరు గ్యారెంటీల హామీతో కాంగ్రెస్ ప్రజల్లోకి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టడంతో నిజామాబాద్ పార్లమెంటుపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నిజామాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అధిష్టానం టికెట్ ఖరారు చేసింది. జీవన్ రెడ్డి సీనియర్ నాయకుడు కావడం ప్రస్తుతం కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి శాసనమండలి సభ్యునిగా కొనసాగడం ఆయనకు కలిసివచ్చే అంశం. గతంలో సైతం పలుపర్యాలు నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ ఖాతాలోనే ఉండడం రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన నేపథ్యంతో ఎంపీ సీటును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ అధిష్టానం ఆదేశించడంతో సీనియర్ కాంగ్రెస్ నేతలు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ సీటును గెలిపించుకునేందుకు కాంగ్రెస్ నాయకులు రంగంలోకి దిగారు. బిజెపి టిఆర్ఎస్ విమర్శలకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థి అదే స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి ప్రచారం నిర్వహిస్తూనే బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు కేంద్రం తెలంగాణాకు ఇచ్చింది గాడిద గుడ్డు అనే అంశాన్ని ప్రదాన ఎన్నికల అస్త్రంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని రద్దు చేస్తారంటూ విమర్శిస్తున్నారు.



## సెంటిమెంటుతో బిఆర్ఎస్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి కాస్త భారత రాష్ట్ర సమితిగా మారిన తర్వాత అధికారం కోల్పోయినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగా ప్రజల్లోకి వెళుతుంది బి ఆర్ ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ను ఖరారు చేసింది అధిష్టానం. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లని అధిక స్థానాలు భారత రాష్ట్ర సమితివే కావడంతో ఆ పార్టీ ఎంపీ గెలుపు అవకాశాలపై ఆశలో ఉంది. సిట్టింగ్ ఎంపీ పై మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రచారంలో విరుచుకుపడుతున్నారు. బాండ్ పేపర్ రాసి ఇచ్చి రైతులను మోసం చేసిన అర్వింద్ కు పసుపు బోర్డు ఎక్కడా అని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలపై నిలదీస్తున్నారు. జిల్లాలో కరెంట్ కోతలు, సాగునీటి సమస్యలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇలా ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేస్తూ ప్రచారం నిర్వహిస్తు భానుడి ప్రతాపానికి తోడు రాజకీయ వేడి పుట్టిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో తనకు ఉత్తర తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని ఉపన్యాసాలు కొనసాగిస్తున్నారు రాష్ట్రంలో అధికారంలో లేనప్పటికీ 12 సీట్లు ఇస్తే దేశ రాజకీయాల్లో చక్రం మనమే తిప్పుతామని మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు



# ఆదిలాబాద్ అందలం ఎవరిదో?

**తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఆదిలాబాద్ ప్రత్యేకమైనది. సెంట్రల్ ఇండియా నుంచి సౌత్ ఇండియాకు ఆదిలాబాద్ 'గేట్ వే'గా ఉంది. పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రతో సరిహద్దు కలిగిన ఆదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్, ఆదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గాలు, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్, ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లు, నిర్మల్ జిల్లాలోని నిర్మల్, ముథోల్ శాసనసభ నియోజకవర్గాలున్నాయి. గిరిజన తెగలకు చెందిన వాళ్లు ఎక్కువగా నివసించే ప్రాంతం కావటంతో.. ఆదిలాబాద్ ఎంపీ స్థానం ఎస్టీ అభ్యర్థులకు రిజర్వ్ చేయబడింది.**

***2024 లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున ఆత్రం సుగణ పోటీ చేస్తుండగా.. బీఆర్ఎస్ తరపున ఆత్రం సక్కు బరిలో నిలిచారు. 2018 తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన సక్కు.. అనంతరం గులాబీ కండువా కప్పుకున్నారు. 2019లో టీఆర్ఎస్ నుంచి ఆదిలాబాద్ లోక్ సభ స్థానానికి పోటీ చేసిన గోడం నగేష్ 2024లో బీజేపీ తరపున బరిలోకి దిగారు. సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావును కాదని కమలం పార్టీ నగేష్‌కు టికెట్ ఇచ్చింది. ఈ ముగ్గురూ గోండు తెగకు చెందిన వారే.***

## కాంగ్రెస్ ఆత్రం సుగుణజి



*పభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఆమె ఉద్యోగానికి రాజీనామా చేయగా, ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు ఆమె బరిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఆదిలాబాద్ పార్లమెంట్ టికెట్ ను ఆత్రం సుగుణకు ఖరారు అయ్యింది. దివాసీ మహిళా ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేస్తున్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) సహాయ కార్యదర్శిగా ఉన్నారు. మానవ హక్కుల వేదిక జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నారు. అరుణోదయ కల్చరల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భర్త పిల్లలు సహా సుగుణ కూడా వామపక్ష భావజాలాన్ని కలిగి ఉన్నారు. తెలంగాణ మలి ఉద్యమంతోపాటు ఉపాధ్యాయ, ఆదివాసీ ఉద్యమాల్లో క్రియాశీలకంగా పని చేయడం, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమితులైన సీతక్కతో సన్నిహిత సంబంధాలు కలిసి వచ్చాయి. కాగా నియోకజవర్గాలవారీగా బీజేపీ, బీఆర్ఎస్ అసంతృప్తిగా ఉన్న శ్రేణులను మచ్చిక చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. గెలుపు గుర్రాలెవరనేదానిపై ఆరాతీస్తోంది. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటుండటంతో ఆదిలాబాద్ పార్లమెంటు స్థానం కీలకంగా మారిందనటంలో సందేహం లేదు. బీజేపీ సిట్టింగ్ స్థానంగా ఉన్న ఆదిలాబాద్ సీటును ఎట్టిపరిస్థితుల్లోనూ కైవసం చేసుకోవాలనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ ముందుకుసాగుతుండటం రాజకీయా ప్రాధాన్యతను రేకెత్తిస్తోంది*

## ఆత్రం సక్కు

*ఓవైపు వరుసగా పార్టీని వీడుతున్న నేతలు.. మరోవైపు నేతల సహాయ నిరాకరణ.. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు తలనొప్పిగా మారింది. ఏం చేయాలో తోచక.. ఒక్కడే ప్రచారాన్ని మొదలుపెట్టేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలు బడుగు, బలహీన వర్గాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని తన ప్రచారం ఆరంభించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలకు నాలుగు బీజేపీ, రెండు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. బీఆర్ఎస్‌కు ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్ తమ నియోజకవర్గాలకే పరిమితం అవుతున్నారు. మాజీ మంత్రి జోగురామన్న, ఎమ్మెల్సీ దండే విఠల్ కొంత బాధ్యత తీసుకొని సక్కుతో కలసి నడుస్తున్నారు. మరోవైపు ఇటీవల పార్టీలో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కొంత బాధ్యతలు పంచుకుని పర్యటనలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఒకరిద్దరు గట్టి నేతలు పార్టీలో ఉన్నప్పటికీ.. బరువు బాధ్యతలు తీసుకోవడానికి పెద్దగా ఇంట్రెస్ట్ చూపడం లేదని తెలుస్తుంది. దీంతో ఎన్నికలను ఎదుర్కోవడం ఆత్రం సక్కుకు సవాల్‌గా మారిందనే చెప్పాలి.*



## గోడం నగేష్

*బీఆర్ఎస్కు రాజీనామా చేసిన రెండురోజులకే మాజీ ఎంపీ గోడం నగేష్‌కు బీజేపీ టికెట్ ఖరారు చేసింది. గోడం నగేష్‌కు టికెట్ ఇవ్వొద్దని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, బీజేపీ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య నేతృత్వంలోని నిర్మల్, కుమురంభీం జిల్లాల నేతల బృందం వేర్వేరుగా దిల్లీ వెళ్లి అభ్యంతరం చెప్పినా అధిష్ఠానం పరిగణనలోకి తీసుకోలేదు. కాగా మార్చి ప్రారంభంలో, లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌కు ముందు, ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్‌లో పర్యటించి, రూ. 86,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత భారీ ర్యాలీ నిర్వహించారు, ఇది కార్యకర్తల మనోధైర్యాన్ని పెంచిందని నమ్ముతోంది ఆ పార్టీ.*




## అందుకే ఆ ఇద్దరిని పక్కనపెట్టాం : సంజూ శాంసన్

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్తో జరుగుతున్న మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఈ పిచ్ ఛేజింగ్కు అనుకూలంగా కనిపిస్తోంది. అయితే ముందుగా బ్యాటింగ్ చేసినా మేం రాణించగలం. జట్టులోని వాతావరణం చాలా బాగుంది. అసాధారణమైన ఆటగాళ్లు ఉన్నారు. మా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మ్యాచ్కు ధ్రువ్ జురెల్తో పాటు షిమ్రన్ హెట్మైర్ దూరమయ్యారు. వారి స్థానాల్లో శుభమ్ దుబే, డోనోవన్ ఫెరెయిరా జట్టులోకి వచ్చారు.
'అని సంజూ శాంసన్ చెప్పుకొచ్చాడు. ఇక ఈ సీజన్లో పిచ్లు అన్నీ బ్యాటింగ్కు అనుకూలంగా ఉన్నాయని ఢిల్లీ క్యాపిటల్స్ సారథి రిషబ్ పంత్ అన్నాడు. 'పిచ్లు అన్నీ బ్యాటింగ్కు అనుకూలంగా ఉన్నాయి. మా జట్టులోని కొందరు ఆటగాళ్లు గాయాలతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయితే వాటిని మేం పెద్దగా పట్టించుకోవడం లేదు. మ్యాచ్లు గెలవడంపైనే దృష్టి సారించాం. ఇషాంత్, గుల్బాదిన్ జట్టులోకి వచ్చారు.'అని రిషబ్ పంత్ తెలిపాడు.

తుది జట్లు:
ఢిల్లీ క్యాపిటల్స్: జేక్ ఫ్రెజర్–మెక్గర్క్, అభిషేక్ పోరెల్, షై హోప్, ట్రిస్టన్ స్టబ్స్, రిషబ్ పంత్, అక్షర్ పటేల్, గుల్బాదిన్ నైబ్, కుల్దీప్ యాదవ్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్.
రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్, రియాన్ పరాగ్, డొనోవన్ ఫెర్రెయిరా, రోవ్మన్ పోవెల్, శుభమ్ దుబే, రవిచంద్రన్ అశ్విన్, ట్రెంట్ బౌల్ట్, ఆవేశ్ ఖాన్, సందీప్ శర్మ, యుజ్వేంద్ర చాహల్.





## సచిన్ కొడుక్కి అవకాశం ఇవ్వరా?

ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై సచిన్ టెండూల్కర్ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2024 సీజన్లో సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్కు ఒక్క అవకాశం ఇవ్వకపోవడంపై మండిపడుతున్నారు. జట్టులోని ఇద్దరి కుర్రాళ్లకు అవకాశం ఇచ్చి.. సచిన్ తనయుడిని పక్కనపెట్టడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నమన్ ధిర్, అన్షుల్ కాంబోజ్, క్వేనా మఫాకా వంటి కుర్రాళ్లకు అవకాశం ఇచ్చి అర్జున్ టెండూల్కర్ను బెంచ్కు పరిమితం చేయడాన్ని తప్పుబడుతున్నారు. ఇక ఐపీఎల్ 2021 సీజన్లో రూ. 20 లక్షల కనీస ధరతో ముంబై ఇండియన్స్ జట్టులోకి వచ్చిన అర్జున్ టెండూల్కర్.. రెండేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత గతేడాదే అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ముంబై ఇండియన్స్ తరఫున 4 మ్యాచ్లు మాత్రమే ఆడిన అర్జున్ టెండూల్కర్..9.36 ఎకానమీతో 3 వికెట్లు తీసాడు. అర్జున్ టెండూల్కర్ బౌలింగ్లో పేస్ లేకపోవడమే అతని ప్రధాన సమస్య. ఈ క్రమంలోనే బౌలింగ్లో పేస్ పెంచడంపై ఫోకస్ పెట్టిన అర్జున్ టెండూల్కర్.. బ్యాటింగ్ను కూడా మెరుగుపరుచుకునే ప్రయత్నం చేస్తున్నాడు.

ఈ ఏడాది జరిగిన రంజీ ట్రోఫీలో గోవా తరఫున అర్జున్ టెండూల్కర్ పర్వాలేదనిపించాడు. గుజరాత్ జట్టుతో చివరి సారిగా ఆడిన అతను ఆ మ్యాచ్లో మొదటి ఇన్నింగ్స్లో 49 పరుగులు చేయడంతో పాటు నాలుగు వికెట్లు తీసాడు. గతంలో కంటే బౌలింగ్, బ్యాటింగ్లో అర్జున్ మెరుగైనప్పటికీ.. హార్దిక్ పాండ్యా అతనికి ఒక్క అవకాశం ఇవ్వలేదు. అయితే అర్జున్ టెండూల్కర్ను తుది జట్టులోకి తీసుకోకపోవడంపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు హార్దిక్ చర్యను సమర్థిస్తుంటే.. సచిన్ అభిమానులు మాత్రం తప్పుబడుతున్నారు.

లోయరార్డర్లో అతను బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ కూడా చేస్తాడని, జట్టుకు అడ్వాంటేజ్ అవుతుందని అభిప్రాయపడుతున్నారు. ఈ సీజన్లో ఇప్పటికే 12 మ్యాచ్లు ఆడిన ముంబై ఇండియన్స్ నాలుగింటిలో మాత్రమే విజయం సాధించింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి దాదావు తప్పుకున్న ముంబై ఇండియన్స్.. చివరి రెండు మ్యాచ్లోనైనా అర్జున్ టెండూల్కర్కు అవకాశం ఇస్తుందో లేదో..? చూడాలి.

# జేన్సన్పై వేటు...

### లక్నోతో ఆడే తుదిజట్టు ఇదే



ఐపీఎల్–2024లో సన్రైజర్స్ హైదరాబాద్ మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. సొంతమైదానంలో ఉప్పల్ వేదికగా రేపు లక్నో సూపర్ జెయింట్స్తో తలపడనుంది. ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఉండాలంటే సన్రైజర్స్ తప్పక విజయం సాధించాల్సిందే. ఈ సీజన్లో 11 మ్యాచ్లు ఆడిన ఎస్ఆర్హెచ్ ఆరింట్లో గెలిచి 12 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచింది. అయితే ఈ సీజన్ ఆరంభంతో పోలిస్తే సన్రైజర్స్ ప్రదర్శనలో దారుణమైన మార్పు వచ్చింది. మొదటి ఆరు మ్యాచ్లో సన్రైజర్స్ అయిదు విజయాలతో హోరెత్తించింది. ఐపీఎల్లో రికార్డులు తిరగరాస్తూ ప్రత్యర్థి వెన్నులో వణుకు పుట్టించింది. కానీ చివరి నాలుగు మ్యాచ్లో ఒకే ఒక్క విజయం సాధించింది. అది కూడా రాజస్థాన్ రాయల్స్పై ఒక్క పరుగు తేడాతో నెగ్గి ఊపిరిపీల్చుకుంది. మరోవైపు ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారడంతో మిగిలిన మూడు మ్యాచ్లు ఎస్ఆర్హెచ్కు ఎంతో కీలకం కానున్నాయి. కేకేఆర్, ఆర్ఆర్ తదుపరి దశకు చేరడం దాదావు ఖాయమైంది.

మిగిలిన రెండు స్థానాల కోసమే ఇప్పుడు పోటీ ఉంది. చెన్నై సూపర్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ హైదరాబాద్ 12 పాయింట్లతో సమంగానే సాధించింది. కానీ నెట్రన్రేటు నెగటివ్లో ఉండటంతో నాలుగో స్థానంలో నిలిచింది. రేవు లక్నోపై విజయం సాధించకపోతే సన్రైజర్స్ తీవ్ర ఒత్తిడిలోకి వెళ్తుంది. ఈ నేపథ్యంలో లక్నోపై తప్పక గెలవాలని ఎస్ఆర్హెచ్ ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. మార్క్రమ్ స్థానంలో జేన్సన్ను తుదిజట్టులోకి తీసుకు వచ్చిన గత వ్యూహం విఫలమైంది.

ఆల్రౌండర్గా జేన్సన్ సత్తాచాటుతాడని భావిస్తే బౌలింగ్, బ్యాటింగ్ రెండు విభాగాల్లో నిరాశపరిచాడు. మరోవైపు మార్క్రమ్ లేని లోటు జట్టులో స్పష్టంగా కనిపిస్తోంది. కీలక భాగస్వామ్యాలు లేక హైదరాబాద్ తక్కువ స్కోరుకే పరిమితమైంది. అందుకే మార్క్రమ్ను తిరిగి జట్టులోకి తీసుకువచ్చి గెలుపుబాట పట్టాలని భావిస్తోంది.

### కెప్టెన్గా హార్దిక్ పాండ్యా

## అరుదైన ఘనత

### గంగూలీ రికార్డ్ బ్రేక్



ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక మ్యాచ్లకు సారథ్యం వహించిన ఆటగాళ్ల జాబితాలో భారత దిగ్గజ క్రికెటర్ సౌరవ్ గంగూలీని అధిగమించాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా సన్రైజర్స్ హైదరాబాద్తో సోమవారం జరిగిన మ్యాచ్తో హార్దిక్ పాండ్యా ఈ ఫీట్ సాధించాడు. ఐపీఎల్లో కెప్టెన్గా హార్దిక్ పాండ్యాకు ఇది 43వ మ్యాచ్. ఇక సౌరవ్ గంగూలీ 2008 నుంచి 2012 వరకు కోల్కతా నైట్రైడర్స్, పుణేవారియర్స్ జట్లకు సారథ్యం వహించాడు. సారథిగా దాదా 42 ఐపీఎల్ మ్యాచ్లు ఆడాడు. ఇక ఐపీఎల్ 2022 సీజన్ మెగా వేలం ముంగిట హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్ వదిలేయగా.. అతను కొత్త టీమ్ అయిన గుజరాత్ టైటాన్స్కు సారథ్యం వహించాడు. తమ ఫస్ట్ సీజన్లోనే గుజరాత్ టైటాన్స్ సారథిగా ఆ జట్టుకు టైటిల్ అందించడంతో పాటు గతేడాది రన్నరప్గా నిలిపాడు. ఈ సీజన్ ముంగిటనే క్యాష్ ట్రేడింగ్ ద్వారా ముంబై ఇండియన్స్లోకి వచ్చి సారథ్య బాధ్యతలు తీసుకున్న హార్దిక్ పాండ్యా.. ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాడు. 11 మ్యాచ్లు ఆడిన ముంబై ఇండియన్స్ కేవలం మూడు విజయాలు మాత్రమే నమోదు చేసింది. ఇప్పటికే ఈ సీజన్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న ముంబై ఇండియన్స్ పరువు కోసం పాకులాడుతోంది. జూన్ 1 నుంచి 29 వరకు అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరిగే టీ20 ప్రపంచకప్లో టీమిండియా వైస్ కెప్టెన్గా వ్యవహరించనున్నాడు. ముంబై వేదికగా జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసింది.

## రోహిత్ ఫామ్ భారత్కు బాధ కలిగిస్తుంది: ఆకాశ్చోప్ర



మరో 25 రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. వన్డే వరల్డ్ కప్ను తృూటిలో చేజార్చుకున్న భారత్ పొట్టి కప్ టోర్నీలోనూ ఫేవరేట్గా బరిలోకి దిగుతోంది. గ్రూప్ దశ నుంచి సూపర్–8కు చేరుకోవడానికి టీమిండియా తీవ్రంగా శ్రమించాల్సిన పని లేదు. ఎందుకంటే గ్రూప్–ఎలో పాకిస్థాన్ మినహా మిగిలిన జట్లు అన్నీ పసికూనలే. గ్రూప్ స్టేజ్లో ఐర్లాండ్, కెనడా, యూఎస్ఏ జట్లతో భారత్ తలపడనుంది. అయితే సూపర్–8లో బలమైన జట్లతో టీమిండియా పోటీపడాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్లో విజయఢంకా మోగించాలంటే సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తప్పక చెలరేగాలి.

కానీ రోహిత్ శర్మ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే మాజీ క్రికెటర్లతో పాటు అభిమానుల్లో ఆందోళన పెరిగింది. పిచ్, ప్రత్యర్థితో సంబంధం లేకుండా ఆది నుంచి బౌలర్లపై విరుచుకుపడే రోహిత్ శర్మ భారత్కు ప్రధాన అస్త్రం. కానీ ఐపీఎల్లో గత అయిదు మ్యాచ్లో హిట్ మ్యాన్ సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమవుతున్నాడు. రెండంకెల స్కోరును అందుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. అయితే ఈ ఐపీఎల్ సీజన్లో తొలి ఏడు మ్యాచ్లో రోహిత్ సత్తాచాటాడు. 45 సగటు, 164 స్ట్రైక్రేటుతో 297 పరుగులు చేశాడు.

కానీ చివరి అయిదు మ్యాచ్లో రోహిత్ దారుణంగా విఫలమయ్యాడు. అయిదు మ్యాచ్లో కలిపి 33 పరుగులే చేశాడు. ఆరు సగటు, 94 స్ట్రైక్రేటుతో క్రీజులో కొద్దిసేవు మాత్రమే నిలుస్తున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ ఫామ్ గురించి టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. రోహిత్ ఫామ్ భారత్కు బాధ కలిగిస్తుందని, అతని తిరిగి లయ అందుకోవడం టీమిండియా, ముంబై ఇండియన్స్కు ఎంతో ముఖ్యమని అన్నాడు. సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్ గురించి విశ్లేషిస్తూ.. "కొత్త బంతితో ఇషాన్ కిషన్ను జేన్సన్ ఔట్ చేశాడు. ఆ తర్వాత రోహిత్ను ప్యాట్ కమిన్స్ బోల్తాకొట్టించాడు. తొలి ఆరు మ్యాచ్లో, చివరి అయిదు మ్యాచ్లో రోహిత్ ప్రదర్శనలో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. ఇది ఆందోళన చెందాల్సిన విషయం. నిజాయతీగా చెప్పాలంటే, రోహిత్ ఫామ్ ముంబై ఇండియన్స్, ఇండియన్స్కు ఎంతో అవసరం" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

# శతక్కొట్టిన సూర్యకుమార్ యాదవ్

### ఓడిపోయే మ్యాచ్లో గెలిచిన ముంబై



ఐపీఎల్ 2024 సీజన్లో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు విజయం సాధించింది. సన్రైజర్స్ హైదరాబాద్తో సోమవారం జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. సూర్యకుమార్ యాదవ్(51 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్స్లతో 102 నాటౌట్) విధ్వంసకర శతకంతో ముంబైని గెలిపించాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(30 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్తో 48), ప్యాట్ కమిన్స్(17 బంతుల్లో 2 ఫోర్లు, 2సిక్స్లతో 35 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడగా.. ముంబై ఇండియన్స్ బౌలర్లలో హార్దిక్ పాండ్యా, పియూష్ చావ్లా మూడేసి వికెట్లు తీయగా.. బుమ్రా, అన్షుల్ కంబోజ్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ముంబై ఇండియన్స్ 17.2 ఓవర్లలో 3 వికెట్లకు 174 పరుగులు చేసి గెలుపొందింది. సూర్యకు తోడుగా తిలక్ వర్మ(32 బంతుల్లో 6 ఫోర్లతో 37 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్కు అజేయంగా 143 పరుగులు జోడించారు. సన్రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, మార్కో జాన్సెన్, ప్యాట్ కమిన్స్ తలో వికెట్ తీసారు. ఈ ఓటమితో సన్రైజర్స్ హైదరాబాద్ తమ ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. చివరి మూడు మ్యాచ్లో ఆ జట్టు రెండు గెలవాల్సిన పరిస్థితి నెలకొంది.


**రోహిత్ విఫలం..** 174 పరుగుల లక్ష్యచేధనకు దిగిన ముంబై ఇండియన్స్కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు ఇషాన్ కిషన్(9), రోహిత్ శర్మ(4) మరోసారి తీవ్రంగా నిరాశపరిచారు. మార్కో జాన్సెన్ వేసిన రెండో ఓవర్లో ఇషాన్ కిషన్ క్యాచ్ ఔటవ్వగా.. కమిన్స్ వేసిన నాలుగో ఓవర్లో రోహిత్ శర్మ చెత్త షాట్తో కీపర్ క్యాచ్గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్(0)ను భువనేశ్వర్ కుమార్ డకౌట్ చేశాడు. దాంతో ముంబై ఇండియన్స్ 31 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ ఆచితూచి ఆడుతూ జట్టును ఆదుకున్నారు. క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకున్న ఈ జోడీ.. బంతి పాతబడిన తర్వాత దూకుడుగా ఆడింది. ఈ క్రమంలో సూర్యకుమార్ యాదవ్ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్లో తిలక్ వర్మ ఆచితూచి ఆడుతూ యాంకర్ రోల్ పోషించాడు. హాఫ్ సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన సూర్యకుమార్ యాదవ్.. స్కోర్ బోర్డును పరుగెత్తించాడు. విపరీతమైన డ్యూ రావడంతో బౌలర్లకు బౌలింగ్ చేయడం ఇబ్బందిగా మారింది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న ముంబై బ్యాటర్లు దూకుడు కనబర్చారు. కమిన్స్ బౌలింగ్లో వరుసగా 4, 4, 6 బాదిన సూర్య.. నటరాజన్ వేసిన 18వ ఓవర్లో సిక్స్ బాది 51 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకోవడంతో పాటు ముంబై ఇండియన్స్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.

## ఉప్పల్ మ్యాచ్కు భారీ అడ్డంకి



ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా లక్నో సూపర్ జెయింట్స్, సన్రైజర్స్ హైదరాబాద్ మధ్య జరగాల్సిన మ్యాచ్పై నీలి నీడలు కమ్ముకున్నాయి. షెడ్యూల్ ప్రకారం బుధవారం(మే 8) ఉప్పల్ వేదికగా రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్కు వర్షం ముప్పు పొంచి ఉంది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్లో భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా ఐపీఎల్ మ్యాచ్ జరిగే ఉప్పల్లో భారీ వర్షం పడింది. వర్షం కారణంగా ఉప్పల్ రోడ్లన్నీ జలమయ్యాయి. ఉప్పల్ క్రికెట్ స్టేడియం సైతం జలమయమైంది. మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచినా.. భారీ ఎత్తులో నీళ్లు చేరాయి. హైదరాబాద్తో పాటు తెలంగాణ వ్యాప్తంగా మరో రెండు–మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలంగాణ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలోనే సన్రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్పై సందేహాలు నెలకొన్నాయి. వర్షం కారణంగా మంగళవారం ఇరు జట్లు ప్రాక్టీస్ సెషన్ను కూడా రద్దు చేసుకున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్.. వర్షానికి సంబంధించిన వీడియోను కూడా అభిమానులతో పంచుకుంది. ఇక ఐపీఎల్ 2024 ప్లే ఆఫ్స్ చేరేందుకు ఇరు జట్లకు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే చెరొక పాయింట్ లభించనుంది. ఇరు జట్లు ఇప్పటి వరకు 11 మ్యాచ్లు ఆడి చెరో 6 విజయాలు నమోదు చేసి పాయింట్స్ టేబుల్లో నాలుగో, ఐదో స్థానంలో కొనసాగుతున్నాయి. మెరుగైన రనటేతో సన్రైజర్స్ హైదరాబాద్ నాలుగో స్థానంలో నిలిచింది. ఉప్పల్ వేదికగా జరిగే మ్యాచ్లో గెలిచిన జట్టు మూడో స్థానానికి చేరి.. ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగుపరుచుకుంటుంది. సన్రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ చేరాలంటే తమ చివరి మూడు మ్యాచ్లో రెండింటిలో విజయం సాధించాలి. ఆరెంజ్ ఆర్మీ ఉప్పల్ వేదికగానే ఈ మూడు మ్యాచ్లు ఆడనుండటం కలిసొచ్చే అంశం. లక్నో సూపర్ జెయింట్స్(మే8), గుజరాత్ టైటాన్స్(మే16), పంజాబ్ కింగ్స్(మే18)లతో సన్రైజర్స్ తమ చివరి మూడు మ్యాచ్లను ఆడనుంది.

## కెప్టెన్ దూకుడైన విధానాన్ని కలిగి ఉండాలి : గంభీర్



టీమిండియా మాజీ క్రికెటర్, కోల్కతా నైట్ రైడర్స్ మాజీ కెప్టెన్ గౌతమ్ గంభీర్ మైదానంలో దూకుడుగా ఉంటాడనే విషయం తెలిసిందే. ప్రత్యర్థి కవ్విస్తే సంకోచించకుండా గొడవకు దిగడానికి సంసిద్ధంగా ఉండే వైఖరి గంభీర్ది. విదేశీ ఆటగాళ్లతోనే కాదు, ఐపీఎల్లో భారత్ ప్లేయర్ల మీదకు గంభీర్ దూసుకెళ్లిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఆటగాడిగానే కాకుండా, మెంటార్గానూ గంభీర్ గత సీజన్లో కోహ్లితో గొడవపడిన సంగతి తెలిసిందే. అయితే గ్రౌండ్లో అలా దూకుడుగా వ్యవహరించడానికి ప్రత్యేక కారణం ఉందని గంభీర్ వివరించాడు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. జట్టును దూకుడుగా ఉంచేందుకు తాను అలా చేసే వాడినని పేర్కొన్నాడు. ఈ ప్రక్రియలో కొన్ని చేయకూడనివి, తనకి ఇష్టం లేనివి కూడా చేయాల్సి వచ్చిందని గంభీర్ అన్నాడు. మీ జట్టు దూకుడుగా ఉండాలనుకుంటే కెప్టెన్ దూకుడైన విధానాన్ని కలిగి ఉండాలి. ఈ క్రమంలో మీరు కొన్నిసార్లు కోరుకోని పనులు కూడా చేయాల్సి వస్తుంది.

ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే, నా కెరీర్లో చేయకూడని పనులు ఎన్నో చేశాను. అయితే కెప్టెన్ అగ్రెసివ్గా లేకపోతే టీమ్ దూకుడుగా ఉండదని నేను నమ్ముతాను. మైదానంలో మన భావాల్ని వ్యక్తపరిచే హక్కు ప్రతి ఆటగాడికి, కెప్టెన్కు ఉంటుందని భావిస్తాను. అయితే మైదానంలో ఆటగాడి స్వభావాన్ని బట్టి అతని వ్యక్తిత్వాన్ని అంచనా వేయకూడదు. మైదానం అవతల అతను ఎలా ఉంటాడనే దాన్ని బట్టి ఓ నిర్ణయానికి రావాలి" అని గంభీర్ పేర్కొన్నాడు. మ్యాచ్ కొనసాగుతున్నప్పుడు ఆవేశంగా ఉండే గంభీర్ పోరు ముగిసిన అనంతరం ప్రత్యర్థి ఆటగాళ్లతో సరదగా మాట్లాడుతుంటాడు. కాగా, ఈ సీజన్లో కేకేఆర్కు మెంటార్గా బాధ్యతలు చేపట్టిన గంభీర్ జట్టును విజయవంతంగా నడిపిస్తున్నాడు. సునీల్ నరైన్ను తిరిగి ఓపెనర్గా పంపి మంచి ఫలితాలను గంభీర్ పొందుతున్నాడు.

యువ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ జట్టు విజయాల్లో మెంటార్గా కీలకపాత్ర పోషిస్తున్నాడు. హర్షిత్ రాణా, రమన్దీప్, రఘువంశీ వంటి యువ ఆటగాళ్లు సత్తాచాటడానికి గంభీర్ పరోక్ష కారణం. కాగా, కెప్టెన్గా కోల్కతా నైట్ రైడర్స్కు గంభీర్ రెండు ట్రోఫీలు అందించిన విషయం తెలిసిందే. 2012, 2014 సీజన్లలో జట్టును విజేతగా నిలిపాడు.

## 43 ఏళ్ల వయసులో టీ20 ప్రపంచకప్లో ఫ్రాంక్ సుబుగా



మరో 25 రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. అమెరికా, యూఎస్ఏ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నఈ మహా సమరంలో 20 జట్లు తలపడనున్నాయి. అయిదు టీమ్స్ చొప్పున నాలుగు గ్రూప్లుగా విడిపోయి పోటీపడనున్నాయి. మరోవైపు ఈ మెగాటోర్నీలో పాల్గొనే తమ జట్లను అన్ని దేశాలు క్రమంగా ప్రకటిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉగాండ ప్రకటించిన జట్టు ఆసక్తికరంగా ఉంది. జట్టులో 43 ఏళ్ల ఆఫ్స్పిన్నర్ ఫ్రాంక్ సుబుగా చోటు దక్కించుకున్నాడు. అతడు తుది జట్టులో చోటు సంపాదిస్తే అత్యంత పెద్ద వయసులో టీ20 ప్రపంచకప్లో ఆడిన ఆటగాడిగా చరిత్ర సృష్టిస్తాడు. 15 మందితో కూడిన జట్టును ఉగాండ క్రికెట్ అసోషియేషన్ సోమవారం ప్రకటించింది. మెగాటోర్నీలో ఉగాండను బ్రియాన్ మసాబా నడిపించనున్నాడు. రియాజత్ అలీషా వైస్ కెప్టెన్గా ఎంపికయ్యాడు. కాగా, ఆఫ్రికా క్వాలిఫయిర్స్ రీజన్లో ఫైనల్లో రెండో స్థానంలో నిలవడంతో ఉగాండ టీ20 వరల్డ్ కప్కు అర్హత సాధించింది. గ్రూప్–సిలో పోటీపడనుంది. ఈ గ్రూప్లో ఆతిథ్య జట్టు వెస్టిండీస్, బలమైన న్యూజిలాండ్, సంచలన టీమ్ అఫ్గానిస్థాన్, పసికూప పవువా న్యూ గినియాలతో ఉగాండ తలపడనుంది. జూన్ 3న అఫ్గానిస్థాన్తో ఉగాండ తమ తొలి మ్యాచ్ ఆడనుంది. జూన్ 5న పవువా న్యూ గినియా, జూన్ 9న వెస్టిండీస్, జూన్ 15న న్యూజిలాండ్తో పోటీపడనుంది. కాగా, జూన్ 2 నుంచి టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఆరంభ మ్యాచ్లో యూఎస్ఏ–కెనడా తలపడనున్నాయి.

ఉగాండా జట్టు: బ్రియాన్ మసాబా (కెప్టెన్), రియాజత్ అలీ షా, కెన్నెత్ వైస్వా, దినేశ్ నక్రాని, ఫ్రాంక్ సుబుగా, రోనక్ పటేల్, రోజర్ ముకాసా, కోస్మాస్ క్యెవుటా, బిలాల్ హసున్, ఫ్రెడ్ అచెలమ్, రాబిన్సన్ ఒబుయా, సిమోన్ సెసాజి, హెన్నీ సెన్యోండో, అల్పేష్ రాజ్మణి, జుమా మియాజి.

# తెలుగు సినిమా 90 ఏళ్ల వేడుక నవతిహి ఉత్సవం 2024

తెలుగు చిత్ర సీమ 90 ఏళ్ల ప్రయాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు మలేషియా గర్వంగా సిద్ధమైంది. ఇది 90 ఏళ్ల తెలుగు సినిమా వారసత్వానికి సంబంధించిన గొప్ప వేడుక కానుంది. మన తెలుగు సినిమా ప్రయాణం 1932లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) ప్రెసిడెంట్ విష్ణు మంచు ఆధ్వర్యంలో ఘనంగా జరగనుంది. కౌలాలంపూర్లోని బుకిట్ జలీల్లోని ప్రతిష్టాత్మక నేషనల్ స్టేడియంలో జూలై 20, 2024న ఈ వేడుకని ఘనంగా నిర్వహించ



బోతున్నారు. ఈ వేడుకలో సినిమా రంగానికి చెందిన అతిరథులు ఎందరో హాజరు కానున్నారు. ఈ వేడుక యొక్క ప్రాముఖ్యతను వివరిస్తు మరియు ఈ కార్యక్రమానికి ప్రోత్సాహకరంగా నిలుస్తున్న భాగస్వామ్యులను అందరినీ పరిచయం చేస్తూ సన్వే పిరమిడ్, సన్వే రిసార్ట్లో ఈ కార్యక్రమానికి సంబంధించిన లాంచ్, ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగాయి. మూడు దేశాల నుండి వచ్చిన ప్రతిపాదనలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, ఈ ప్రతిష్టాత్మకమైన ఈవెంట్ను మలేషియాలో నిర్వహించడం ఉత్తమమని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం అంతర్జాతీయ సాంస్కృతిక సమావేశాలకు అగ్రశ్రేణి వేదికగా తన సామర్థ్యాలను ప్రదర్శించడానికి మలేషియా నిబద్ధతను నొక్కి చెబుతుంది. మలేషియా టూరిజం , మా (మా), స్థానిక ఈవెంట్ ఆర్గనైజర్ ఎమ్సి ఎంటర్టైన్మెంట్తో భాగస్వామ్యంతో, ఈ గ్లోబల్ వేడుకను ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ ఈవెంట్ కోసం మలేషియా పర్యాటక శాఖ, విమానయాన సంస్థలు, హోటళ్లతో కలిసి ఆకర్షణీయమైన ధరలను అందిస్తోంది. అందరికీ ఆతిథ్యం, చిరస్మరణీయ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ప్రయత్నాలు విజిట్ మలేషియా ఇయర్ 2026కి ముందు మలేషియాను ప్రధాన టూరిస్ట్ ప్లేస్గా, పర్యాటక గమ్యస్థానంగా ప్రచారం చేయడానికి విస్తృత వ్యూహంలో భాగంగా ఉన్నాయి.

## ప్రతినిధి 2 సెన్సార్ పూర్తి మే 10న రిలీజ్



హీరో నారా రోహిత్ 'ప్రతినిధి 2'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రముఖ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. వానరా ఎంటర్టైన్మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మించారు. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. మే 10న 'ప్రతినిధి 2' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రతినిధి 2 మూవీ టీజర్, ట్రైలర్కు అద్భుతమైన స్పందన వచ్చింది. గతంలో ఒక మాస్ పాటను విడుదల చేసారు, ఈ పాటలో రోహిత్ జీవితం గురించి జ్ఞానాన్ని ఇస్తున్నట్లు కనిపించారు. రెండవ పాట- జర్నలిస్ట్ గీతం, కృష్ణకాంత్ ఆలోచింపజేసే సాహిత్యం ఇవ్వగా స్వరాగ్ కీర్తన్, జయంత్ పాడిన పాట ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ప్రతినిధి 2 ప్రతినిధి సిరీస్ నుండి రెండవ ఫ్రాంచైజీ. ఈ సినిమాలో నారా రోహిత్ నిజాయితీ గల న్యూస్ రిపోర్టర్ పాత్రలో కనిపించనున్నాడు. సిరీ లెల్లా కథానాయికగా నటిస్తుండగా, దినేష్ తేజ్, సప్తగిరి, జిషు సేన్గుప్తా, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నాని చమిడిశెట్టి కెమరా మెన్. యువ సంగీత సంచలనం మహతి స్వర సాగర్ మ్యూజిక్ అందించారు. రవితేజ గిరిజాల ఎడిటర్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్.

## భజే వాయు



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా వస్తున్న భజే వాయు వేగం సినిమా టీజర్ ఇటీవల రీసెంట్ గా మెగాస్టార్ చిరంజీవి గారు విడుదల చేయగా అనూహ్య స్పందన లభించిన విషయం తెలిసిందే. ఆ ఊపుని కొనసాగిస్తూ చిత్రంలోని మొదటి పాట సెట్ అయ్యిందే ఈ నెల 9వ తేదీన ఉదయం 9.09 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ రోజు ఈ పాట ప్రోమో రిలీజ్ చేశారు. రధన్ కంపోజ్ చేసిన ఈ మాస్ బీట్ సాంగ్ కు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించారు. సెట్ అయ్యిందే లైఫ్ సెట్ అయ్యిందే నీ వల్లే నా లైఫ్ సెట్టయ్యిందే, సెట్ అయ్యిందే లైఫ్ సెట్ అయ్యిందే, నా లవ్ స్టోరి బ్లాక్ బస్టర్ హిట్టయ్యిందే.. అంటూ సాగిన ఈ 21 సెకన్ల ప్రోమో సాంగ్ ఇంప్రెస్ చేసింది. ఈ ప్రోమోలో కార్తికేయ చేసిన ఎనర్జిటిక్ డాన్స్ స్టెప్స్ హైలైట్ అవుతున్నాయి. ఫుల్ సాంగ్ లో కార్తికేయ, ఐశ్వర్య మీనన్ జంట వైరల్ అవ్వగలిగే ఓ హుక్ స్టెప్ తో ఆకట్టుకోనున్నారు. భజే వాయు వేగం చిత్రంలో హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వం వహిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు.

# క్రౌన్ ఆఫ్ బ్లడ్‌తో బాహుబలి చరిత్రలో కొత్త అధ్యాయం ఆనందం : రాజమౌళి



బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్ టీమ్, డిస్నీ+ హాట్స్టార్ వారి అప్ కమింగ్ యానిమేటెడ్ సిరీస్, బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్ యునివర్స్‌ని హైదరాబాద్లోని ఎఎంబి సినిమాస్లో గ్రాండ్‌గా ఆవిష్కరించింది. ఈ యానిమేటెడ్ సిరీస్, మాహిష్మతి అద్భుత రాజ్యాన్ని, సింహాసనాన్ని పెను ముప్పు నుండి రక్షించడానికి బాహుబలి, భల్లాల దేవ చేతులు కలిపిన సామ్రాజ్యాల ఘర్షణ యొక్క లెజెండరీ ప్రయాణంలో మిమ్మల్ని తిరిగి తీసుకువెళుతుంది. గ్రాఫిక్ ఇండియా, ఆర్కా మీడియావర్క్స్ ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, విజనరీ ఫిల్మ్ మేకర్ ఎస్.ఎస్. రాజమౌళి, శరద్ దేవరాజన్ శోబుయార్లగడ్డ దీనిని నిర్మించారు. జీవన్ జె. కాంగ్ నవీన్ జాన్ దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ మే 17, 2024న డిస్నీ+ హాట్స్టార్లో ప్రసారం కానుంది. ఈవెంట్కు హాజరైన డిస్నీ+ హాట్స్టార్ హెచ్ఎస్ఎమ్ ఎంటర్టైన్మెంట్ నెట్వర్క్ హెడ్ - కంటెంట్ గౌరవ్ బెనర్జీ మాట్లాడుతూ.. డిస్నీ+ హాట్స్టార్లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులతో బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్తో అద్భుతమైన కథలను మీ ముందుకు తీసుకు రావడానికి మేము కట్టుబడి ఉన్నాము. మేము యానిమేషన్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నాము. దిగ్గజ చలన చిత్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళితో, గ్రాఫిక్ ఇండియాతో మా దీర్ఘకాల భాగస్వామ్యం ఇందుకు ఉదాహరణ. ఇది మీరు బాహుబలి ఫ్రాంచైజీకి అభిమాని అయినా లేదా మొదటిసారి చూస్తున్నా కూడా ప్రతి ఒక్కరికీ అభిమాన సిరీస్ అవుతుంది. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బాహుబలి యూనివర్స్ క్రియేటర్, దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ. బాహుబలి ఫ్రాంచైజీకి నా మనసులో ప్రత్యేక స్థానం ఉంది. 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్'తో బాహుబలి చరిత్రలో కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించడం అద్భుతంగా అనిపిస్తుంది. బాహుబలి కోసం క్యారెక్టర్ ఆర్క్స్, ప్రీ స్టోరీ, పోస్ట్ స్టోరీ రాసినప్పుడు బాహుబలిలో యూనివర్స్‌లో ప్రేక్షకులకు చెప్పడానికి ఇంకా కథ వుంది అనిపించింది. వెస్ట్రన్ కంట్రీస్‌లో ఒక సినిమా విజయవంతమైతే ఆ బ్రాండ్ అనేక మీడియమ్స్‌లో ముందుకు వెళ్తుంది. ఇక్కడ మాత్రం అలా జరగడం లేదు. సినిమా విజయవంతమైతే అక్కడితో అయిపోతుంది. అయితే మేము ఈ విజయాన్ని కొనసాగించాలని వీర్ ఫిల్మ్స్, సిరిస్ ఇలా చాలా విధాలుగా ప్రయత్నించాం. అయితే ఈ ప్రయాణంలో సరైన వ్యక్తులతో జతకట్టాలని అర్థమైయింది. ఇలాంటి సమయంలో శరత్ వచ్చారు. యానిమేషన్ లో ఆయన విజన్ నాకు చాలా నచ్చింది. అలా వారితో అసోసియేట్ అయ్యాం. ఆయనతో చాలా కథా చర్చలు జరిగాయి. ఈ కథని ముందుకు తీసుకెళ్ళమని శరత్‌కు చెప్పడం ముందు నాకు చాలా కష్టంగా అనిపించింది. నా ప్రమేయం లేకుండా బాహుబలి కథ చెప్పడమా అనిపించింది. బాహుబలి ప్రతి పాత్రలో సోల్ వుంటుంది. ఎమోషన్ వుంటుంది. ఆ ఎమోషన్ ప్రేక్షకులుని గొప్పగా హత్తుకుంటుంది. ఈ యానిమేషన్ సిరిస్‌ని శరత్ కూడా ఆ సోల్ పట్టుకొని అద్భుతంగా రూపొందించడం ఆనందంగా వుంది. గ్రాఫిక్ ఇండియా, ఆర్కా మీడి యావర్క్స్ మరియు డిస్నీ+ హాట్స్టార్లతో కలిసి పనిచేయడం ఒక అద్భుతమైన అనుభవం, ఎందుకంటే భారతదేశంలో యానిమేషన్ను రూపొందించడంలో వారి అభిరుచి, అంకితభావం నిజంగా స్ఫూర్తిదాయకం. మేము కలసి బాహుబలి యునివర్స్ ని విస్తరించడమే కాకుండా, దాని అద్భుతమైన యానిమేషన్, ఎమోషన్స్, సంక్లిష్టమైన పాత్రలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా కథను రూపొందించాము.

## కమిటీ కుర్రోళ్ళు నుంచి గొర్రెలా.. పాట విడుదల




ఎన్నికల సమయం దగ్గర పడుతుంది.. రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభ పెట్టటానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నింటినీ అన్వేషిస్తున్నాయి. ఓట్లను డబ్బులతో కొంటున్నారు.. మందు, చీరలిచ్చి ఓటర్లను తమ వైపు తిప్పుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ఇది తప్పు.. ఓట్లను కొనేసి తర్వాతే ప్రజలకు మంచి చేయని రాజకీయ నాయకులను నమ్మొద్దంటూ.. గొర్రెల్లా కాకుండా మనిషిలా ఆలోచించి ఓటు వేయాలంటూ చెబుతున్నారు కమిటీ కుర్రోళ్ళు. అది కూడా మాటగా కాదండోయ్.. చక్కటి పాట రూపంలో. గొర్రెలా.. అంటూ సాగే ఈ పాటను అనుదీప్ దేవ్ సంగీత సారథ్యంలో నాగ్ అర్జున్ రెడ్డి రాశారు. అనుదీప్ దేవ్, వినాయక్, అఖిల్ చంద్ర, హర్షవర్ధన్ చావలి, ఆదిత్య భీమతాటి, సింధూజ శ్రీనివాసన్, మనీషా పంద్రాంకి, అర్జున్ విజయ్ పాడారు. జయప్రకాష్ నారాయణ కమిటీ కుర్రోళ్ళు సినిమాలోని గొర్రెలా.. అనే పాటను విడుదల చేశారు. నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్పై రూపొందుతోన్న చిత్రం కమిటీ కుర్రోళ్ళు. యదు వంశీ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి మంగళవారం గొర్రెలా... అనే సాంగ్ను జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా విడుదలైంది. ఈ సందర్భంగా... నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ మా సినిమాలో పాటను విడుదల చేసినందుకు ముందుగా జయప్రకాష్ నారాయణగారికి థాంక్స్ చెబుతున్నాను. నిజానికి జయప్రకాష్ గారు మాట్లాడిన ఓ స్పీచు వినే మా డైరెక్టర్ వంశీగారు ఓ సినిమాను స్టార్ట్ చేశారని ఈ సందర్భంగా ఆయనకు తెలియజేస్తున్నాను. జయప్రకాష్ గారికి మరోసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాం అన్నారు.

## శ్రీలీల స్టార్ తిరిగింది?




శ్రీలీల.. ప్రస్తుతం టాలీవుడ్ యంగ్ అండ్ టాప్ హీరోయిన్. కొద్దిరోజులుగా ఆమెకు ఎందుకోగాని అదృష్టం కలిసి రావడంలేదు. గత ఏడాది 4 సినిమాలు రిలీజైతే.. భగవంత్ కేసరి మినహా మిగిలిన మూడు చిత్రాలు డిజాస్టర్గా నిలిచాయి. సినీ పరిశ్రమలో ఏ స్టార్స్ ఎప్పుడు వెలుగుతారో..ఏ స్టార్స్‌కు ఎప్పుడు పరిస్థితులు తిరగబడతాయో చెప్పలేము. ఓ శుక్రవారం ఓవర్ నైట్ అప్పటిదాకా ఆ వీధిలో కూడా పెద్దగా తెలియనివారు ప్రపంచానికి పరిచయమై స్టార్స్ గా వెలగటం మొదలవుతుంది. అందుకు ఉదాహరణగా శ్రీలీల ను చెప్పచ్చు. ఆమె నక్క తోకను తొక్కి వచ్చినట్టుంది అంటూంటారు దర్శక,నిర్మాతలు. రాఘవేంద్రరావు పర్యవేక్షణలో వచ్చిన పెళ్లి సంద్యా సినిమాతో సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన శ్రీలీలకు మొదటి సినిమాతోనే యూత్లో విపరీతమైన క్రేజ్ వచ్చింది. గతేడాది దసరాకు రిలీజైన ఈ చిత్రం యావరేజ్ టాక్ తెచ్చుకుంది. కానీ రిలీజ్కు ముందు హైప్ తెచ్చిన పాటలు.. రిలీజ్ తర్వాత శ్రీలీల అందాల ఆరబోతకు యూత్ థియేటర్లకు బాగా నే వెళ్లారు. కేవలం శ్రీలీల గురించే ఈ సినిమా ఆడిందంటే అతిశయోక్తి కాదు. నటనకు పెద్దగా ఆస్కారం లేకపోయినా తన గ్లామర్ షోతో యూత్ను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరస సినిమాలు చేసింది. లాస్ట్ ఇయిర్ ధమాకా సినిమా కూడా అంతే. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్ళు సాధించింది. ఈ సినిమాలో కొత్తదనం ఏమి లేకపోయినా రవితేజ కామెడీ, శ్రీలీల గ్లామర్ షోతో లాగేసింది. అలాగే ధమాకాలో పర్ఫార్మెన్స్ పరంగా హీరోయిన్ శ్రీలీల పాత్రకు అంతగా స్కోప్ లేదు. దాంతో నటనకు పెద్దగా పని చెప్పే అవసరం రాలేదు. కానీ ఉన్నంతలో బాగానే దుమ్ము రేపింది. ముఖ్యంగా శ్రీలీల తన డ్యాన్సతో అదరగొట్టింది. రవితేజ పర్ఫార్మెన్స్కు ఏ మాత్రం తగ్గకుండా డాన్స్తో రెచ్చిపోయింది. నిజానికి ఈ సినిమా సక్సెస్లో సగం క్రెడిట్ ఈమెకే దక్కుతుంది. రీసెంట్‌గా ఓ స్టార్ హీరో సినిమాలో శ్రీలీలతో ఐటెం సాంగ్ చేయించాలని మేకర్స్ భావించారు. ఇదే విషయమై శ్రీలీలను సంప్రదించి భారీ మొత్తంలో రెమ్యునరేషన్ కూడా ఆఫర్ చేశారు. కానీ ప్రస్తుతం సినిమాల్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తరుణంలో ఐటెం సాంగ్స్ చేయడం శ్రీలీలకు ఇష్టం లేదని తెలుస్తోంది. అందుకే కోట్లు ఇచ్చినా సరే ఐటెం సాంగ్స్ చేయనని శ్రీలీల చెప్పేసిందట. గతంలో పుష్ప 2 సినిమాలోనూ ఐటెం సాంగ్ కోసం అడిగితే రిజెక్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## ఘనంగా 100 క్రోర్స్ ఫస్ట్ లుక్



యధార్థ సంఘటనల ఆధారంగా తీసే చిత్రాల్లో ఓ సహజత్వం ఉంటుంది. అలా 2016లో జరిగిన ఓ రియల్ ఇన్సిడెంట్లను బేస్ చేసుకుని, వినోదభరితంగా 100 క్రోర్స్ అనే చిత్రాన్ని నిర్మించారు. దివిజా కార్తీక్, సాయి కార్తీక్ నిర్మాతలుగా ఎస్.ఎస్.స్టూడియోస్ బ్యానర్ మీద నిర్మించిన ఈ చిత్రానికి విరాట్ చక్రవర్తి రచయిత, దర్శకుడు. ఈ సినిమాకు కళ్యాణ్ చక్రవర్తి.జి సహ నిర్మాతగా.. వెంకట్ సుధాకర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో రాహుల్, చేతన్, యమీ, సాక్షి చౌదరి, లహరి, అన్నపూర్ణమ్మ, ఐశ్వర్య, భద్రం, ఇంటూరి వాసు, సమీర్ వంటి వారు కీలక పాత్రలను పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేశారు. సోమవారం నాడు ఏర్పాటు చేసిన ఈ ఈవెంట్లో దర్శకులు వీర శంకర్, మల్లిక్ రామ్, నిర్మాత హర్షిత్ రెడ్డి, నిర్మాత దామోదర ప్రసాద్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేశారు. అనంతరం చిత్రయూనిట్కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఇక 100 క్రోర్స్ అనే టైటిల్తోనే సినిమాపై అందరిలోనూ ఆసక్తిని పెంచేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా చాలా కొత్తగా ఉంది. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. డీమానిటైజేషన్లో వంద కోట్ల చుట్టూ తిరిగే కథ అని, ఫస్ట్ టైం సినిమాను నిర్మిస్తున్నానని సాయి కార్తీక్ గారు చెప్పారు. ఆయన సంగీతం అంటే నాకు చాలా ఇష్టం. కన్నడ పరిశ్రమ నుంచి తెలుగులోకి వస్తున్న చేతన్కు స్వాగతం. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్ అని అన్నారు. సాయి కార్తీక్ మాట్లాడుతూ.. ★ 2016లో జరిగిన యధార్థ కథ. కరోనా తరువాత ఈ పాయింట్ను అనుకుని ప్రాజెక్ట్ చేశాం. ఈ మూవీ చాలా బాగా వచ్చింది.

## స్వయంభూ 8 కోట్ల బడ్జెట్తో యాక్షన్ ఎపిసోడ్



కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్న నిఖిల్ మరో క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ'తో వస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో నిఖిల్ 20వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నిఖిల్ లెజెండరీ వారియర్ పాత్రలో కనిపించనున్నారు. నిఖిల్ తనపాత్ర కోసం ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్ , గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక, నిర్మాణ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రస్తుతం, టీమ్ ప్రముఖ తారాగణంతో ఎపిక్ యాక్షన్ సీక్వెన్స్ను చిత్రీకరిస్తోంది. వియత్నామీస్ ఫైటర్స్తో సహా 700 మంది ఆర్టిస్టులపై 12 రోజుల పాటు చిత్రీకరించనున్న ఈ ఎపిసోడ్లో నిఖిల్ అద్భుతమైన స్టంట్స్ చేయనున్నారు. రెండు మ్యాసీవ్ సెట్లలో ప్రతిష్ఠాత్మకంగా వార్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఈ ఒక్క ఎపిసోడ్కి మేకర్స్ రూ.8 కోట్లు చేస్తున్నారు. స్వయంభూలోని మెయిన్ హైలెట్స్ లో ఈ యాక్షన్ ఎపిసోడ్ ఒకటి. ఈ యాక్షన్ ఎపిసోడ్ బిగ్ స్క్రీన్ పై గొప్ప అనుభూతిని కలిగించనుంది. వర్కింగ్ స్టిల్లో నిఖిల్ మజిల్డ్ ఫిజిక్ తో బీస్ట్ మోడ్ లో ఫైటింగ్ రింగ్లోకి దిగుతున్నట్లుగా కనిపించారు. ఈ పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అయిన నిఖిల్ ఒక లెజెండరీ యోధుడిగా కనిపిస్తారు. సెటప్, భారీ జనసమూహం ఫైట్ సీక్వెన్స్ గ్రాండియర్ ని సూచిస్తున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.